జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 17 మార్చి 2025 | సంపుటి: 18 | సంచిక: 09 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఫాల్గుణ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:24 AM , సూర్యాస్తమయం : 06:31 PM. దిన ఆనందాది యోగము : ముద్గర యోగము , ఫలితము: కలహములు , దుష్ట శకునములు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

నేటి నుంచే 'రైసినా డైలాగ్'

- 125 దేశాల ప్రతినిధుల రాక
- సదస్సును ప్రారంభించనున్న ప్రధాని

భారత్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 'రైసినా డైలాగ్' సదస్సును ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోమవారం దిల్లీలో ప్రారంభించనున్నారు. దీనిలో 125 దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సును భారత విదేశాంగ శాఖ

మిగతా1 2లో..

రుణమాఫీపై గోబెల్స్ ప్రచారం

- ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- సీఎం రేవంత్ రెడ్డిపై హరీష్ రావు విమర్శలు

తెలంగాణ శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ డేటాను నమ్ముకుంటే, సీఎం రేవంత్ మాత్రం డర్టీ ట్రిక్స్ నమ్ముకున్నారని

మిగతా 2లో..

బీఆర్ఎస్ నేత హరీష్ రావు పిల్లకాకి అని, అసలు మనిషి కేసీఆర్‌ను అసెంబ్లీకి వచ్చి ప్రాజెక్టులపై చర్చ జరపాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ చేసిన పాపల చిట్టా అసెంబ్లీలో చెప్పా%% ఇప్పటి వరకు జరిగింది కేవలం ఇంటర్వెల్ మాత్రమే. అసెంబ్లీ సమావేశాలు పూర్తయ్యేలోగా కేసీఆర్ మొత్తం చిట్టా విప్పుతా 'కృష్ణా నది నీటిపై లక్షా 81వేల కోట్లు కేసీఆర్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం వాడారు. లక్ష కోట్లు పెట్టి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లలోనే కూలిపోయింది. రిపేర్లు చేయాలంటే ప్రభుత్వానికి భారీ మొత్తంలో ఖర్చు అవుతుంది. అది కాళేశ్వరం కాదు, కూలేశ్వరం ప్రాజెక్టు. కేసీఆర్ ప్రాజెక్టులు కట్టారని పెద్ద మాటలు చెబుతున్న హరీష్ రావు తాటిచెట్టంతా పెరిగాడు కానీ ఆయన మెదడులో ఆవకాయ అంత తెలివితేటలు లేవు. శ్రీరాం సాగర్, శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు ఎవడు కట్టాడో చెప్పాలి' అన్నారు.

ప్రాజెక్టులపై చర్చ జరపాలి

ఇప్పటి వరకు ఇంటర్వెల్ మాత్రమే
కేసీఆర్ మొత్తం చిట్టా విప్పుతా
కేసీఆర్‌ను అసెంబ్లీకి రావాలి
బీఆర్ఎస్ నేత హరీష్ రావు పిల్లకాకి
ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే..
పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
ఆర్థిక వనరులు పెంచి. పేదలకు అండగా నిలుస్తాం
సంక్షేమ పథకాల అమలులో రాజీ పడేదే లేదు
స్టేషన్ ఘనపూర్ ప్రజాపాలన సభలో సీఎం రేవంత్

జనగామ జిల్లాలో సీఎం పర్యటన

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్‌లో రూ.800 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అనంతరం ప్రజా పాలన సభలో పాల్గొని ప్రసంగించారు. 'జూరాల, భీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, దేవాదుల, ఇందిరా సాగర్, రాజీవ్ సాగర్ ప్రాజెక్టులను కట్టించి, మొదలుపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా. తెలంగాణ ప్రభుత్వం కోటి 56 లక్షల టన్నుల మెట్రిక్ టన్నుల వరి పండించాం. హరీష్ రావు (పిల్లకాకులు)లతో నాకేంటి. అసలైన ఆయన కేసీఆర్ నే చర్చకు రావాలని, ఆయననే రమ్మని ఛాలెంజ్ విసిరారు. శ్రీరాంసాగర్, నాగార్జున సాగర్, శ్రీశైలం, జూరాల, భీమా, నెట్టెంపాడు, రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ మీద మాట్లాడుతారా.. అసెంబ్లీకి వచ్చి చర్చిస్తే మేం ఏం చేశామో తెలుస్తుంది. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తల దెబ్బ రుచిచూశారు. కేసీఆర్ ప్రభుత్వం నుంచి 58 లక్షల రూపాయల జీతం తీసుకున్నారు. అధికారం పోతే ప్రజల్లో ఉండడా, ప్రజల మధ్య తిరగడా. ఆయన

మిగతా 2లో..

ఎస్సీ వర్గీకరణ అమలులో సామాజిక న్యాయం

బీసీ కులగణన చేపట్టిన ఘనత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది

- సీఎం సారధ్యంలో అభివృద్ధి సంక్షేమ పథకాలలో దేశంలోనే రాష్ట్రం అగ్రగామి
- వ్యవసాయ రంగంలో తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్నివిధాల ఆదుకుంటా
- ఎస్సార్ఎస్పి దేవాదుల ద్వారా తుంగతుర్తి నియోజక వర్గానికి సాగునీరు
- రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మాత్యులు నలమాధ ఉత్తం కుమార్ రెడ్డి
- ఎస్సీ వర్గీకరణ, బిసి కులగణన కృతజ్ఞత సభ నిర్వహించడం అభినందనీయం
- రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు భేష్
- వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు
- మాదిగ కులం అయ్యో అంటే బాధపడుతుంది..
- బాధపడే వారిని ఓదారుస్తుంది: ఎమ్మెల్యే మందుల
- తుంగతుర్తిలో ఎస్సీ వర్గీకరణ, బిసి కులగణన కృతజ్ఞత సభ
- ఎస్సీ, బీసీల ఆకాంక్షను ప్రతిబింబించేలా సభ సక్సెస్

తమదైన శైలిలో మంత్రులు ఎమ్మెల్యేల ప్రసంగం

తుంగతుర్తి, మార్చి 16,(ప్రజా జ్యోతి): దేశంలోనే ఆదర్శవంతంగా ఎస్సీ వర్గీకరణ బిసి కులగణను చేపట్టి సామాజిక న్యాయం చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులదేనని భారీ నీటిపారుదల శాఖ మాత్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు .ఆదివారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సా మేల్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బిసి కులగరణ అమలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతాభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. దశాబ్దాల కాలంగా ఎన్నో పోరాటాలు చేసిన ఎస్సీ వర్గీకరణ బిసి కులగణనను దేశంలోనే మొట్టమొదటగా అమలు చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. అలాగే ఇదే శాసనసభ సమావేశాల్లో అమలు చేసిన వాటికి చట్టం చేసి రూపకల్పన ఇవన్నట్లు మంత్రి అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం ఇదే చట్టసభలో అమలు చేయనున్నట్లు మంత్రి అన్నారు. అదేవిధంగా తుంగతుర్తి నియోజకవర్గంలో సాగునీటి సౌకర్యం కోసం ఎస్సారెస్పీ కాలువల ద్వారా అలాగే దేవాదుల ద్వారా

మిగతా 2లో..

9 నెలల తర్వాత సునీతా విలియమ్స్ ముఖంలో ఆనందం

ఐఎస్ఎస్ లో చిక్కుకుపోయిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ భూమికి తిరిగి వచ్చేందుకు 9 నెలలుగా నిరీక్షణ

ఎట్టకేలకు ఐఎస్ఎస్ ను చేరుకున్న డ్రాగన్ వ్యోమనౌక మనం కాసేపు ఏదైనా పని చేస్తేనే బోర్ ఫీలవుతుంటాం. ఒంటరిగా ఉంటే ఆ విసుగు మరింత ఎక్కువగా ఉంటుంది. పాపం... అమెరికా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ఏకంగా 9 నెలల పాటు మూడో మనిషి లేకుండా గడపడం ఎంత దుర్భరమో చెప్పలేం. ఓ అంతరిక్ష మిషన్ కోసం రోదసిలోని ఐఎస్ఎస్ కు వెళ్లిన సునీతా, విల్మోర్... వారిని తిరిగి తీసుకువచ్చే వ్యోమనౌకలో సాంకేతిక లోపం తలెత్తడంతో అక్కడే చిక్కుకుపోయారు. ఇన్నాళ్లకు, వారి నిరీక్షణ ఫలించి డ్రాగన్ వ్యోమనౌక ఐఎస్ఎస్ ను చేరుకుంది. ఆ వ్యోమనౌక ద్వారా ఐఎస్ఎస్ కు చేరుకున్న క్రూ-10 వ్యోమగాములను చూశాక సునీతా విలియమ్స్ ఆనందం వర్ణనాతీతం. ఆమె ముఖం నవ్వులతో వెలిగిపోయింది. సునీతా వారిని ఆప్యాయంగా హత్తుకుని ఐఎస్ఎస్ కు స్వాగతం

మిగతా 2లో..

శాంతి వైపే భారత్ అడుగులు

పాక్‌తో శాంతికి యత్నిస్తే ద్రోహం, విద్వేషాలను కళ్లజూశాం

దాయాదుల పోరుపై ప్రధాని ఆసక్తికర వ్యాఖ్యలు

చిన్న నిప్పురవ్వ కూడా అహింసకు దారి తీస్తుంది

గుజరాత్ అల్లర్లపై మోదీ సంచలన వ్యాఖ్యలు

పాకిస్తాన్‌తో శాంతి చర్చల కోసం భారత్ గౌరవపూర్వకంగా ప్రయత్నాలు చేసిన ప్రతిసారీ ద్రోహం, విద్వేషమే ప్రతిఫలంగా లభించాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం దిశగా ఇరుదేశాలు కొత్త అధ్యాయాన్ని మొదలు పెట్టాలనే గొప్ప సంకల్పంతో 2014లో ప్రధానిగా ప్రమాణం చేసే వేళ నాటి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్‌ను ఆహ్వానించానని ఆయన గుర్తు చేసుకున్నారు. కనీసం ఇప్పటికైనా శాంతి మార్గాన్ని పాక్ ఎంచుకుంటుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే మార్గం యుద్ధ భూమి ద్వారా కాకుండా చర్చల ద్వారా సాధ్యమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆయన ఆదివారం అమెరికాకు చెందిన ప్రముఖ పాడ్‌కాస్టర్ లెక్స్ ఫ్రిడ్‌మాన్‌తో ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. సాయంత్రం ప్రసారం అయిన ఈ ఇంటర్వ్యూలో ఉక్రెయిన్-రష్యా యుద్ధం, శాంతి చర్చలు, గ్లోబల్ పాలిటిక్స్ వంటి అంశాల మీద ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మూడేళ్లుగా కొనసాగుతున్న ఈ యుద్ధాన్ని ముగించేందుకు ఉక్రెయిన్, రష్యా దేశాలు చర్చలకు రావాలని ఆయన సూచించారు. ఉక్రెయిన్ శాంతి కోసం అది మిత్రదేశాలతో ఎన్ని చర్చలు నిర్వహించినా ప్రయోజనం ఉండదు.

శాంతి కావాలంటే ఉక్రెయిన్ రష్యా దేశాలు ఒకే టేబుల్ వద్ద కూర్చొని చర్చించాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. 2002లో గుజరాత్‌లో జరిగిన అల్లర్లపై మాట్లాడుతూ.. గోద్రా హింస ఊహించని విషాదం అని, కొందర్ని సజీవ దహనం చేశారని ప్రధాని అన్నారు. ఇవి ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద అల్లర్లు అనే అభిప్రాయం తప్పుడు

మిగతా 2లో..

కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీ

ఆర్యవైశ్యుల వ్యతిరేక పార్టీ
పొట్టి శ్రీరాములు, ఎన్టీఆర్ పేర్లను తొలగిస్తారా?..
బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు

తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కరీంనగర్లో ఆయన విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం సభ్యులు పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ..

మిగతా 2లో..

నేటి నుంచే రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ

పథకం కింద 5లక్షల మంది లబ్ధిదారులకు రాయితీలు
గరిష్ఠంగా రూ.3 లక్షల వరకు రుణాలు

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసేందుకు ఈ నెల 17 నుంచి దరఖాస్తులు ప్రారంభంకానున్నాయి. ఈ పథకానికి దరఖాస్తుల స్వీకరణ కోసం సంక్షేమ కార్పొరేషన్లు నోటిఫికేషన్లు జారీ చేశాయి. యువత ఈ నెల 17 నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని

మిగతా 2లో..

దేశంలో తొలి కవచ్ ఎక్స్‌లెన్స్ సెంటర్

సికింద్రాబాద్‌లో ఏర్పాటుకు ప్రధాని నిర్ణయం

తెలంగాణకు తలమానికంగా కవచ్ సెంటర్

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

ఏబీసీడీలు తెలియకుండా స్టాలిన్ కేంద్రంపై యుద్ధం

స్టాలిన్ పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు

దేశంలో తొలి కవచ్ ఎక్స్‌లెన్స్ సెంటర్‌ను దక్షిణ మధ్య రైల్వే విభాగంలో ఏర్పాటు చేయాలని నరేంద్ర మోదీ నిర్ణయించారు. సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ సెంటర్ ఏర్పాటు కానుంది. ఈ సెంటర్ తెలంగాణకు తలమానికంగా నిలవబోతుందనీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఏం కే స్టాలిన్ పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఏబీసీడీలు కూడా తెలియకుండా స్టాలిన్ కేంద్రంపై యుద్ధం చేస్తానంటున్నారని ఎద్దేవా చేశారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం, వచ్చే ఎన్నికల్లో లబ్ధి కోసం తమిళ ప్రజలతో పాటు దక్షిణాది రాష్ట్రాల వారిని రెచ్చగొడితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఈ ప్రాంత ప్రజలు చాలా చైతన్యవంతంగా ఉన్నారని, ఏ విషయంపై ఎలా వ్యవహరించాలో వారికి తెలుసని కిషన్ రెడ్డి అన్నారు. బేగంపేట రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు ప్రారంభించిన అనంతరం కిషన్ రెడ్డి మీడియాతో

మిగతా 2లో..

సంపాదకీయం

జమిలి ఎన్నికలపై తేలాల్సి ఉంది

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో సెషన్ సోమవారం నుంచి జరుగనున్నది. ఈ సమావేశంలోనే పలు కీలక అంశాలు చర్చకు రానున్నాయి. ఇప్పటికే పలు అంశాలపై విపక్షాలు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో వాటిని పార్లమెంట్ వేదికగా చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. ప్రధానంగా జనగణన, అందులోనే కులగణన చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. జనగణన చేపట్టేందుకు ఇప్పటికే అధికార బిజెపి సానుకూల సంకేతాలు ఇచ్చింది. అయితే కులగణకు మాత్రం ససేమిరా అంటోంది. దేశంలో కులచిచ్చు రగల్చడం సరికాదని బిజెపి వాదిస్తోంది. నిజానికి ఇప్పుడున్న కాలంలో ఇంకా కులాల కుంపట్లు పట్టుకుని వేలాడుతా మంటే కుదరదు. తెలంగాణ, బీహార్‌లో కులగణన చేసినా పెద్దగా ఒరిగిందేమీ లేదు. కులాల ఓట్లను పొందేందుకు కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా తప్ప మరోటి కాదు. మరో ముఖ్య విషయం నియోజకవర్గాల పునర్విభజన అంశం. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. .నాభా ఆధారంగా నియోజకవర్గాల గణన చేస్తే తాము నష్టపోతామని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతున్నాయి. సీట్లు తగ్గవని అంటున్న బిజెపి..ఏ సీట్లు తగ్గవో స్పష్టంగా చెప్పడం లేదు. ఇప్పటికే తమిళనాడు సిఎం స్టాలిన్ దీనిపై యుద్ధం మొదలు పెట్టారు. దక్షిణాది రాష్ట్రాల సిఎంలకు లేఖలు రాసారు. తగ్గిన జనాభా కారణంగా నియోజకవర్గాల కుదింపు కుట్రలు జరుగు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా దానికి కొనసాగింపుగా తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కూడా పల్లవి అందుకున్నారు. సీట్ల తగ్గింపు జరగదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అంటున్నారు. అయితే ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాదిలో కూడా సీట్లు పెరుగుతాయా లేదా అన్నది బిజెపి స్పష్టం చేయడం లేదు. ఈ క్రమంలో సోమవారం నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఇది విపక్షాలకు ప్రధాన ఎజెండా కానుంది. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలు వంటివి రానున్న ఒకటి రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని బిజెపి పట్టుదలగా ఉంది. ఆ తరవాత జమిలి ఎన్నికలకు వెళ్లేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు రాజకయీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ సమావేశాల్లోనే జమిలి ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంటారా లేదా అన్నది తేలాల్సి ఉంది. ఇప్పటికే జమిలి ఫీవర్ పట్టుకుంది. జమిలి ఎన్నికలు జరిపి తీరుతామన్న పట్టుదలలో మోడీ ప్రభుత్వం ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి విఘాతం అని విపక్షాలు ఇప్పటికే వాదిస్తున్నాయి. ఎందుకంటే వారికి నిరంతర ఎన్నికల ప్రక్రియ ఉంటేనే జీవితం గగడవదు. అయితే జమిలి ఎన్నికలతో వచ్చే నష్టం లేదు. తరచూ ఎన్నికల వల్ల దేశ ఖజానాకు బొక్క పడుతోంది. అలాగే రాజకీయ నాయకులు నిత్యం ఎన్నికలతో ఎంజాయ్ చేస్తున్నారు. దీంతో ప్రజా సమస్యలు ఎన్నికల గాలికి కొట్టుకు పోతున్నాయి. దేశాన్ని గాడిలో పెట్టాలంటే పలు కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇవన్నీ మోడీ ప్రభుత్వం చేయగలుగుతుందా..అంతటి చిత్తశుద్ధి ఉందా అన్నది చూడాలి. ప్రధానంగా జమిలికి ముందే దేశ జనాభా గణన జరగాలి. దీంతోపాటే ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి తీసుకుని రావాలి. ఎవరెన్ని రకాలుగా ఒత్తిళ్లు తెచ్చినా, రాజకీయ పోరాటం చేసినా..దేశానికంతటికీ ఒకేదేశం, ఒకే చట్టం అమల్లోకి రావాలి. అలాగే ప్రధానంగా పెరుగుతున్న జనాభాను కట్టడి చేయాలి. ఇందులో కులమతాలకు తావులేకుండా చేయాలి. ఇవి ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. సాధారణంగా లోక్‌సభ, శాసనసభల నియోజక వర్గాల సంఖ్య జనాభా ప్రాతిపదికన నిర్ణయిస్తారు. దేశంలో భిన్నత్వాన్ని, ప్రజాస్వామిక స్ఫూర్తిని చాటేలా చట్టసభల్లో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం లభించేలా సీట్ల కేటాయింపు ఉంటుంది. దేశ, రాష్ట్ర జనాభాను పరిగణనలోకి తీసుకొని లోక్‌సభ సీట్లసంఖ్యను నిర్ణయిస్తారు. కొత్తగా లెక్కించే జనాభా ఆధారంగా శాసనసభ,లోక్‌సభ సీట్లు పెరుగుతాయని రాజకీయవర్గాలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. సీట్లు పెరిగితే తమకు ప్రాతినిధ్యం పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అయితే రాజకీయ పదవులను తగ్గించే పని కూడా చేపడితే మంచిది. రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థతో పాటు శాసనమండలులు కేవలం రాజకీయ పునరావాస కేంద్రాలుగా ఉన్నాయి. వీటిని శాశ్వతంగా ఎత్తేస్తే మంచిది. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలకు మాత్రమే పరిమితం కాకుండా లోక్‌సభ, శాసనసభల సీట్ల సంఖ్యను కూడా పెంచాలని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయి. ఎందుకంటే ఎన్ని సీట్లు పెంచితే అన్ని విధాలుగా లబ్ది పొందేది కేవలం రాకజీయ పార్టీలు మాత్రమే. దేశంలో లోక్‌సభ సీట్లను పెంచితే మాత్రం దేశ రాజకీయ ముఖచిత్రమే మారిపోతుంది. అందుకే దేశ ప్రజల దృష్టి 2025లో జరగనున్న జనాభా లెక్కలపై పడింది. ఇకపోతే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టాన్ని ఆమోదించారు. దీనికి జనాభగణను లింక్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు విషయంలో జనగణన కీలకంగా ఉంది. 2023లో ఈ బిల్లు 106వ రాజ్యాంగ సవరణ ద్వారా చట్టంగా మారింది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం జనగణన పూర్తయిన వెంటనే దాన్ని అమల్లోకి తీసుకుని వస్తామని హామీ ఇచ్చింది. ఆ మేరకు చట్టంలో కూడా పొందుపరిచింది. అందుకే, ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి రావాలంటే కచ్చితంగా జనగణన జరిగితీరాలి. అప్పుడే మహిళల దశాబ్దాల కల సాకారమవుతుంది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు దక్కుతాయి. మహిళా రిజర్వేషన్ల ద్వారా దేశంలోని విభిన్న ప్రాంతాలకు చెందిన మహిళలు చట్టసభల్లోకి ప్రవేశించేం దుకు ఉన్న ఆటంకాలు తొలగిపోతాయి.

నేటి నుంచే రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ

మొదటిపేజీ తరువాయి..

సంక్షేమశాఖలు సూచించాయి. స్వయం ఉపాధి పథకాలు అమలు చేసేందుకు ఇప్పటికే సంక్షేమశాఖలు రూపొందించినటువంటి కార్యాచరణ ప్రణాళికలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దాదాపు 5 లక్షల మంది యువతకు రూ.6 వేల కోట్ల ఖర్చుతో సర్కారు రాయితీ రుణాలను మంజూరు చేయనుంది. ఈ పథకం అర్హతలు, ఎంపిక విధానం వివరాలన్నీ పోర్టల్‌లో పొందుపరిచినట్లుగా బిసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్యబట్టు వెల్లడించారు. మరిన్ని వివరాలకు సంక్షేమశాఖల జిల్లా అధికారులు, కార్పొరేషన్ల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లను సంప్రదించాలని ఆయన సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులు ఐటీడీఏ(గిరిజన సమీకృత అభివృద్ధి ఏజెన్సీ) అధికారుల్ని సంప్రదించాలని గిరిజన సహకార ఆర్థిక సంస్థ జీఎం శంకర్‌రావు వివరించారు. రాజీవ్ యువ వికాసం స్కీమ్ కింద లబ్ధిదారులకు రూ.3 లక్షల విలువైన యూనిట్లు మంజూరు చేయాలని ప్రతిపాదించింది. కేటగిరీ-1, 2, 3వారీగా రుణాలను ఖరారు చేయనుంది. కేటగిరీ-1 కింద రూ.లక్ష వరకు లోన్‌లను అందించనుంది. ఇందులో 80 శాతం రాయితీ ఉంటే, మిగతా 20 శాతం లబ్ధిదారుడు భరించడమో లేదా బ్యాంకు అనుసంధానం యూనిట్లు ఇవ్వనున్నాయి. కేటగిరీ-2 కింద రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను మంజూరు చేయనుంది. ఇందులో రాయితీ 70శాతం లభిస్తుంది. కేటగిరీ-3 కింద రూ.3 లక్షలలోపు రుణాలు ఇచ్చి అరవై శాతం రాయితీ ఇవ్వనుంది. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు దరఖాస్తుల పరిశీలన కొనసాగుతుంది. లబ్ధిదారుల్లో అర్హులను ఎంపికచేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున రాయితీ రుణాలకు సంబంధించిన మంజూరు పత్రాలు ఇవ్వనుంది.

9 నెలల తర్వాత సునీతా విలియమ్స్ ముఖంలో ఆనందం

మొదటిపేజీ తరువాయి..

పలికారు. కెమెరాతో ఫొటోలు తీసుకుంటూ, డ్యాన్స్ చేస్తూ ఉత్సాహంగా కనిపించారు. దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. రిటైర్డ్ నాసా వ్యోమగామి క్యాడీ కోల్‌మన్ తెలిపిన వివరాల ప్రకారం, వ్యోమగాములకు ప్రత్యేకంగా ఓవర్‌టైమ్ జీతం ఉండదు. వారు ప్రభుత్వ ఉద్యోగులు కాబట్టి, అంతరిక్షంలోని వారి సమయాన్ని భూమిపై సాధారణ పని దినంగానే పరిగణిస్తారు. ఐఎస్ఎస్ లో వారి ఆహారం, ఇతర ఖర్చులను నాసా భరిస్తుంది. వారికి సాధారణ జీతం యథావిధిగా అందుతుంది. అదనంగా రోజుకు 4 డాలర్లు (సుమారు రూ.347) చొప్పున వ్యక్తిగత ఖర్చుల కోసం చెల్లిస్తారు. కోల్‌మన్ 2010-11లో 159 రోజుల మిషన్‌లో భాగంగా అదనంగా 636 డాలర్లు (రూ.55,000) అందుకున్నారు. అదేవిధంగా సునీతా విలియమ్స్, విల్మోర్ 287 రోజులు గడిపినందుకు అదనంగా ఒక్కొక్కరికి 1,148 డాలర్లు (సుమారు రూ.లక్ష) అందుతుంది. వ్యోమగాములు ఐఎస్ఎస్ లో పని చేస్తూనే ఉన్నారని, వారిని సాంకేతికంగా చిక్కుకుపోయినట్లుగా చూడలేమని నాసా పేర్కొంది.సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ %+హ%-15 పే గ్రేడ్‌లో ఉన్నారు. జనరల్ షెడ్యూల్ (%+హ%) వ్యవస్థలో ఇది అత్యున్నత స్థాయి.

ఎస్సీ వర్గీకరణ అమలులో సామాజిక న్యాయం

మొదటిపేజీ తరువాయి..

సాగునీరు అందించే బాధ్యత తనదేనని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు.వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అలాగే ఎస్సీ వర్గీకరణ బిసి కులగలనా అమల తీరును ప్రజలకు తెలియజేయడానికి రాష్ట్రంలోనే మొట్టమొదటగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో భారీ బహిరంగ సభ పెట్టిన శాసనసభ్యులు మందుల సామేల్ అభినందనీయుడని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేయడంలో కృత నిశ్చయంతో ఉందని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం అన్ని విధాలా అండగా ఉంటామని అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో నియోజకవర్గాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్తామని అన్నారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ మాట్లాడుతూ... తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబాటు తనంలో ఉందని రాష్ట్ర మంత్రులు తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపే దిశగా తమకు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే కోరిక మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి సాగునీటి రంగానికి నిధులు మంజూరు చేయడం సభలో ఉత్సాహాన్ని నింపింది .అదేవిధంగా చాలాకాలం తర్వాత భారీ బహిరంగ సభలో తుంగతుర్తి ప్రాంతంలో మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడడం కార్యకర్తల్లో మరింత ఉత్సాహం నింపింది . నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో రాహుల్ గాంధీ, సోనియా గాంధీ మల్లికార్జున ఖార్గే, ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలో భాగంగా బీసీ కులగనన ఎస్సీ కులగణన చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ గా వేసి ఈ రెండు హామీలను దేశంలోనే ఒక ఆదర్శమైనటువంటి పద్ధతుల్లో ఒక కొత్త ఒరవడిని తీసుకొచ్చినటువంటి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మనస్ఫూర్తిగా అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు .ఈ కార్యక్రమాల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని దేశమం మొత్తం కూడా తెలంగాణ రాష్ట్రం వైపు చూయించి తెలంగాణ రోడ్ మోడల్ చేస్తున్నటువంటి మన ముఖ్యమంత్రి ధన్యవాదాలు అన్నారు.సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రజాయుద్ధ నౌక ఏపూరి సోమన్న, గిద్ద గళం గిద్దె రామ నరసయ్య, ఎర్ర అనుదీపు కళాబృందం ఆట పాటలతో ఉర్రుతలుగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతం, మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి,రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,నల్లగొండ అధ్యక్షుడు శంకర్ నాయక్, యాదాద్రి అధ్యక్షుడు సంజీవరెడ్డి, జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, గుడిపాటి నరసయ్య,మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ లు, సింగిల్ విండో చైర్మన్ లు, మున్సిపల్ చైర్మన్ లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు, మున్సిపల్ కౌన్సిలర్లు,మండల అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు,యువజన విభాగం నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేశంలో తొలి కవచ్ ఎక్స్‌లెన్స్ సెంటర్

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రాలపై సైతం హిందీ భాషను బలవంతంగా రుద్దాలని చూడలేదని పేర్కొన్నారు. కానీ ఎన్నికల కోసం తమిళ ప్రజలను స్టాలిన్ రెచ్చగొడుతున్నారు. దక్షిణాది ప్రజలను సైతం స్టాలిన్ రెచ్చగొడితే రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని భాషలను ఆదరిస్తుందని.. ఏ రాష్ట్రం వారికి వారి మాతృభాష మీద మక్కువ ఉంటుంది. తమిళ ప్రభుత్వం డీఎంకే పార్టీ ఎమ్మెల్యే కుమారుడు ఉదయ్ కుమార్ రూపొందించిన రూపాయి గుర్తును తొలగించడం సబబు కాదు.

సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ సెంటర్ ఏర్పాటు కానుంది.

దేశంలో తొలి కవచ్ ఎక్స్‌లెన్స్ సెంటర్‌ను దక్షిణ మధ్య రైల్వే విభాగంలో ఏర్పాటు చేయాలని నరేంద్ర మోదీ నిర్ణయించారు. ఈ సెంటర్ తెలంగాణకు తలమానికంగా నిలవబోతుంది. మోదీ నాయకత్వంలోనే ఎన్డీఏ ప్రభుత్వం అన్ని రాష్ట్రాల అభివృద్ధికి కట్టుబడి ఉంది. ఉత్తరాది సినిమాలను దక్షిణ దిన ఆదరిస్తున్నారు. తెలుగు తమిళం కన్నడ మలయాళం సినిమాలను ఉత్తర భారత దేశంలో ప్రజాధరణ పొందుతున్నాయి. స్టాలిన్ అన్ని విషయాలు తెలుసుకుని మాట్లాడాలి. అంతేగాని ప్రజల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే వాళ్లు మరింత చైతన్యవంతమై ఎదురు తిరుగుతారు' అన్నారు. స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం కవచ్ కు సంబంధించిన పరిశోధన కేంద్రాన్ని కేంద్రపాలిలో నెలకొల్పుదామని కిషన్ రెడ్డి అన్నారు. రైలు ప్రమాదాలను అడ్డుకునేందుకు కవచ టెక్నాలజీని కేంద్ర ప్రభుత్వం వినియోగిస్తుంది. వచ్చే ఏడాది సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ శంషాబాద్ ఎయిర్పోర్ట్ తరహాలో అందుబాటులోకి వస్తుంద న్నారు. ఏ అభివృద్ధి పనులకు మొదటి విడతలో 717 కోట్లు కేటాయింపులు జరిగాయి. 26 కోట్లతో బేగంపేట స్టేషన్ తొలి విడత పనులు పూర్తికాగా మరో 12 కోట్ల వ్యయంతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. తెలంగాణలో కొత్త రైల్వే లైనులకు సంబంధించి 22 ప్రాజెక్టులు, 39,300 కోట్ల ఖర్చుతో మనం జరుగుతుందన్నారు. కేంద్ర బడ్జెట్లో ఈ ఏడాది రాష్ట్రానికి 5,337 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఎన్డీఏ హయాంలో 453 ఫ్లై ఓవర్లు, అండర్ బ్రిడ్జిలను రైల్వే లైనులకు అనుసంధానంగా నిర్మించినట్లు తెలిపారు. సికింద్రాబాద్ తో పాటు తెలంగాణలో వివిధ రైల్వే స్టేషన్ల అభివృద్ధికి కేంద్రం సంపూర్ణంగా సహకరిస్తోంది. ఇటీవల ప్రారంభించిన చర్లపల్లి రైల్వే స్టేషన్ కు అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ పూర్తి చేసి ఇవ్వాలని కోరారు.

శాంతి వైపే భారత్ అడుగులు

మొదటిపేజీ తరువాయి..

సమాచారం అని అన్నారు. 2002 కి ముందు గుజరాత్‌లో 250 కి పైగా ముఖ్యమైన అల్లర్లు జరిగాయని ఆయన అన్నారు. "ఫిబ్రవరి 24, 2002న, నేను మొదటిసారిగా రాష్ట్ర ప్రతినిధి అయ్యాను. ఎన్నికల్లో తొలిసారి విజయం సాధించిన నేను ఫిబ్రవరి 24 నుంచి 26 తేదీల్లో మొదటిసారి గుజరాత్ అసెంబ్లీలోకి అడుగుపెట్టాను. ఫిబ్రవరి 27, 2002న బడ్జెట్ సమావేశాల కోసం మేము అసెంబ్లీలో కూర్చున్నప్పుడు... అకస్మాత్తుగా, భయంకర మైన గోద్రా సంఘటన జరిగింది. ఇది ఊహించలేని స్థాయిలో విషాదం, ప్రజలను సజీవ దహనం చేశారు" అని ప్రధాని మోదీ పాడ్‌కాస్ట్‌లో అన్నారు. భారతదేశం బుద్ధుడు, మహాత్మాగాంధీ పుట్టిన నేల అని, ఆ కారణంగానే భారతదేశ శాంతి సందేశం ప్రపంచదేశాల్లో ప్రతిధ్వనిస్తోందని ప్రధాని మోదీ అన్నారు.భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం ప్రపంచానికి మార్గదర్శిగా నిలుస్తుందని ఆయన చెప్పారు. ఫ్రిడ్‌మాన్ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో ప్రధాని..ప్రజాజీవితంలో తన ప్రయాణం, చిన్ననాటి విషయాలు, ఆర్ఎస్ఎస్‌తో ఉన్న తన అనుబంధం, పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో మిత్రత్వం సహా పలు విషయాలకు సమాధానం ఇచ్చారు.

ప్రాజెక్టులపై చర్చ జరపాలి

మొదటిపేజీ తరువాయి..

అనుభవాన్ని ప్రజల కోసం ఎందుకు వాడరు. జీతం ఇచ్చే యజమానిగా అడుగుతున్న.. జీతం తీసుకుని కేసీఆర్ పనికి ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. జీతం తీసుకుంటున్న కేసీఆర్ ఫాం హౌస్ లో నిద్రపోతే బీఆర్ఎస్ అధినేత అధికారం కోల్పోతే ప్రజల నుంచి దూరంగా ఉంటారా? మీరు లక్షల కోట్లు సంపాదించుకుని ఫాం హౌస్‌లు కట్టుకున్నారు. అధికారం వచ్చిన తరువాత కేసీఆర్ ఫ్యామిలీ లక్ష కోట్లు ఎలా సంపాదించారు, మీ ఆస్తులు పదేళ్లలో ఎలా పెరిగాయో ప్రజలకు చెప్పాలి. మీ సంపాదన టెక్నిక్ రాష్ట్ర ప్రజలకు చెప్పాలి. మీరు ప్రజల మధ్యకు రాలేకపోతే వెయ్యి మంది చొప్పున ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు పంపిస్తాం. వారికి మీ సంపాదన టెక్నిక్ నేర్పించండి. కేసీఆర్ ప్రతినెలా 3.92 లక్షల జీతభత్యాలు తీసుకుంటున్నారు. తుఫానులో సర్వం కోల్పోయిన వారి కంటే కేసీఆర్ ఫ్యామిలీ ఎక్కువ బాధ పడుతోంది. ఈ సందర్భంగా రూ. 800 కోట్ల అభివృద్ధి పను లకు సీఎం శంకుస్థాపనలు చేశారు. రూ.102.1 కోట్లతో మహిళాశక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘా లకు మంజూరు చేసిన ఏడు ఆర్టీసీ బస్సులను లబ్ధిదారులకు అందజేశారు. వేదిక వద్ద వివిధ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి స్టాళ్లను సందర్శించారు. అనంతరం ప్రజాపాలన బహిరంగ సభలో పాల్గొన్నారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ శివారు శివునిపల్లిలో ప్రజా పాలన సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు.శివునిపల్లి వద్ద ప్రజాపాలన బహిరంగ సభలో దాదాపు 50 వేల మంది హాజరయ్యారు.

స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా పాల్గొన్నారు. వేసవి ఎండల నేపథ్యంలో సభా ప్రాంగణంలో జర్మన్ టెక్నాలజీ టెంట్లను వేశారు.ఈ సందర్భంగా నియోజ కవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ప్రారంభించారు. దీంతో పాటు.. రూ.12.9 కోట్లతో గోవర్ధనగిరి నుంచి చర్ల తండా వరకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వీటితో పాటు రూ.26 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ స్థాయి ఆఫీస్ కాంప్లెక్స్, రూ.45. 5 కోట్లతో ఘన్‌పూర్ లో 100 పడకల ఆస్పత్రి ఏర్పాటు, రూ.5.5 కోట్లతో ఘన్‌పూర్ లో డిగ్రీ కాలేజీ ఏర్పాటు వంటి పనుల్లో పాల్గొన్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్-2లో భాగంగా రూ.148.76 కోట్లతో ఆర్ఎస్ ఘన్‌పూర్ ప్రధాన కాలువ సీసీ లైనింగ్ పనులు, రూ.25.6 కోట్ల వ్యయంతో స్టేషన్‌ఘన్‌పూర్ నియోకవర్గంలో 750 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు.కాగా ప్రజా పాలన ప్రగతి బాటలో భాగంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని శివునిపల్లిలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి బహిరంగ సభకు అత్యధిక సంఖ్యలో తరలి వచ్చి సభను విజయవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు, మహిళలకు, యువకులకు, రైతులకు అన్ని వర్గాల ప్రజలకు ప్రతీ ఒక్కరికీ గారు పేరు పేరు ధన్యవాదాలు. సభ నిర్వహణలో భాగస్వాములైన జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లు, ఆర్డీవోలు, ఇతర అధికార యంత్రాంగానికి, డీసీపీ, ఏసీపీలు పోలీస్ సిబ్బందికి, నియోజకవర్గ నాయకులకు, యువజన నాయకులకు, కార్యకర్తలకు, సభా ప్రాంగణంలో సేవలు అందించిన వాలింటర్లకు ప్రత్యేక అభినందనలు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 800కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి ప్రోత్సహం, సహకారం, ప్రేమానురాగాలతో ముమ్ముందు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి, మరిన్ని ఎక్కువ నిధులు మంజూరు చేసుకోవడానికి ఎల్లవేళలా ప్రయత్నిస్తాను. స్టేషన్ ఘనపూర్ ప్రజల ఆధారాభిమానాలు ఎప్పటికీ మరువలేను, ఎల్లప్పుడూ నాకు అండగా ఉంటూ నన్ను ఆశీర్వదిస్తున్న నియోజకవర్గ ప్రజలందరికీ పేరు పేరునా మనస్ఫూర్తిగా ధన్యవాదాలుతెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.

జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం శివునిపల్లిలో అదివారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన సభలో సీఎం రేవంత్ రెడ్డితో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ వేదికపై ఎంపీ మాట్లాడుతూ వరంగల్ నగరాన్ని హైదరాబాద్ కంటే మెరుగ్గా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి సర్కారు అనేక సంస్కరణలు చేపట్టిందని అన్నారు. గొప్ప చారిత్రక నేపథ్యం కలిగిన వరంగల్ కు రాష్ట్ర ప్రభుత్వం 6 వేల కోట్లు కేటాయించి వేగంగా అభివృద్ధి చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశానికైనా ,రాష్ట్రానికైన శ్రీరామ రక్ష అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి బీసీ కుల గణన సర్వే చేపట్టి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని అన్నారు.ఎస్సీ వర్గీకరణతో మన సర్కార్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. బూటకపు గుజరాత్ మోడల్ ను కాకుండా తెలంగాణ మోడల్ ను దేశవ్యాప్తంగా చేస్తున్న రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళలు, వృద్ధులకి ఇలా ప్రతి ఒక్కరికి అభ్యున్నతి కోసం సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలియజేశారు. గత పదేళ్లలో ఉద్యోగ అవకాశాలు లేకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలోనే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 60 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసి నియామక పత్రాలు అందజేశారు. పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కు 1650 కోట్లు మంజూరు ఇవ్వడం జరిగ

దళితుడైన స్పీకరుకు భేషరతుగా క్షమాపణ చెప్పాలి

జాడి రాజేందర్, చెన్నూరు నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి

ప్రజాజ్యోతి మార్చి 16(చెన్నూరు) : అసెంబ్లీ వేదికగా స్పీకర్ పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దురుసుగా ప్రవర్తించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చెన్నూరు నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి జాడి రాజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పట్టణంలోని తెలంగాణా తల్లి విగ్రహం ఎదుట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, కేటీఆర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు.

ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ, దళితుడైన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను చిన్న చూపు చూస్తూ, కనీస గౌరవం ఇవ్వకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఆయనను ఏకవచనంతో సంభోదించడం అవివేకమేనని రాజేందర్ అన్నారు. నాటి నుండి నేటి వరకు దళితులంటే బీఆర్ఎస్ పార్టీకి అలుసేనని, ఆనాడు తెలంగాణా రాష్ట్ర ఆవీర్భావ సమయంలో దళితున్ని తెలంగాణా రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి దళితులను మోసం చేసిన ఘనత కెసిఆర్ దేనని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా దళితులపై వివక్షను వీడి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని, లేని పక్షంలో దళితుల ఆగ్రహ జ్వాలాల్లో మీ రాజకీయ జీవితాలు మాడి మసయి పోతాయని రాజేందర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు సోదారి రాజబాపు, ఉపాధ్యక్షుడు ప్రేమ్చంద్, చెన్నూరు నియోజకవర్గ ఎన్ఎస్యూఐ అధ్యక్షుడు సంజయ్, టౌన్ యూత్ నాయకులు వశిం,

లింగంపల్లి మహేష్, సీనియర్ నాయకులు పాతర్ల నాగరాజు, ఖలీల్, ముంతు, సుల్తాన్, అజ్జు, కమలాకర్, అన్వర్, శ్రావణ్, పోచం, తిరుపతి, రమేష్, తిరుపతి, పవన్, దేవేందర్, ఈర్ల నారాయణ, నాగరాజు, బానేష్, మహేష్, పెండ్యాల శ్రీకాంత్, మహిళా నాయకురాలు మల్లక్క, తదితరులు పాల్గొన్నారు.

వడూర్‌లో పర్యటించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్, మార్చి 16 (ప్రజా జ్యోతి) : నేరడిగొండా మండలంలోని వైడూర్య పూరం వడూర్ గ్రామంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలువురు కార్య కర్తల కుటుంబాలైన గంధం మోహన్ మాతృమూర్తి, బొడిగే ఆదర్శ్ కుటుంబానికి 10 వేలు ఆర్థిక సాయం అందించారు. అలాగే ఈదాపు పోశెట్టి,రాధ దంపతులు వివిధ కారణాలతో పరమపదించారు. దీంతో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు అనిల్ అన్న యువ సైన్యం సభ్యులు తదితరులు ఉన్నారు.

రైతులు సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలి

- ఏఐకెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భాగం హేమంత్ రావు

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 16, (ప్రజా జ్యోతి) : సమస్యల పరిష్కారానికి రైతులు సంఘటిత పోరాటాలకు సి ద్ధం కావాలని ఏఐకెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బాగం హేమంత్ రావు పిలుపునిచ్చారు. ఆది వారం అదిలాబాద్ జిల్లా కేం ద్రంలో యాదవ సంఘ భవనం లో తెలంగాణ రాష్ట్ర రైతు సం ఘం ఏఐకెఎస్ అదిలాబాద్ జిల్లా 7వ మహాసభలు జరిగా యి. ఈ మహాసభలకు జిల్లా అధ్యక్షుడు కుట్ల శంకర్ అధ్య క్షత వహించారు. ముఖ్య అతి థిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షు డు భాగం హేమంత్ రావు పా ల్గొని ప్రసంగించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సంఘటిత పోరాటాల కు సిద్ధం కావాలి అని, రైతుల కోసం అనేక పోరాటాలు చేసి లక్షల ఎకరాల బంజరు భూ ములను రైతులకు పంపిణీ చే సిన ఘనత ఏఐకెఎస్ సంఘా నికే దక్కిందని అన్నారు. అనేక పోరాటాలు చేసి రైతుల సమ స్యలు పరిష్కరించామని, ము ఖ్యంగా పత్తికి క్వింటాల్ కి 15, 000, సోయకు 10,000, కం దులకు 10,000, శనగలు 10, 000, మద్దతు ధర చెల్లిం చాల ని డిమాండ్ చేశారు. రైతుల కోసం ఏఐకెఎస్ తెలంగాణ రా ష్ట్ర రైతు సంఘం నిరంతరం కృషి చేస్తుందని,రైతులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చా రు. అంతకు ముందు రైతు సం ఘం సీనియర్ నాయకుడు బ త్తుల గంగారెడ్డి జండా ఆవిష్క రించారు. అమరజీవి కామ్రేడ్ అత్తుల్ అంజానికి జాతీయ కా ర్యదర్శి కి నివాళ్ళు అర్పించా రు. ఈ కార్యక్రమంలో తెలంగా ణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిలుకా దేవిదాస్, ఎస్ విలాస్, సీపీఐ జిల్లా సహా య కార్యదర్శి సిర్ర దేవేందర్, లోకరి పోశెట్టి, రాథోడ్ శుభాష్, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు ఎస్ ఎన్ రెడ్డి, ముడుపు ప్రభాకర్, మెస్రం భాస్కర్, గేడం కేశవ్, కోవాసాయి కుమార్, గెడం పో చేరం, సంగీత, షబానా, గజ్జ రం, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌లో ముగిసిన ఖురాన్ పారాయణం

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 16, (ప్రజా జ్యోతి) : ఆదిలాబాద్‌లోని ప్రఖ్యాత వి ద్యా సంస్థ అయిన క్రీ సెంట్ కళాశాల, ఎంఎస్ నెట్ అకాడమీ చైర్మన్ ముహమ్మద్ బిలాల్ సర్ పర్యవేక్షణలో గత మూడు సంవత్సరాలుగా మహిళ లకు ఖురాన్ శ్రవణం, ఖురాన్ వ్యాఖ్యానం జరుగుతోంది.ఈ కార్య క్రమాన్ని హజ్రత్ మౌలానా ము హమ్మద్ అక్బరుద్దీన్ హుస్సా మి నక్షబందీ మార్గనిర్దేశం చేస్తు న్నారు.ఆయన ఈ ఆధ్యాత్మిక ప్రయాణాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ సంవత్సరం అధిక సంఖ్యలో మహిళలు పాల్గొంటు న్నందున, మరింత మంది మహిళలు ఇందులో పాల్గొనేలా ఉర్దూ ఘ ర్ షాదీఖానా లో ఈ ఖురాన్ వినే కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ కార్యక్రమం మార్చి 16 న ఆదివారం ఉదయం 10 గం టల నుండి మధ్యాహ్నం 1 గం ట వరకు కొనసాగింది. ఇందు లో మౌలానా ముహమ్మద్ అ క్బరుద్దీన్ హస్సామి తన ప్రసం గం ద్వారా ఆధ్యాత్మిక సందేశం అందించారు. నిజ జీవితంలో మానవ సమస్యలు,అల్లాహ్ మార్గంలో వాటి పరిష్కారాల ను ఎలా అన్వేషించాలో కళ్లకు కట్టినట్టు, సవివరంగా తెలియ జేశారు.ఈకార్యక్రమం చివరలో ప్రత్యేక దువా (ప్రార్థన)చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ము గింపులో ముహమ్మద్ బిలాల్ మహిళలు, పేరెంట్స్ ని ఉద్దేశిం చి మాట్లాడుతూ క్రీసెంట్ కాలే జీ, ఎంఎస్ నెట్ అకాడమీ ఆ ధ్వర్యంలో శిక్షణ పొంది ఉద్యో గాలు సంపాదించిన విద్యార్థు ల తల్లిదండ్రులను అభినంది స్తూ సన్మానించారు. ఈ ఆధ్యా త్మిక కార్యక్రమం ద్వారా విలు వలను కాపాడుకుంటూ, విద్య లో ముందుకు సాగాలని సూ చించారు.కార్యక్రమంలో పాల్గొ న్న మహిళలకు, పురప్రముఖు లకు కృతజ్ఞతలు తెలిపారు.

వేసవి ఉపశమన చర్యలు చేపట్టి సమయ వేళలు మార్చాలి

రామకృష్ణాపూర్, మార్చి 16(ప్రజాజ్యోతి) : రామకృష్ణాపూర్ పట్టణంలోని సిఐటియు యూనియన్ కార్యాలయంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకటస్వామి, అల్లి.రాజేందర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో వివిధ గనుల నుండి కార్మికుల వస్తున్న ఆదరాభిమానాలపై వారు చెప్పే వారు పలు సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వాటిపై బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ వేసవి ఉపశమన చర్యలలో భాగంగా అన్ని గనులపై డిపార్ట్మెంట్లలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ లు వాటర్ ఫ్రిజ్లు రిపేర్లు చేయించి అందుబాటులోకి తీసుక రావాలని, వేసవి ఉపశమన చర్యల కింద సమయ వేళలను గుర్తింపు సంఘం మార్పించాలని డిమాండ్ చేస్తూ ఓసి లలో పనిచేసే కార్మికులతో పాటు సిహెచ్పి లో కార్మికులకు వర్క్ షాప్, సివిల్ లలో అవుట్ డోర్ లో పనిచేసే కార్మికులకు, గనుల పైన ఎండలో పని చేసే ప్రతి ఒక కార్మికునికి మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాలని అన్నారు. ఆఫీసులలో ఎండకు కంప్యూటర్లు మొరాయించే పరిస్థితి ఉన్నందున ఏసీలు పెట్టడంపై యాజమాన్యం దృష్టి సారించాలన్నారు. గుర్తింపు సంఘం ఏరియాలో గత మూడు నెలలుగా పాల్గొన్న స్ట్రక్చర్ సమావేశాల్లో ఏ మేరకు సమస్యలను పరిష్కరించారో కార్మికులకు తెలియజేయాలని, చైర్మన్ స్థాయిలో జరిగిన సమావేశంలో కోల్ ఇండియాలో అమలవుతూ సింగరేణిలో అధికారులకు అమలవుతున్న అలవెన్సులపై ఐటి మాఫీ ఒప్పందాన్ని అమలు చేయించ లేకపోయారని వారు ఎన్నికల హామీగా ఇచ్చిన 20 లక్షల రుణాన్ని అమలు చేయించలేక పోయారని, కమిటీలు ఏర్పాటు చేయడానికి ఒప్పుకున్నారని చెబుతున్న నాయకులు ఎన్ని నెలల్లో పూర్తి చేస్తారో చెప్పలేక పోతున్నారన్నారు. కష్ట పడి పని చేసే వారిని కాకుండా నిరంతరం ఉచిత మస్టర్లు పడిపోయే వారిని గనులలోకి దించి చైర్మన్ మాటలను అమలు చేయాలని యాజమాన్యం ఈ విషయంలో ఎవరికీ మినహాయింపు ఇవ్వకూడదని, జూనియర్ అసిస్టెంట్ పరీక్ష తేదీని తెలియజేసి వెంటనే పరీక్ష నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు రామగిరి.రామస్వామి, వడ్లకొండ ఐలయ్య, ఆర్గనైజర్ ఆదర్శ్, శ్రీకాంత్, శ్రీధర్, లింగాల.రమేష్, సీనియర్ నాయకులు అలవాల సంజీవులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నాయకులు ఖబర్దార్...

వాంకిడి, మార్చ్ 16(ప్రజా జ్యోతి : కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని జగ దీష్ రెడ్డి చేసిన వ్యాకలపై నిరసన భాగంగా జాతీయ రహదారిపై వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్నూలే నారాయణ ఆధ్వర్యంలో జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఎస్సీలపై, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై చేసిన వాక్యాలను ఉపసమ రించకుంటే, దశల వారిగా ఉద్యమాలు చేపడతామని, ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మండల యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్, నియోజకవర్గ మాజీ ఉపాధ్యక్షులు జీవన్, యువ నాయ కులు ముండే దీపక్, తాజా మాజీ ఉపసర్పంచ్ సెల్ వర్కర్ పెంటూ, పట్టణ అధ్యక్షులు మండోకర్ అనిల్, ఓబీసీ సెల్ అధ్యక్షులు జాబోరే గణేష్, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి మెంగజీ,మాజీ ఎంపిటిసి ఉష, ఖమాన కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు తిరుపతి, కార్యకర్తలు సంతోష్, శ్రీనివాస్, కోలే పాత్రు, వాడై పండు, నాగశ, భీంరావ్, తదితరులు పాల్గొన్నారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం

అన్నిదాలకంటే-అన్నదానం గొప్పది

బెల్లంపల్లి, మార్చి 16(ప్రజాజ్యోతి) : మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం ఆదివారం రోజున కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ ప్రాంతంలో అమ్మ ఒడి ఎన్‌జిఒ అన్నదాత ప్రాజెక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ కర్రే రాజు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు భార్య జ్యోతి, కొడుకు వశిష్ఠ,పూర్తి సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు, బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 320వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిం దన్నారు. దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు కర్రే జ్యోతి, వశిష్ఠ, గొల్ల రాజేందర్, గొల్ల సాగర్, అచ్చ ప్రదీప్ అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, గన్నెవరం తిరుమల చారి, సిద్దమల్ల రఘు, బాలకృష్ణ, యం డి యుసుఫ్, చెందుపట్ల లింగమూర్తి, సల్లూరి రామకృష్ణ పాల్గొన్నారు.

మద్యం మత్తులో ఒకరు మృతి

ఇచ్చోడ రూరల్ మార్చి 16, (ప్రజా జ్యోతి) : ఇచ్చోడ మండల కేంద్రంలో ఆదివారం అతీగ మద్యం సే వించి ఒకరు మృతి చెందారు. ఇచ్చోడ మండల కేంద్రంలోని శివాజీ చౌక్ లో మధ్యాహ్నం 3 గంటల 10 నిమిషాల ప్రాంతం లో సయ్యద్ రావుఫ్ (38) ఇచ్చోడ గ్రామంలోని శివాజీ చౌక్ వద్దగల పాన్ షాప్, సిమెంటు స్తంభం మధ్యలో మద్యం మ త్తులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడని, మృతుని బామ్మర్ది ఆసిఫ్ ఇచ్చిన ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇచ్చోడ ఎస్ఐ ఏ తిరుపతి తెలిపారు.

ఆరంభంలోనే భానుడి భగ భగ...

- తల్లడిల్లుతున్న పశువులు,ప్రజలు...
- మార్చిలోనే 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రత..
- వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు తప్పనిసరి...

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 16 (ప్రజా జ్యోతి): ఎండాకాలం ఆరంభంలోనే భాస్కరుడు బెంబేలెత్తిస్తున్నాడు. బయటకొచ్చారా అంతే సంగ తులు మాడు పగిలిపోద్ది అంటూ డేంజర్ బెల్స్ మోగిస్తున్నాడు. ఉదయం తొమ్మిది గంటల నుంచే చుక్కలు చూపిస్తుండటంతో ప్రజలు,జంతువులు అల్లాడిపోతున్నాయి. తీవ్ర ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. సాయంత్రమైనా భూమి సెగలు, పొగలు కక్కుతూనే ఉంది. ఇప్పుడే ఈ రేంజ్‌లో ఎండలు ముదిరితే.. ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మే నెల రాకముందే రాష్ట్రం నిప్పుల గుండంగా మారుతోంది.రాష్ట్రంలో మార్చి నెలలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. రానున్న మూడు నాలుగు రోజులు మరింత ఉష్ణోగ్రతలు పెరిగి తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం పూట బయటకి వెళ్లవద్దని హెచ్చరిస్తున్నారు.

ఒకే దేశం ఒకే ఎలక్షన్‌పై అవగాహన సదస్సు...

మంచిర్యాల జిల్లా ప్రతి నిధి, మార్చి 16 (ప్రజా జ్యోతి) : ఒకే దేశం– ఒకే ఎలక్షన్‌పై ప్రజలకు అవగా హన కల్పించాలని భార తీయ జనతా పార్టీ పిలుపు మేరకు ప్రతి మండలంలో నియమించబడ్డ మండల కన్వీనర్, కో కన్వీనర్ల సమా వేశంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ తో కలిసి బీజేపీ మంచి ర్యాల మాజీ జిల్లా అధ్య క్షులు రఘునాథ్ వెరబెల్లి పాల్గొనడం జరిగింది. ఒకే దేశం – ఒకే ఎన్నిక వల్ల జరిగే ప్రయోజనాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విధానాలను ప్రతి బూత్ లో ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలను రఘునాథ్ వివరించడం జరిగింది. ఒకే దేశం– ఒకే ఎన్నిక పై ప్రజల్లో ఉన్న అపోహలను తొలిగించాలని ఓకే ఎన్నిక పై జరిగే లాభాలను బీజేపీ శ్రేణులకు దిశానిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి మాజీ సర్పంచ్ లక్ష్మణరావు

బాసర మార్చి 16 (ప్రజా జ్యోతి) : బాసర మండల కేంద్రంలో శారద నగర్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి స్థానిక మాజీ సర్పంచ్ లక్ష్మణరావు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. సాయంత్రం ఉపవాస దీక్ష విడిచే సమయంలో ముస్లిం సోదరులకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఉపవాస దీక్ష విడిచారు. వీరికి ప్రత్యేకంగా విందు ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి మాజీ సర్పంచ్ లక్ష్మణరావు చైర్మన్ వెంకటేష్ గౌడ్ నర్సూరి కార్తీక్ రావు రంజాన్ పండగలను సామర స్యంగా జరుపుకుని అందరు కలసి కట్టుగా ఉండి గ్రామ అభివృద్ధి కి పాటు పడాలని పిలుపునిచ్చిన మాజీ సర్పంచ్ లక్ష్మణ్ రావ్. కార్యక్రమంలో, మాజీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అలీ, మార్కెట్ కమిటీ సభ్యులు సుధాకర్ రావు, జ్ఞానీ పటేల్ మల్కన్న యాదవ్ నర్సింగరావు కృష్ణారావు మాజీ ఉప సర్పంచ్ ఖలీల్, కాంగ్రెస్ సీనియర్ లీడర్ పసియుద్దీన్ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

- అగ్రజ్ పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం
- పసి పిల్లాడి పుట్టినరోజు
- పండు ముసలి అవ్వ అయ్యలకు పండుగ అయ్యింది
- నిర్మల్ ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం
- అగ్రజ్‌కు ఆశీర్వాదాలు అందించిన వృద్ధులు

బోథ్, మార్చి 16(ప్రజా జ్యోతి) : సోనాల మండల కేంద్రానికి చెందిన ఇర్ల అభిలాష్ కుమారుడైన అగ్రజ్ పుట్టినరోజు వేడుకలను కుటుంబ సభ్యులు ఆదివారం నిర్మల్ లోని వృద్ధాశ్రమంలో వృద్ధుల సమక్షంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రయంలోని వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆశ్రయ నిర్వాకులు మాట్లాడుతూ పసి పిల్లాడి పుట్టినరోజు వేడుకలు పండు ముసలి అవ్వ అయ్యలకు పండుగల అయ్యిందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆడంబరాలకు పోకుండా మానవతా దృక్పథంతో ఇలాంటి అన్నదానం అనే ఆలోచన చాలా గొప్పదని తెలిపారు. ఈ క్రమంలోనే వృద్ధ ఆశ్రమంలోని అగ్రజ్ కు వృద్ధులు ఆశీర్వాదాలు అందించారు. అలాగే ఇలా ప్రతి ఒక్కరు దుబారా ఖర్చుకు పోకుండా నలుగురికి అన్నదానం చేయడం చాలా మంచి విషయమని గ్రామస్తులు అభినందించారు.

మద్యం తాగి వాహనాలు నడపకండి

– ఎస్సై వెంకటస్వామి

అలంపూర్, మార్చి 16(ప్రజా జ్యోతి) : మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల బారిన పడతారని ఎస్ఐ వెంకటస్వామి తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ పట్టణ పరిధిలోని ఆయా కూడళ్లలో ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన నలుగురిపై కేసు నమోదు చేశారు. జాగ్రత్తగా వాహనాలు నడిపి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని వాహనదారులకు సూచించారు. సిబ్బందితో కలిసి వాహనాలను పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఎస్సై తో పాటు ట్రైనింగ్ ఎస్సై తరుణ్ సాబిరెడ్డి, పోలీస్ కానిస్టేబుల్స్ ఆంజనేయులు, సురేష్ నాయక్, రహీం పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

ఎల్లారెడ్డి మార్చి 17 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మండల పరిధిలోని బాన్సువాడ ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై రాంలింగంబాయి వద్ద ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో ఆదివారం వాహనాల తనిఖీలు చేపట్టారు. ధృవపత్రాలు లేని వాహనాలకు ఫైన్ విధించారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించుకోవాలని సూచించారు. వాహనాలు నడుపుతూ మైనర్ లు పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో నల్లబ్యాడ్జీలతో కాంగ్రెస్ నాయకుల నిరసన

ఎల్లారెడ్డి, మార్చి 16(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, ఆదివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కురుమ సాయిబాబా అధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా మాట్లాడుతూ...అత్యున్నతమై న శాసనసభలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం అని, స్పీకర్ ను ఏకవచనంతో సంభోదించడం సరైంది కాదని అన్నారు. దీన్ని కప్పి పుచ్చడం కోసం గతంలో నీళ్లు, నిధులు, నియామకాల పేరిట గద్దెనెక్కిన టిఆర్ఎస్ నాయకులు దళితులకు మూడెకరాల భూమి, దళిత సీఎం చేస్తానన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులే, ఈరోజు దళితుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను క్షమాపణ కోరవలసిందిగా బిఆర్ఎస్ నాయకులు కెసిఆర్, హరీష్ రావు, కేటీఆర్ లకు సూచించారు. దళిత సామాజిక వర్గాలపై ఏకవచనాలతో అనుచిత వాక్యాలు చేయవద్దని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారి మాటల తీరును మార్చుకోకపోతే భవిష్యత్తులో ఆ పార్టీ ఉనికిని కోల్పోతుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటి వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నాగం శ్రీనివాస్, గణేష్ నాయక్ , బిట్ల సురేందర్, మాజీ జడ్పీటిసి లు షేక్ గయాజుద్దిన్, ఉషా గౌడ్, పప్పు వెంకటేశం, బొండ్ల సాయిలు, సుఖేందర్ రెడ్డి, కర్రెన్న రమేష్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మల దహనం

నాగిరెడ్డిపేట్, మార్చి 16(ప్రజాజ్యోతి): బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ,నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా అమర్యాదగా,అవమాన పరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ శ్రీనివాస్ రెడ్డి, క్రమశిక్షణ కమిటీ సభ్యులు రామచంద్ర రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్న జరిగిన అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారని అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఈ సభ ముందుకు కొనసాగద్దనే ఉద్దేశ్యంతో ఇట్లాంటి భాషను ఉపయోగిస్తున్నరన్నారు .అసెంబ్లీ సజావుగా కొనసాగితే గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అప్పులు బయట పడతాయానే భయంతో అసెంబ్లీలో గంధరగోళం సృష్టించి అసెంబ్లీ కొనసాగకుండా చేస్తున్నారు. అత్యుత్తమ పదవిలో ఉన్న దళిత స్పీకర్స్ పై అనుచిత వాక్యాలు చేసిన జగదీశ్వర్ రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం దళితుని ముఖ్యమంత్రి చేస్తానని మాట తప్పారని కాంగ్రెస్ ప్రభుత్వం స్పీకర్ చేస్తే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఓర్చుకో లేకపోతున్నారు. అనంతరం ర్యాలీగా తరలివెళ్లి నిరసన చేపట్టి బోధన్ –హైదరాబాద్ ప్రధాన రహదారి పై కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలు దహనం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మైనారిటీ అధ్యక్షులు ఇమామ్,ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్, మండల యూత్ అధ్యక్షులు శ్రీరామ్ గౌడ్, నాగిరెడ్డిపేట్ గ్రామ అధ్యక్షుడు సాయ గౌడ్,నాయకులు ఫారుక్ సాబ్,షాహీద్ పాషా, నర్సింహా రెడ్డి,సురేందర్ గౌడ్, జీవరత్నం, బాల్ రెడ్డి, మధు, ఆరిఫ్, వెంకయ్య,సంతోష్ కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ దంపతులకు పరామర్శ

రామారెడ్డి మార్చ్ 16 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండలం మోషముపూర్ గ్రామానికి చెందిన ఆర్టీసీ కార్మిక యూనియన్ నాయకుడు భూపెల్లి దత్తాద్రి,మాజీ ఎంపీటీసీ ఉమాదేవి మామయ్య భూంపల్లి శివయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు తో పాటు పలువురు బారాస నాయకులు ఆదివారం పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించి, ఓదార్చి ధైర్యం తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంబేద్కర్ సంఘం ఉప అధ్యక్షులు సంగి రాజలింగం బారాస నాయకులు లింబాద్రి నాయక్, ధర్మారావుపేట సురేష్, గొల్లపల్లి రెడ్డి మల్లేష్ మంగలి మురళి తదితరులు పాల్గొన్నారు.

నేరేడగం శ్రీ మఠం జాతర ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు

– సనాతన ధర్మం మళ్లీ పునరుద్ధరించాలంటే అది మఠాల వల్లే: మంత్రి జూపల్లి కృష్ణారావు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 16 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మాగనూర్ మండలం నేరడగం గ్రామంలోని శ్రీ సిద్ధలింగేశ్వర పశ్చిమాద్రి సంస్థాన విరక్త మఠంలో శ్రీ సిద్ధి లింగేశ్వర స్వాములు వారిని ఏక్సైజ్,పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దర్శించుకున్నారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో పాటు శ్రీ మఠంలో శ్రీ పశ్చిమాద్రి సంస్థాన విరక్తమఠం పీఠాధిపతి శ్రీ పంచమ్మ సిద్ధలింగ మహాస్వామి కలసి అనాధ శరణాలయం, గోశాలను ప్రారంభించారు. శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా శ్రీ పశ్చిమాద్రి విరక్త మఠంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని ఆధ్యాత్మిక సందేశాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన మానవ జీవన విధానం నిర్ణయించేందుకు హిందూ సంస్కృతిని కాపాడేందుకు ఇలాంటి మఠాల వల్లే సాధ్యమవుతుందని, తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటకతో పాటు ఇతరత రాష్ట్రాలలో భాషలు వేరు కావచ్చు కానీ ఆలోచనల విధానం, సంస్కృతి ఒక్కటే అన్నారు. సమాజంలో మన సంస్కృతి సాంప్రదాయాలు పూర్తిగా అడుగంటిపోతున్నాయని, మన ఆలోచన విధానం సనాతన ధర్మం మళ్లీ పునరుద్ధరించాలంటే అది మఠాల వల్ల స్వాముల వల్ల మఠాధిపతుల వల్ల సాధ్యమవుతుందని అందరూ గుర్తించుకొని మన ప్రాంతంలో ఉన్నటువంటి మఠాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వాలకు తో పాటు ఈ ప్రాంత ప్రజలు కూడా ఎంతో కృషి చేయాలని అన్నారు. ఇంతటి ప్రఖ్యాతిగాంచిన శ్రీ సిద్ధిలింగేశ్వర స్వామి పశ్చిమాద్రి సంస్థాన విరక్త మఠంలో భోజనశాల నిర్మాణం కోసం యాభై లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ పశ్చిమాద్రి సంస్థాన విరక్తమఠం పీఠాధిపతి శ్రీ పంచమ సిద్ధలింగ మహాస్వామి,మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి,గుర్మిట్కల్ ఎమ్మెల్యే శరణగౌడ్,బెంగళూరు డీఐజీ రవి డి.చెన్నవర్,అంబత్రేయ శక్తి పీఠాధిపతి ఆదిత్యపరాశ్రీ స్వామి,బావైక్యత మహాసంస్థాన మఠం శిరహట్టి శ్రీమన్ మహారాజా నిరంజన జగద్గురు ఫకిరదింగాలేశ్వర మహాస్వాములు మరియు వివిధ మఠాల పీఠాధిపతులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముడుమాల్ నిలువురాళ్లకు యునెస్కో ద్వారా తాత్కాలిక గుర్తింపు రావడం గొప్ప విజయం

– నిలువు రాళ్ళను సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

– నిలువురాళ్ల పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం

– యూనెస్కో శాశ్వత గుర్తింపు కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది: మంత్రి జూపల్లి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 16 (ప్రజా జ్యోతి): ముడుమల్ నిలువు రాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణమని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా కృష్ణా మండలం ముడుమల్ నిలువు రాళ్ల (మెన్హిర్స్) ను మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. నిలువు రాళ్లు, సప్తర్షి మండలంతో ఖగోళ పరిజ్ఞానాన్ని, కాలాలను, వాతావరణ మార్పులను ఆనాడే తెలుసుకునేవారని, కాలాలను గుర్తించడానికి ఆది మానవులు నిలువురాళ్లను ఓ క్రమంలో ఏర్పాటు చేసినట్లు చారిత్రక పరిశోధకులు, ఖగోళ శాస్త్రవేత్తలు మంత్రికి వివరించారు. ఎలాంటి సాంకేతికత లేని 4 వేల సంవత్సరాల క్రితమే రాళ్ల ద్వారా తెలుసుకోవడం అనేది ఆబ్బురపరిచేలా, అద్భుతంగా ఉందని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నిలువు రాళ్లకు యునెస్కో శాశ్వత గుర్తింపు లభిస్తే మాత్రం ప్రపంచస్థాయిలో ప్రత్యేక స్థానం వీటికి దక్కుతుందని, ప్రపంచ పటంలో ముడుమాల్ పేరు నిలుస్తుందన్నారు. అప్పుడు అంతర్జాతీయ స్థాయిలో వీటికి ప్రాధాన్యం ఉంటుందని, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడంతో పాటు ఉద్యోగ అవకాశాలు, మౌలిక వసతులు మెరుగవుతాయని, పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. నిలువురాళ్ల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని, పర్యాటక, చారిత్రక, పరిశోధన కేంద్రంగా తీర్చిదిద్దుతామని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కృషి, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్, తెలంగాణ హెరిటేజ్‌శాఖ, టిటా గ్లోబల్ ట్రస్ట్ సహకారం వల్లే నిలువు రాళ్ళకు ఈ గుర్తింపు లభించిందని వెల్లడించారు. ఈ ప్రాంత అభివృద్ధి, శాశ్వత గుర్తింపు కోసం తదుపరి కార్యాచరణ ప్రణాళిక, తదితర అంశాలపై త్వరలోనే ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. ఈ సైట్ లో భూములు కోల్పోయిన వారికి పరిహారం చెల్లిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ వేదకుమార్, ఖగోళ శాస్త్ర విభాగ ప్రొఫెసర్ రుక్మిణి, డోసియర్ ఆర్కిటెక్ట్ నిపుణుడు సూర్యనారాయణ,, హెరిటేజ్ విభాగ అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్ష్మి, రీసెర్చ్ స్కాలర్ డా. ప్రవీణ్, ఆర్డీఓ రాం చందర్ నాయక్, డిఎస్పీ నల్లపు లింగయ్య, టిటా గ్లోబల్ ట్రస్ట్ నిర్వాహకులు సందీప్ మక్తలా, తదితరులు పాల్గొన్నారు.

జోరుగా నిషేధిత గుట్కా వ్యాపారం

– అధికారుల కళ్ళు కప్పి తమ దందాను కొనసాగిస్తున్న గుట్కా వ్యాపారులు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 16 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంగా జోరుగా కొనసాగుతున్న గుట్కా వ్యాపారం.. ప్రభుత్వం అధికారంగా గుట్కాలను విక్రయించడం నిషేదించినప్పటికీ ప్రస్తుతం మార్కెట్‌లో విచ్చల విడిగా లభ్యం అవుతున్నాయి. సాధారణంగా నిషేదం ఉన్న వస్తువులకు మార్కెట్‌లో డిమాండ్ ఉంటుంది. దీనిని అదనుగా చేసుకున్న గుట్కా వ్యాపారులు తన దైన శైలిలో 'మూడు పువ్వులు ఆరు కాయలు' గా నడిపిస్తున్నారు. గుట్కా అక్రమ వ్యాపారం నారాయణపేటతో పాటు మఖ్తల్ మండల కేంద్రం కేరాఫ్ అడ్రస్‌గా మారింది. మొదట మండలానికే పరిమితమైన ఈ వ్యాపారం ప్రస్తుతం జిల్లా సరిహద్దులు దాటింది. నారాయణపేట జిల్లాతో పాటు మఖ్తల్ పట్టణం, జక్లేర్ పలు గ్రామాలలో గుట్కా వ్యాపారం జోరుగా సాగుతుంది. నారాయణపేట జిల్లాతో పాటు మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలో గుట్కా వ్యాపారంలో ఆరి తేరిన వ్యాపారులు తమదైన స్టైల్ లో అధికారుల కళ్ళు కప్పి జోరుగా గుట్కా వ్యాపారం కొనసాగిస్తున్నారు. వీరు మొదలు పెట్టిన గుట్కా అక్రమ దందా ప్రస్తుతం 'మూడు గుట్కాలు..ఆరు అంబార్ ప్యాకెట్లు'గా విరజిల్లుతుంది. నారాయణపేట జిల్లాతో పాటు మఖ్తల్ మండల కేంద్రంలో గుట్కా దందా వ్యాపారం కొనసాగిస్తున్న అక్రమార్కులు పక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రం నుండి పుట్కా ప్యాకెట్లను పెద్ద మొత్తంలో తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రంలో అధికారుల ఆదేశాలను తుంగలో తొక్కి నిషేధిత గుట్కా ప్యాకెట్లను విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. నారాయణపేట జిల్లాతో పాటు మఖ్తల్, జక్లేర్ గ్రామంలో పోలీసులు ఎప్పుడో ఒకసారి దాడులు నిర్వహించి కేసును నమోదు చేసినప్పటికీ కూడా ఎలాంటి భయం లేకుండా గుట్కా వ్యాపారులు దందాను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. గతంలో రాత్రి వేళల్లో కర్ణాటక రాష్ట్రం నుండి నిషేధిత గుట్కా ప్యాకెట్లను భారీ వాహనాలలో దిగుమతి చేసుకునే గుట్కా వ్యాపారులు, ప్రస్తుతం ఎలాంటి భయం లేకుండా పట్టపగలు షాపులకు గుట్కా ప్యాకెట్లను అమ్ముతున్నారు. అక్రమంగా కొనసాగించే గుట్కా వ్యాపారం పై పోలీసులు, అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆరోపిస్తున్నారు.

గ్రామాల అభివృద్ధ్యే ప్రభుత్వ ధ్యేయం

– అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు – ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్, మార్చ్ 16 ప్రజా జ్యోతి గ్రామాల అభివృద్ధ్యే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామం లో నూతనంగా నిర్మించే ఇందిరమ్మ ఇళ్లను, తెలకపల్లి మండల పరిధిలోని గట్టు నెల్లి కూదురు గ్రామం లో నూతనంగా మంజూరైన కొత్త బస్టాండ్,కల్వర్టు,డ్రైనేజీ, సీసీ రోడ్డు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసే పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అవుతాయని అన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయడంలో ఎల్లప్పుడూ ముందు ఉంటానని గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని మన ప్రజా ప్రభుత్వంలో గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ కుమార్, ఆయా గ్రామాలకు కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

శ్రీ హేమాచల నృసింహ స్వామిని దర్శించుకున్న ప్రముఖులు



మంగపేట మార్చి 16 ప్రజాజ్యోతి : రెండవ యాదగిరిగుట్టగా ప్రసిద్ధి చెందిన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి వారిని వరంగల్ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ కోర్టు జడ్జి నిర్మాల గీతాంబ దర్శించుకున్నారు. కాగా ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ స్థల పురాణాన్ని సవివరంగా వివరించి ఆలయ చరిత్రను తెలియజేశారు. అనంతరం ఆలయ మండపంలో స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానం జరిపి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించారు. దర్శనం అనంతరం స్వామి వారి ఆలయ సమీపంలోని చింతామణి జలధార సందర్శించి పవిత్ర చింతామణి జలాన్ని భక్తి భావంతో శిరస్సుపై చల్లుకొన్నారు. ఈ కార్యక్రమంలో మంగపేట ఎస్సై టివిఆర్ సూరి, రెవెన్యూ సిబ్బంది, ఆలయ కార్య నిర్వాహణాధికారి సత్యనారాయణ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

:::–

10, 010
వివాహ వేడుకలలో డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు

సంగెం,మార్చి16(ప్రజాజ్యోతి): మండలంలోని గొల్లపల్లి మొండ్రాయి గ్రామల బీజేపీ నాయకులు కడుదురి శ్రీనివాస్ కూతురు, గొల్లపల్లి గ్రామనికి చెందిన బిజెపి నాయకులు దాసరి కుమార్ వాళ్ళ మేనకోడలు వివాహానికి ఆదివారం రోజున బీజేపీ పరకాల నియోజకవర్గ కాంటెస్ట్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళిప్ర సాద్ రావు హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చంద్రమౌళి, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎం.డి రహమతుల్లా, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టి కుమార్ పెండ్లి రమేష్, స్వామి, కాసాని నవీన్, పరికి స్వామి, కర్నూరి మణికంఠ, దాసరి నరేష్, అవనగంటి సతీష్, లక్క శ్రీనివాస్, వీరస్వామి, వినయ్, కూస కరుణాకర్, ఆకుల అనిల్,కాగితాల నరసింహచారి,దోమల రవి,తదితరులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ తీసుకున్న నిర్ణయం సరైందే..

– స్పీకర్‌ని ఏలెత్తి చూపి ప్రశ్నించే అధికారం ఎవరికి లేదు..
– వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

పర్వతగిరి, మార్చి 16 (ప్రజాజ్యోతి) : పర్వతగిరి మండలం గోపనపల్లి గ్రామంలో శ్రీ దూడల మల్లికార్జున స్వామి వారి ఆలయ శిలా మూర్తుల ధ్వజస్తంభ మహా ప్రతిష్ట శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక మాజీ సర్పంచ్ నాంపల్లి అశోక్ ఇంట్లో తేనీటి విందు స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నిండు సభలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై, బిఆర్ఎస్ ప్రభుత్వ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ తీసుకున్న నిర్ణయం సరైందేనని అన్నారు. కేవలం దొరల అండ చూసుకొని, అహంకారంతో ఆయన అలా మాట్లాడారు. ఇది మీ సభ కాదు అందరిదీ అని వేలు పెట్టి చూపిస్తూ దళితుడు అనే ఉద్దేశంతో కించపరిచాడని, దీనిని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించవలసిన అవసరం ఉందని చెప్పారు. స్పీకర్ దళితుడైనందునే, ప్రతిపక్ష నాయకుడైన కెసిఆర్ జీర్ణించుకోలేక, ఆ కుర్చీకి విలువ ఇవ్వలేక అసెంబ్లీకి రాకుండా ఉంటున్నాడని చెప్పారు. అలాగే వారి ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులకు సమాధానం చెప్పలేక సామాన్య ప్రజల నుండి మభ్యపెట్టి దోసుకున్న సొమ్ముకు సమాధానం చెప్పలేక అసెంబ్లీకి రాకుండ ఉంటున్నాడని తెలిపారు. కెసిఆర్ కు వారి పార్టీ నాయకులకు దళితులంటే చిన్నచూపు ఉందని గతంలో కూడా కరీంనగర్ కి చెందిన మంత్రి కొప్పుల ఈశ్వర్ ని కూడా నిండు సభలో అవమానపరిచిన విషయాన్ని దళిత జాతి మర్చిపోదని గుర్తు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ అసెంబ్లీకి వచ్చి తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను కూడ అరెస్టు చేయించిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీకి ఉందని, మళ్లీ అధికారంలోకి వస్తానని టిఆర్ఎస్ నాయకులు పగటి కలలు కంటున్నారని అది ఎండమావే అవుతుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మాసాని సువర్ణ, ఉపాధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి, దేవస్థానం కమిటీ డైరెక్టర్లు బొట్ల వీరస్వామి, గోపనపల్లి మాజీ సర్పంచ్ నాంపల్లి విజయ అశోక్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు అండగా ఉంటా..!

• మృతిచెందిన కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

సంగెం, మార్చి 16 (ప్రజాజ్యోతి): మండలంలోని తిమ్మాపురం గ్రామనికి చెందిన మాజీ సర్పంచ్ కొల్కనూరి ఎల్లస్వామి తల్లి రామక్క కొద్దిరోజుల క్రితం మృతిచెందగా ఆదివారం రోజున పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రామక్క కుటుంబ సభ్యులను ఆదివారం రోజున వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కాట్రపల్లి గ్రామంలో: మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, చింతిరెడ్డి బుచ్చిరెడ్డి తల్లి శామలమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి పనులను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

• జాతీయ రహదారి పనుల జాప్యంపై మంత్రి ఆగ్రహం
• కాంగ్రెస్ పార్టీకి టీవీలు పేపర్లు లేవు
• ఇందిరమ్మ ఇళ్లు ప్రక్రియ త్వరలోనే ప్రారంభం

భీమదేవరపల్లి మార్చ్ 16 ప్రజా జ్యోతి : ముల్కనూరు గ్రామంలో కొనసాగుతున్న జాతీయ రహదారి పనులను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్. జాతీయ రహదారి పనుల జాప్యం కారణంగా అధికారులపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల అలసత్వం పనుల జాప్యం వల్ల జాతీయ రహదారి పనులు ఎక్కడికక్కడ వదిలేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముల్కనూరు గ్రామంలో జరిగే పనులు కల్వర్టు నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని గ్రామస్తులకు మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. జాతీయ రహదారి పనుల్లో భాగంగా ములకనూరు చౌరస్తా లో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్. త్వరలో ఎమ్మెల్సీ కోదండరాం ఇతర ముఖ్య నేతలు జేఏసి నేతలతో సమావేశం ఏర్పాటు చేసి జాతీయ రహదారి పనుల్లో అంబేద్కర్ విగ్రహానికి ఇబ్బందులు లేకుండా నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 10 సంవత్సరాల అధికారంలో ఉండి ప్రజలు తిరస్కరించిన ఇంకా అధికారంలో ఉన్నామనే భావన నుండి బయటకు వస్థలేరు..ప్రభుత్వానికి సలహా ఇవ్వండి, విమర్శించండి. మీరు ఉద్యమించాలని అనుకున్నపుడు ఇందిరా పార్క్ దగ్గర ధర్నా చౌక్ ఓపెన్ చేశా%ళి% ధర్నాలు చేయండి,కానీ అవన్నీ ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా ఉండాలి. పరిధి దాటి పోతున్నారు అది మంచిది కాదు అన్నారు. శాసన సభలో ప్రతిపక్షాలకు మాట్లాడడానికి కూడా అన్ని రకాలుగా అవకాశం ఇస్తున్నాం. ఎక్కడ అప్రజాస్వామికంగా వ్యవహరించడం లేదన్నారు. శాసన సభ సమావేశాల తరువాత మండలానికి మళ్లీ మరోసారి వస్తా అందరం కూర్చొని సమస్య పరిష్కారం చేస్తాం అన్నారు. జాతీయ రహదారి పనుల్లో ఎలాంటి సమస్యలు లేకుండా అనేక రివ్యూ లో చేశాం. మూలకనూరు చౌరస్తా లో జరుగుతున్న పనులపై జిల్లా కలెక్టర్, రోడ్ అథారిటీ అధికారులతో మాట్లాడను. పనులు వేగంగా జరుగుతున్నాయి.. పనులు పూర్తి చేసే బాధ్యత నాది అన్నారు. ఎంపీ బండి సంజయ్ సహకారంతో ఈ మండలానికి నవోదయ స్కూల్ ప్రాసెస్ నడుస్తుంది,పీవీ నరసింహారావు మెమోరియల్ పనులు నడుస్తున్నాయి కలెక్టర్ రివ్యూ చేశారు. మండలంలో ఎక్కడ తాగు నీటి సమస్య లేదు. అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. గ్రామాల్లో ఉన్న నేతలు ఏ సమస్య వచ్చిన సమాచారం ఇస్తున్నారు ధర్మసాగర్ పంప్ నడుస్తుంది రైతులకు ధర్మసాగర్ నీళ్లు ఇప్పిస్తాం అన్నారు. ఎవరికైనా రాజకీయంగా ప్రజాస్వామ్య బద్ధంగా పరస్పర విమర్శలు చేసుకునే హక్కు అందరికీ ఉంది. కానీ కొన్ని వీడియోలు కుటుంబ సభ్యులపై వ్యక్తిగతంగా ,అశ్లీలమైన భాషతో మాట్లాడుతున్నారు ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని శాసన సభ వేదికగా నిన్న పల్లా రాజేశ్వర రెడ్డి కి చెప్పడం జరిగింది. మేము జర్నలిస్టులకు వ్యతిరేకం కాదు, కాంగ్రెస్ పార్టీకి టీవీ లు పేపర్లు లేవు, జర్నలిస్టులు మంచికి మంచి, చెడుకు చెడు రాస్తారు అనే విశ్వాసం ఉంది అన్నారు. నియోజకవర్గాల అభివృద్ధి ,ప్రజా సమస్యలు పై ముందుకు పోతున్నాం. ఇందిరమ్మ ఇళ్లు ప్రక్రియ త్వరలోనే ప్రారంభం అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య నాయకులు అశోక్ ముఖర్జీ, ఉసకోయిల ప్రకాష్, కేతిరి లక్ష్మారెడ్డి, చంద్రశేఖర్ గుప్తా,కొలుగూరి రాజు, ఆదర్ రవీందర్, నరేందర్ గౌడ్, మాడుగుల ఎజ్రా, కన్నబోయిన కుమార్ స్వామి, శ్రీపతి సంపత్ కుమార్, వరుణ్, కిషోర్, శ్రావణ్, ఉమామహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఏడవ రోజుకు చేరిన నిరసన దీక్షలు

భీమదేవులపల్లి మార్చ్ 16 ప్రజా జ్యోతి : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అమలు తర్వాతే గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఉద్యోగా ఫలితాలు, నియాకాలు నిలుపుదల చెప్పట్టాలని డిమాండ్ తో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు భీమదేవరపల్లి మండల్ ముల్కనూర్ అంబెడ్కర్ కూడలి వద్ద నిరసన దీక్షలు చేపట్టి ఏడవ రోజుకు చేరాయి. మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుంటే సీఎం రేవంత్ రెడ్డి మాదిగలు రాజకీయంగా పతనం చేస్తారు అన్నారు. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రేణిగుంట్ల బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయకుండా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఇతర ఉద్యోగ నియామకాల పరీక్ష ఫలితాలు విడుదల చేస్తూ మాదిగల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని ఖండించారు. ఆగస్టు 1 నాడు అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీం కోర్టు వర్గీకరణ ఇచ్చిన తీర్పును ఒకవైపు స్వాగతిస్తునే, వర్గీకరణ చట్టం అమలు తర్వాతే ప్రభుత్వ ఉద్యోగాలు నియామకాలు చేపడుతామని, అలాగే అదే సమయంలో పాత నోటిఫికేషన్లకు ఆర్డినెన్సు తీసుకొచ్చి మాదిగలకు న్యాయం చేస్తామని చెప్పి, అదే సమయంలో డా. షమిం అక్తర్ ఆధ్వర్యంలో ఏక సభ్య కమిషన్ వేసి రిపోర్ట్ తెచ్చుకొని ఇంకా వర్గీకరణ చట్టాన్ని అమలు చెయ్యకుండా ప్రభుత్వ ఉద్యోగ ఫలితాలు విడుదల చెయ్యడమంటే ఈ రాష్ట్రంలో మాదిగలను లేకుండా చేసే కుట్రలు జరుగుతాయని తెలియచేయడం జరిగింది. మాదిగ ,మాదిగ ఉప కులాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాలలకు తొత్తుగా మారి షెడ్యూల్ కులాల వర్గీకరణ చేయడం లేదు కనుక మళ్లీ మాదిగ మాదిగ ఉపకులాలు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి మాదిగలకి ఇచ్చిన మాట నిలబెట్టుకోకుంటే మాదిగ మాదిగ ఉప కులాలు రాజకీయంగా నీ పతనం చేస్తారని హెచ్చరిస్తున్నాము అన్నారు. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్ల వెంకటస్వామి మాదిగ, రేణిగుంట్ల బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు కడారి ప్రభాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగిన్ల శ్రీకాంత్ మాదిగ ,నాగిన్ల కుమార్ ,నాగిన్ల రజినీకాంత్, తాళ్ల పెల్లి ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

దళిత ద్రోహులు కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి..

• శాసనసభా గౌరవాన్ని ధిక్కరించిన ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలి
• గీసుగొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్

సంగెం,గీసుగొండ,మార్చి16(ప్రజాజ్యోతి) : అగ్రకుల అహంకారంతో నోరు జారిన బిఆరెస్ పార్టీ ఎమ్మెల్యేలను వెంటనే సస్పెండ్ చేయాలని గీసుగొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రోజున మండలంలోని ఊకల్ క్రాస్ రోడ్డు వద్ద టీ.పీసీసీ డిసిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాను సారం నిరసన కార్యక్రమం నిర్వహిచడం జరిగింది. గత కొద్దిరోజుల క్రితం తెలంగాణ అసెంబ్లీ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ రావుని వ్యక్తిగతంగా దళితుడని కారణంతో ఏక వచనంతో సంబోధిస్తూ నువ్వు ఎంత అన్నటుగా అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి జగదీశ్వర్ రెడ్డి కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తుమ్మనపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ..ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలను అవమానపరుస్తూ అవహేళనలు చేస్తూ జగదీశ్వర్ రెడ్డి,కేటి ఆర్ అగ్రకుల ధోరణిని ప్రదర్శించి విషం చిమ్ముతున్నారని,రాష్ట్రంలో ప్రజా పాలన ఏర్పడిన తర్వాత తెలంగాణ శాసనసభాపతిగా కాం గ్రెస్ ప్రభుత్వం దళిత బిడ్డ గడ్డం ప్రసాద్ రావుని శాసనసభాపతిగా నియమించడం ఓర్చుకోలేని కెసిఆర్ అసెంబ్లీకి రావడమే మానేశా రని, శాసన సభా జరుగుతున్నటువంటి సమయంలో అగ్రకుల ధోరణితో అహంకార పూరితమైనటువంటి వ్యవహారాన్ని కనప రుస్తూ కేటీఆర్, కేటీఆర్ అనుచర దండుపాళ్యం బృందం జగదీశ్వర్ రెడ్డి తెలంగాణ శాసనసభాపతి ప్రసాదరావు ఒక దళితుడని, దళితుడు అధ్యక్ష అని సంబోధించాలా అన్నటుగా వ్యవరిస్తూ ప్రసాద్ రావుని నువ్వు మాకంటే ఎం గొప్ప కాదు అని ఉద్దేశ పూర్వకంగా వారిని ఏకవచనంతో మాట్లాడి సభ మర్యాదను సభ గౌరవాన్ని ధిక్కరిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం అనేది మంచి పద్ధతి కాదంటూ వారి యొక్క ప్రవర్తన సరిగా లేనందున జగదీశ్వర్ రెడ్డిని శాసనసభ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కెసిఆర్ పాలనలో దళితులను ముఖ్యమంత్రి చేస్తానని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని, దళితులకు దళిత బంధు రాష్ట్ర వ్యాప్తంగా ఇస్తామని అనేకసార్లు దళితులను మోసగిస్తూ ప్రజాపాలన ఏర్పడ్డాక కూడా వారి యొక్క అగ్రకుల అహంకారపూరిత మైనటువంటి మాటలను విడవకుండా తెలంగాణ దళిత జాతి పైన విషం జిమ్ముతున్నటు వంటి ఈ కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిలను వెంటనే శాసనసభ నుండి సస్పెండ్ చేయాలని గీసుకొండ కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్ప డడానికి పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టిన అప్పటి స్పీకర్ మీరా కుమారిని కూడా హైదరాబాద్ వచ్చి వారు నేరెళ్ల ఘటన పైనా కేసీఆర్ అపాయింట్మెంట్ కోరగా నిరాకరిస్తూ నేరెళ్లలో దళితులపైన జరిగినటువంటి ఘోరాలను విని చెలించిపోయిన మీరాకుమారి నేరెళ్ల కు వస్తే పోలీసులతో అడ్డుకొని నాడు మీరా కుమారిని కూడా అవమానించినటువంటి చరిత్ర కేసీఆర్,కేసీఆర్ కుటుంబానికి ఉందని దళితులపైన ఇంకెన్నాళ్లు ఇలాంటి అరాచ కాలు చేస్తారని వారిని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దళిత సోదరులందరూ గమనించాలని, కెసిఆర్ జగదీశ్వర్ రెడ్డిలు అగ్రకుల ధోరణితో వారి యొక్క ఆగడాలను ఇంకా ముందుకు తీసుకుపోతా ఉన్నారు. ఇది ఇలానే జరుగుతే రానున్న స్థానిక సంస్థలలో దళిత ఎస్సి,ఎస్టీ బీసీ మైనార్టీలందరూ ఏకమై స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి ఈ బీఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పాలని వారు కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పక్షపాతి దళిత, గిరిజన బడుగు, బలహీన వర్గాలకు బాసటగా నిలిచే పార్టీ ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు తెలియపరచారు. ఈ కార్యక్రమంలో ఎనమాముల మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల రుద్రప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి కొమరారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ సంతోష్ కుమార్, సుభాష్, నాగరాజు, ల్యాదలా సంపత్, వల్లెం సుధాకర్, దాసారపు సారయ్య, అంకేశ్వరపు రాజు, అనిల్, మోహన్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మేకల అనిల్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో నూతన ఎంపీటీసీ స్థానం ఏర్పాటు చేయాలి

నేతకాని రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి తాటిపల్లి రాజబాబు నేత

మహాముత్తారం,మార్చి 16. ప్రజాజ్యోతి : మండలంలోని కొత్త ముత్తారం పోలంపల్లి రెండు గ్రామాలను కలిపి నూతన ఎంపిటిసి స్థానాన్ని ఏర్పాటు చేయాలని నేతకాని రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి తాటిపల్లి రాజబాబు నేత అన్నారు. ఈ రెండు గ్రామాలలో దాదాపు 1500 పైచిలుకు ఓటు బ్యాంక్ ఉందని ఈ రెండు గ్రామాలకు కొన్ని దశాబ్దాలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి రాజకీయ అవకాశం రాలేదని తెలిపారు. రాజకీయం అంత స్థూపం చుట్టే కొలువు అయిందని అధిక జనాభా కల్గిన నేతకని వాడ గానీ, పొలంపల్లి వాసులకి గానీ ఇప్పటికి ఎలాంటి రాజకీయ అవకాశాలు రాలేదని తెలిపారు. నూతన ఎంపీటీసీ స్థానం ఏర్పాటు అయితే అధిక జనాభా, ఓటింగ్ ఉన్న నేతకాని, గిరిజన కులాలకి రాజకీయ అవకాశాలు వస్తాయని ఆశ భావం వ్యక్తం చేశారు. దీనివల్ల నూతన నాయకత్వ తయారు అయి ప్రభుత్వ పథకాలు ప్రజలకి అందుతాయని తెలిపారు. దీనికి గ్రామ ప్రజలు అందరూ సహకరించాలి కోరారు. ఈ రెండు గ్రామాల ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టకి తీసుకుపోయే నాధుడే లేదని వాపోయారు. సామాజిక న్యాయమే లక్ష్యంగా పనిచేస్తున్న మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవ తీసుకొని మాకు ఎంపీటీసీ స్థానం ఏర్పాటు చేసి న్యాయం చేయవలసిందిగా వేడుకున్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో మంత్రి శ్రీధర్ బాబు నేతకానీ సామాజిక వర్గానికి న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు.

బీజేపీనేతల ముందస్తు అరెస్ట్

తొర్రూరు, మార్చి 16 ప్రజా జ్యోతి : ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటన నేపథ్యంలో ఆదివారం తొర్రూరులో స్థానిక బీజేపీ నేతలను ముందస్తు అరెస్ట్ చేసి అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. బీజేపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్, మాజీ మండల అధ్యక్షుడు బొచ్చు సురేష్ ,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ తదితరులు అరెస్టు అయిన వారిలో ఉన్నారు. ఈసందర్భంగా బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె కుమార్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు–66 మోసాలతో మోసపూరితంగా అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కారు పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది అని తెలిపారు. అబద్దాలు,మాయమాటలతో మోసాలతో ఎంతో కాలం ప్రజలను మభ్యపెట్టి పాలన కొనసాగలేదు అని తెలిపారు. కేసిఆర్ తరహాలో రేవంత్ రెడ్డి సర్కారు నియంత్రృత్వ ధోరణిలో వ్యవహిరిస్తూ ప్రతిపక్షాలను అక్రమంగా అరెస్టు చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ ను ఖూనీ చేస్తున్నాడని కేసిఆర్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుంద న్నారు.

పేదింటి అడబిడ్డలకు వరం కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్..

• ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్

మరిపెడ, మార్చి 16 (ప్రజా జ్యోతి) : పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వరం లాంటివని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా.రాంచంద్రు నాయక్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారంఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి 52 చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్,మండల అధ్యక్షులు పెండ్లి రాఘవ వీరారెడ్డి, తహసిల్దార్ సైదులు, కేసముద్రం మార్కెట్ చైర్మన్ సుధాకర్, వైస్ చైర్మన్ ఐలమల్లు, శ్రీపాల్ రెడ్డి, మైనార్టీ నాయకులు అఫ్జల్, సయ్యద్ సర్వర్,యాకుబ్ పాషా,భాషిత్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం

• చెత్త సేకరణ వాహనాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డా.రాంచంద్రు నాయక్

మరిపెడ, మార్చి 16 (ప్రజా జ్యోతి) : వ్యర్థాల నిర్వహణ కోసం మోహరించిన చెత్త సేకరణ వాహనాలను ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.రాంచంద్రు నాయక్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం ప్రారంభోత్సవానికి గుర్తుగా డా.రాంచంద్రు నాయక్ ట్రాక్టర్ ను స్వయంగా నడిపారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కార్యాలయంలో ఐదు చెత్త సేకరణ వాహనాలను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరిపెడ మున్సిపల్ పట్టణ కేంద్రం పరిశుభ్రంగా ఉండాలంటే తడి చెత్త,పొడి చెత్త ను వేరు చేసి ఇంటికి ముందుకొచ్చే చెత్త సేకరణ వాహనాల్లో వేయాలని అప్పుడే మన పట్టణం పరిశుభ్రంగా ఉంటుందని, అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి, మండల పట్టణ అధ్యక్షుల

సూర్యాపేటలో నూతన లక్ష్మీ రాజేశ్వరి జ్యువెలర్స్ ప్రారంభం

నమ్మకానికి మరో చిరునామా

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 16(ప్రజాజ్యోతి): సూర్యాపేటలో కస్టమర్ల నమ్మకానికి మరో పేరుగా లక్ష్మీ రాజేశ్వరి జ్యువెలర్స్ నిలుస్తుందని దుకాణ యజమానులు గుడిపాటి నాగరాజు బిక్కు మల్ల రాఘవేందర్ లు తెలిపారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నల్లాల బావి సెంటర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన లక్ష్మి రాజేశ్వరి జ్యుయెలర్స్ షో రూమ్ లో

బంధుమిత్రులతో కలిసి లక్ష్మీ పూజలు చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా లక్ష్మి రాజేశ్వరి జ్యువెలర్స్ లో మజూరి,తరుగు లేకుండా నాణ్యమైన 91.6 బిఐఎస్ హాల్ మార్క్ బంగారు ఆభరణాలు లభిస్తాయని తెలిపారు.మధ్యతరగతి ప్రజలకు నాణ్యతగల బంగారు ఆభరణాలను మార్కెట్ ధరకు అమ్మకాలు చేస్తున్నామని తెలిపారు.మా వద్ద వెండి వస్తువులు,వెండి పూజా సామాన్లు నూతన వెరైటీలలో తయారు చేసినవి అమ్మబడునని తెలిపారు.మిత్రులు శ్రేయోభిలాషులు మా నూతన వ్యాపారాన్ని ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బిక్కుమల్ల అనిత, బిక్కుమల్ల పుష్పావతి, బిక్కుమల్ల అతిథి కృష్ణతిరునగరు శ్రీనివాసు,ఉమాదేవి, మచ్చా శంకర్,కవిత, గుడిపాటి శేషయ్య,నాగవల్లి,కృష్ణప్రసాద్,కక్కిరేణి చంద్రమోహన్,మాడుగుల నవీన్,బచ్చు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు వారి కోసం పోరాడిన మహాపురుషుడు

బాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు
నేడు అమరజీవి పొట్టి శ్రీరాములు 124 వ జయంతి
ఆ ధన్యజీవి స్ఫుతీకి నివాళి అర్పిస్తోంది వాసవి క్లబ్ సభ్యులు

మునగాల మార్చి 16 (ప్రజా జ్యోతి):- వాసవి క్లబ్ గ్రేటర్ మునగాల మరియు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ

అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఈరోజు స్థానిక మునగాల లో రచ్చబండ దగ్గర మరియు ఎం పి డ్ ఓ కార్యాలయం లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించడం జరిగింది .ఆమరణ నిరాహారదీక్ష వారి త్యాగం మరువు లేనిది, ఆర్యవైశ్య పెద్దలు అన్నారు ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ వాసవి క్లబ్ వైస్ ప్రెసిడెంట్ వంగవేటి వెంకట గురుమూర్తి , వాసవి క్లబ్ మండల అధ్యక్షులు అర్వపల్లి ప్రవీణ్ కుమార్, జోనల్ చైర్మన్ కాపర్తి మణికంఠ కుమార్ ఆర్యవైశ్య పెద్దలు పి వి డి ప్రసాద్ , గన్నవరపు వెంకన్న, మండల వాసవి క్లబ్ కార్యదర్శి బ్రాహ్మదేవర అఖిల్ , మండల వాసవి క్లబ్ ట్రెజరర్ కందిబండ సతీష్ గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు

మాజీ ఎమ్మెల్యే కిశోర్ ను సన్మానించిన తండావాసులు

తుంగతుర్తి, మార్చి 16, (ప్రజా జ్యోతి) తుంగతుర్తి మండలం సూర్యతండా గ్రామ ఆవాసం గుట్టకింది తండాకు రూ.ఒక కోటి 20 లక్షల వ్యయంతో మాజీ ఎమ్మెల్యే కిశోర్ సహకారంతో బీటి రోడ్డు నిర్మించినందుకు ఆదివారం ఘనంగా తండావాసులు శాలువాతో సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తమ తండాకు గత ప్రభుత్వంలో రోడ్డు లేకపోవడంతో బీటీ రోడ్డు నిర్మాణం మాజీ ఎమ్మెల్యే కిశోర్ సహకారంతో వేయించడం జరిగిందని వారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రామన్నగూడెం తండా మాజీ సర్పంచ్ గుగులోతు కాంతమ్మ రాములు కుమారుడు నవీన్..అఖిల వివాహ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, ఎస్ఏ రజాక్,రాములు గౌడ్, ఉనికి సాయిలు, గాజుల యాదగిరి, మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్,మాజీ ఎంపిటిసి ఆంగోత్ నరేష్, గోపగాని నరేష్ గౌడ్, గుగులోతు రవి నాయక్,నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

సాగులో ఉన్న పంట పొలాలన్నింటికీ పంటకోత వచ్చేవరకు సాగునీటిని అందిస్తాం

రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ మార్చి 16(ప్రజాజ్యోతి ప్రతినిధి): సుమారు వెయ్యి కోట్ల రూపాయల నిధులతో

ఏఎమ్ఆర్ పి ప్రధాన కాలువలు, డిస్ట్రిబ్యూటరీల లైనింగ్, మరమ్మతు పనులను చేపట్టనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం అయన ఎ ఎం ఆర్ పి ఆయకట్టు పరిధిలోకి వచ్చే కనగల్ మండల కేంద్రం సమీపం లోని మైల సముద్రం చెరువు వద్ద సాగునీటిని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ఈ సంవత్సరం అన్ని గ్రామాలకు సాగునీటిని ఇవ్వడం జరిగిందని ఏ ఎం ఆర్ పి కింద సుమారు 2 లక్షల 20,000 ఎకరాలకు గాను ఇప్పటివరకు రెండు లక్షల 15000 ఎకరాలకు సాగునీటిని ఇచ్చామని, అలాగే ప్రస్తుతం సాగులో ఉన్న పంట పొలాలన్నింటికీ పంటకోత వచ్చేవరకు సాగునీటిని అందిస్తామని, అందువల్ల రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రధాన కాలువ లైనింగ్ చేపట్టేందుకు 850 కోట్లు, మరో 350 కోట్లతో డిస్ట్రిబ్యూటరీల మరమ్మతుకు టెండర్లు పిలవనున్నమని ,లైనింగ్ కార్యక్రమం 6 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ సంవత్సరం డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ లో కంప చెట్లు తొలగించేందుకు తన సొంత నిధులతో 90 లక్షలు వేచ్చించి తొలగించడం జరిగిందని తెలిపారు. రైతులు కాలువలకు గండి కొట్టడం, మోటర్లు పెట్టడం వంటివి చేయవద్దని, ఆయకట్టు చివరి వరకు సాగునీటిని అందించేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని, అప్పుడే చివరి భూములకు సాగునీరు అందుతుందని అన్నారు. ఆయకట్టు చివరిలో ఉన్న భూములకు సాగునీటిని అందించడంతో పాటు, పైన ఉన్న భూములలో రైతులు సాగు చేసుకునేందుకు ప్రభుత్వం తరపున ఉపాధి హామీ పథకం కింద ఫామ్ పాండ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నామని వెల్లడించారు. ఇందుకు ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, ఫామ్ పాండ్ల నిర్మాణం వల్ల భూగర్భ జలాలు పెరిగి రైతుల బోర్లలో నీటి మట్టాలు పెరుగుతాయని అన్నారు. అలాగే వ్యక్తిగతంగా నీటి నిల్వ కట్టడాలతో పాటు, ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకునే ముందుకొచ్చే వారికి ఉపాధి హామీ పథకం కింద మంజూరు చేయడం జరుగుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన రైతులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మైల సముద్రం చెరువు ద్వారా గత సంవత్సరం ఒక ఎకరాకు సాగునీరు ఇవ్వలేదని, ఈ సంవత్సరం 80% సాగునీటితో నింపామని, తాగునీటితో పాటు, సాగునీటికి ఇప్పుడు ఇబ్బంది లేదని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మైల సముద్రం తూమును, నీటి సరఫరాను పరిశీలించారు. అనంతరం డి -25 కాలువను, 6 ఎల్ కాలువను పరిశీలించి అక్కడ రైతులతో ముఖాముఖి మాట్లాడి కాల్వ చివరి భూముల వరకు సాగునీరు అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు .ఎక్కడ పంటలు ఎండిపోవడం లేదని రైతుల ద్వారా నిర్ధారించుకున్నారు. ఈనెల 28 న సుమారు 74 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పునుగోడు, నర్సింగ్ బట్ల, కంచనపల్లి, బక్కసాయికుంట 4 కొత్త లిఫ్టులకు,అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయ అదనపు భవనాల నిర్మాణానికి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇరిగేషన్ ఇంజనీర్లు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, ఇరిగేషన్, వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ, తదితర అధికారులు ఉన్నారు.

ఈ వేసవి లో జిల్లాలో సాగు, తాగునీరూ, విద్యుత్ కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో అధికారులతో వ్యవసాయ, నీటిపారుదల, విద్యుత్తు తదితర అంశాలపై సమీక్ష

నల్గొండ మార్చి 16(ప్రజాజ్యోతి ప్రతినిధి): ఈ వేసవి లో నల్గొండ జిల్లాలో సాగు,

తాగునీరూ,విద్యుత్ కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లాలో సాగునీటి సౌకర్యం పెరగడం, ఇతర కారణాలవల్ల విద్యుత్ డిమాండ్ సైతం బాగా పెరిగిందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఈ వేసవిలో సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆదివారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో అధికారులతో వ్యవసాయ, నీటిపారుదల, విద్యుత్తు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ శాఖ సమీక్ష సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లాలో సుమారు లక్ష ఎకరాల ఆయకట్టు పెరిగిందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం ఎక్కువ వరి ధాన్యం ఐకెపి సెంటర్లకు వచ్చే అవకాశం ఉన్నందున ముదునుండే ఏర్పాట్లు చేసుకోవాలని, ధాన్యం కొనుగోలుకు అవసరమైన టార్పాలిన్లు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.

కాగా వ్యవసాయ శాఖకు 80 క్లస్టర్లు, ఏ ఈ పోస్టులు కావాలని జిల్లా వ్యవసాయ అధికారి సమావేశం దృష్టికి తీసుకురాగా, మంత్రి తక్షణమే స్పందించి సమావేశ మందిరం నుండే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో ఫోన్ లో మాట్లాడి క్లస్టర్లను మంజూరు చేయాలని కోరగా, అందుకు మంత్రి సమ్మతించారు. నెలలోపు ఈ క్లస్టర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి ప్రకటించారు. జిల్లాలో సనారకం ధాన్యాన్ని ప్రోత్సహించాలని, ప్రస్తుతం సాగులో ఉన్న పంటలతోపాటు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఇటు ఇరిగేషన్ అధికారులు, అటు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే సమయంలో విద్యుత్ కి ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, నల్గొండ పట్టణంతో పాటు, గ్రామాలలో ఎలాంటి కోతలు ఉండవద్దని, ఆయకట్టు చివరి భూముల వరకు సాగునీటిని అందించేందుకు జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషిని మంత్రి అభినందించారు. జిల్లాలో అధికారులు అందరూ రాత్రి, పగలు కష్టపడి పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకొస్తున్నారని, గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం దాన్యం సేకరణ బాగా చేశారని అదే విధంగా రబిలో సైతం చేయాలని చెప్పారు. వచ్చే నెల ఒకటి లేదా రెండు తేదీలలో 36 కోట్ల రూపాయలతో నిర్మించనున్న జిల్లా కలెక్టర్ కార్యాలయ అదనపు భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనతో పాటు, ,15 సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన, మాడుగుల పల్లి పోలీస్ స్టేషన్ భవన శంకుస్థాపన, అలాగే ఇతర ముఖ్యమైన కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నల్గొండ జిల్లా కేంద్రంలో కొత్త పోలీస్ క్వార్టర్ల నిర్మాణం మంజూరు రాబోతున్నదని, అలాగే డిఎస్పీ ఆఫీస్ మంజూరైన కారణంగా వాటికి శంకుస్థాపన చేస్తామని తెలిపారు. 520 కోట్ల రూపాయలతో మంజూరైన బైపాస్ రోడ్డు టెండర్లు పూర్తయ్యాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సమావేశం ప్రారంభమైన వెంటనే జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎమ్మార్పీ ,ఎస్ఎల్బీసీ హై లెవెల్ కెనాల్ ద్వారా అందిస్తున్న సాగునీరు, పంటల పరిస్థితి, తాగునీరు, విద్యుత్తు, తదితర అంశాలపై వివరాలను మంత్రికి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ట్రాన్స్కో ఎస్ ఈ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి శ్రవణ్, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

వరికోత కష్టాలు...

- -గ్రామాల్లో వేధిస్తున్న కూలీల కొరత -యంత్రాలకు పెరిగిన అద్దె
- -సతమతమౌతున్న అన్నదాతలు
- -గతంలో ఇతర రాష్ట్రాల నుంచి యంత్రాల రాక
- -వానాకాలం నుంచి తెలంగాణ రాష్ట్రం లో వేల సంఖ్యలో ట్రాక్ మిషిన్లు కోనుగోలు
- -హార్వెస్టర్ (ట్రాక్)యంత్రాలకు గంటకు రూ. 3వేల500 ధర

నిడమానూరు, మార్చి16(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో యాసంగి(రబీ)లో సాగుచేసిన వరి పంట కోతలు ముమ్మరమైయ్యాయి. కూలీల కొరత నెలకొనడంతోపాటు కూలీ ధరలు అధికంగా ఉండటంతో రైతులు వరి కోతలకు హార్వెస్టర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే, డిమాండ్ కారణంగా యజమానులు వాటి అద్దె ధరలను కూడా పెంచేశారు. ఓ వైపు పెట్టుబడులు పెరిగి నష్టపోతుండగా.. మరోవైపు

కోతల ధరలు పెరగడంతో తమ పరిస్థితి గోరుచుట్టు మీద రోకలిపోటులా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో యాసంగి సీజన్ లో సుమారు వేల ఎకరాల్లో వరి పంట సాగైయింది. వరి పంటలు గత పక్షం రోజుల నుంచి కోతలు మొదలైయ్యాయి. కూలీల కొరత, పెరిగిన కూలీల ధరల కారణంగా రైతులు ఎక్కువగా హార్వెస్టర్లతోనే పంట కోయిస్తున్నారు. గతంతో పోల్చితే హార్వెస్టర్ల యజమానులు వాటి అద్దె ధరలు పెంచేశారు. ప్రస్తుత సీజనులో వరి కోతకు గంటకు రూ.3 వేల నుంచి రూ.3,500 దాకా అద్దె వసూలు చేస్తున్నారు. గతేడాది యాసంగికాలంతో పోల్చితే గంటకు రూ.1000 - 1500 దాకా పెరిగిందని రైతులు వాపోతున్నారు. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో వరి కోతలు కోయడానికి కూలీలు దొరకడంలేదు. మరికొన్ని ప్రాంతాల్లో కోతలకు ఒక్కో కూలి రోజుకు రూ.500 నుంచి 800 వరకు అడుగుతున్నారు. మనుషులతో పంటను కోయిస్తే కూలీ ఖర్చు పెరగడంతోపాటు ఎక్కువ సమయం పట్టే అవకాశముండటంతో రైతులు హార్వెస్టర్లపైనే ఆధారపడుతున్నారు. డీజిల్ ధరలు, డ్రైవర్ల జీతాలు పెరగడంతో అద్దె పెంచకతప్పలేదని యంత్రాల యజమానులు చెబుతున్నారు.

-రాష్ట్రంలో 10వేలకు పైగానే హార్వెస్టర్లు..

కోతలు దాదాపు ఒకే సమయంలో మొదలై సుమారు 20-35 రోజుల వరకు కొనసాగుతాయి. రైతులు ఒక్కసారిగా కోతలు ప్రారంభిస్తుండటంతో డిమాండ్ పెరిగి యంత్రాల కొరత నెలకొంటుంది. దీంతో కొందరు ఆంధ్రప్రదేశ్,తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి హార్వెస్టర్లను తెప్పిస్తూ అధిక ధరలకు అద్దెకు ఇస్తున్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలోని నల్లగొండ జిల్లా మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని నిడమానూరు,త్రిపురారం, అనుముల, తిరుమలగిరి (సాగర్) ,పెద్దవూర ,గుర్రంపోడు,మాడ్గులపల్లి, మిర్యాలగూడ,వేములపల్లి, దామరచర్ల,అడవిదేవులపల్లి, మండలాలల్లో ప్రస్తుతం ప్రతిరోజూ 150 -200వరకు యంత్రాలతో వరి కోతలు సాగుతున్నాయి. వీటిలో 100-150మాత్రమే నల్లగొండ జిల్లాకు చెందినవి. మిగిలిన హార్వెస్టర్లు ఇతర రాష్ట్రాల నుంచి రప్పించినవి . ప్రస్తుతం రాష్ట్రంలో 10 వేలకు పైగా యంత్రాలు వరి పంటలు కోస్తున్నట్లు అంచనా వేశారు.

-'సేవా కేంద్రం'పై పట్టింపేదీ..

ఒక్కో హార్వెస్టరు ధర ధర రూ. 20 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఉంటుంది. వీటి కొనుగోలు

సాధారణ రైతులకు భారమే. దీన్ని దృష్టిలో ఉంచుకున్న కేంద్ర ప్రభుత్వం.. గ్రామాల్లో 'యంత్రాల సేవా కేంద్రం' ఏర్పాటు చేసి యంత్రాలను తక్కువ అద్దెకు ఇచ్చేలా చూడాలని అన్ని రాష్ట్రాలకు సూచించింది. గుజరాత్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఈ కేంద్రాలు ఏర్పాటవుతున్నా తెలంగాణలో మాత్రం వాటి గురించి రాష్ట్ర వ్యవసాయ శాఖ పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం యంత్రలక్ష్మి పథకాన్ని నిలిపేయడంతో రైతులకు రాయితీ యంత్రాలను ఇవ్వలేకపోతున్నామని వ్యవసాయ అధికారులు వ్యాఖ్యానించారు.

-ఒక ఎకరం కోతకు రూ.3వేల500..

నందికొండ లింగారెడ్డి, రైతు, నందికొండ వారిగూడెం గ్రామం, నల్లగొండ జిల్లా

ఆరు ఎకరాల్లో వరి సాగు చేశా. హార్వెస్టరుకు ఎకరాకు రూ.3000-3500వేలు చొప్పున అద్దె చెల్లించి పంట కోయించాను.పొలంలో బురద ఉంటే వాటి 4వీల్ యంత్రాల యజమానులు ఎకరానికి రూ.3వేల నుంచి రూ.3500 వేల వరకు పైగా వసూలు చేస్తున్నారు. గతేడాది ఎకరా కోతకు రూ.2800 ఉండగా ఈ ఏడు రూ.500 -1000వరకు అదనంగా పెంచారు. దీనికితోడు ధాన్యాన్ని ట్రాక్టరులో పొలం నుంచి ఇంటికి తరలించడానికి ఒక్కో ట్రిప్పునకు రూ.700 చొప్పున చెల్లించుస్తున్నాము.సాగు ఖర్చులు బాగా పెరిగినా ధాన్యం ధర మాత్రం పెంచడం లేదు. ప్రభుత్వం గిట్టుబాటు ధర పెంచి ఆదుకోవాలి.

ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం!

బాన్సువాడ, (ప్రజా జ్యోతి) ఆర్ సి మార్చి 16 అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు దహనం చేశారు. దళిత స్పీకర్ పై అనిచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్వర్ రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి మాట తప్పారని, కాంగ్రెస్ ప్రభుత్వం దళితున్ని స్పీకర్ ను చేస్తే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఓర్చుకోలేకపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్, మున్సిపల్ మాజీ చైర్మెన్ జంగం గంగాధర్, జిల్లా యువజన అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు కాలేక్. కృష్ణ రెడ్డి, నార్ల సురేష్ గుప్తా, ఎజాస్, వెంకన్న నందు, నార్ల రవీందర్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్ కాలువలో గల్లంతైన బాలుని మృతదేహం లభ్యం

(ప్రజా జ్యోతి) ఆర్ సి బాన్సువాడ, మార్చ్ 16 బాన్సువాడ మండలం జక్కల్ దాని తండా శివారులోని నిజాంసాగర్ ప్రధాన కాలువలో పడి శనివారం గల్లంతయిన బాలుని మృతదేహం లభ్యమైంది. హన్మాజిపేట్ పంచాయతీ పరిధిలోని సంగ్రామ్ తాండ కు చెందిన బోడ సిద్ధార్థ్ (16) స్నేహితుడు రాజు తో కలిసి సాగర్ కాల్వలో ప్రమాదవశాత్తు పడిపోయారు. ఉపాధి కూలీలు రాజుని కాపాడగా సిద్ధార్థను కాపాడలేకపోయారు. గజ ఈతగాళ్ల తో గాలించిన లభ్యం కాలేదు. గల్లంతైన ప్రాంతం నుంచి 100 మీటర్ల దూరంలో ఆదివారం ఉదయం మృతదేహం లభించింది.

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా!

(ప్రజా జ్యోతి) ఆర్ సి వర్ని మార్చ్ 16. నిజాంబాద్ జిల్లా వర్ని మండలం సత్యనారాయణపురంలో రూ. 70 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మంజూరైన సిసి రోడ్ల నిర్మాణం నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో గోపాల్, రాజిరెడ్డి, సాయిబాబా, కృష్ణ, కరీం, రంజానాయక్ పాల్గొన్నారు.

జగదీశ్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు కేటీఆర్‌ల దిష్టిబొమ్మల దహనం

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 16. మాజీ మంత్రివర్యులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు కామారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రలలో జగదీశ్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కేటీఆర్ ల దిష్టిబొమ్మల దగ్ధం చేయడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బి ఆర్ఎస్ ఎంఎల్ఏ జగదీశ్ రెడ్డి, ఆయనకు మద్దతు తెలుపుతున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కేటీఆర్ ల శాసనసభ్యత్వాన్ని రద్దుచేసి చట్ట పరంగా వారిపై చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ విగ్రహం దగ్గర ధర్నా, అనంతరం వారి ఇరువురు దిష్టిబొమ్మలను దహనం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కామారెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగుల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనే శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులు పుట్నాల శ్రీనివాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు షేరు అంజద్, ప్రసాద్, రవి, పంపరి శ్రీనివాస్, కళ్ల గణేష్, జొన్నల నర్సింలు, మహేష్, నాయకులు సబ్బని శంకర్, లక్కపత్ని గంగాధర్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్లను సన్మానించిన సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ సభ్యులు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 16. సహ చట్ట మహిళ కార్యకర్త షబానా బేగం కామారెడ్డి జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్గ గా నియామకం కావడంతో ఆమెను ఆదివారం సమాచార హక్కు చట్టపరచిన కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. కామారెడ్డి జిల్లాలో సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీలో మహిళా అధ్యక్షురాలుగా ఉంటూ న్యాయవాదిగా ఉన్నటువంటి షబానా బేగం ను తెలంగాణ ప్రభుత్వం కామారెడ్డి జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఏజీపీగా నియమించినది. గత కొంతకాలంగా సమాచార హక్కు చట్టం 2005 పైన అనేక అవగాహన కార్యక్రమం నిర్వహించి సామాజిక కార్యకర్తగా ఎదిగిన షబానా బేగం ను సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ సభ్యులు రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించరు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, జిల్లా అధ్యక్షులు శివపూజ లింబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వి భాస్కర్, జిల్లా మహిళా కార్యదర్శి సట్ల జమున,కార్యదర్శి అస్మ నాగిన్, కామారెడ్డి పట్టణ కార్యదర్శి జే శ్రీనివాస్,అన్వర్ గౌరీ తదితరులు పాల్గొన్నారు.

సంపత్ను పోలీస్ కస్టడీలోకి తీసుకున్న సమయంలో ఎవరికి సమాచారం ఎందుకు ఇవ్వలేదు

– బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్ల సాయి కృష్ణ



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 16 సంపత్ ను పోలీస్ కస్టడీలోకి తీసుకుంటున్న సమయంలో కుటుంబ సభ్యులకు గానీ, ఆయన న్యాయవాదిగాని పోలిసులు సమాచారం ఎందుకు ఇవ్వలేదని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్ల సాయి కృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సినిమా నటుడికి, రాజకీయ నాయకులకు ఒక న్యాయం, రాజకీయ, ఆర్థిక సామాజిక పలుకుబడి లేని సాదారణ బిసి (ఎ) వడ్డెర కులానికి చెందిన యువకుడు అలకుంట సంపత్ కు ఒక న్యాయమా అని ఆవేదన వ్యక్తం చేశారు. సంపత్ కుటుంబ సభ్యులకు న్యాయం జరిగే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనాలకు సిద్ధమవుతామని సందర్భంగా ఆయన పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం గ్రామానికి చెందిన అలకుంట సంపత్ మృతికి కారణం అయినా నిజామాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులపై హత్యా నేరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలన్నారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం గ్రామానికి చెందిన అలకుంట సంపత్ గల్ఫ్ దేశాలకు మ్యాన్ పవర్ సప్లై లైసెన్స్ తో కొంత మంది వ్యక్తులను గల్ఫ్ దేశాలకు పంపారని వారికి గల్ఫ్ లో సరైన ఉపాధి అవకాశాలు కల్పించలేదని సంపత్ పై నిజామాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులకు పిర్యాదు చేస్తే సంపత్ ను అరెస్టు చేసి రిమాండ్ చేసిన పోలీసులు, మళ్లీ కోర్టు ద్వారా కస్టడీకి తిసుకోని తీవ్రంగా మానసికంగా, భౌతికంగా హింసించడం వల్లే సంపత్ మృతి చెందారని బంధువులు చెస్తున్న ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత పోలీస్ అధికారులను సస్పెండ్ చేసి, వారిపై హత్య నేరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. చట్టాన్ని ధిక్కరించిన నిజామాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులపై హత్య నేరం కింద కేసు నమోదు చేసి, సంపత్ కుటుంబ సభ్యులకు యాభై లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.

పంట ఎండే.. గుండె మండే..!

– పాతాళానికి జలం
– కష్టపడి సాగుచేసిన వరి పంట కండ ముందే మేతకు
– పనిచేయని బోరు మోటర్లు
– ఆందోళనలో అన్నదాతలు

ఎల్లారెడ్డి మార్చి 17 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మండలంలోని అనేక గ్రామాలలో రైతులు సాగు చేసిన వరి పంటలు సరైన నీరు అందకపోవడంతో కళ్ళముందే వరి పంటలు ఎండిపోవడంతో రైతుల గుండె ఎండిపోయినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకు ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో భూగర్భ జలాలు అడుగంటయి. వరిపై ఆశలు పెట్టుకున్న రైతుల ఆశలు ఆవిరి అయిపోతుంది. కళ్ళముందే ఇన్నాళ్లు కాపాడుకున్న పంటను ఎండబెట్టుకోవాల్సిన పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రైతులకు కన్నీరే మిగులుతున్నది. 'ఏ ఊళ్లో చూసినా ఎండని చేను లేదు.. ఏడ్వని రైతు లేదు' అన్నచందంగా పరిస్థితి తయారైంది. యాసంగిలో ప్రధానంగా సాగు చేస్తున్న పచ్చటి పంట పొలాలు నీరు అందక ఎండిపోతున్నాయి. ఎన్నో ఆశలతో పెట్టుబడి పెట్టి పొలం కేజీవిలు కొట్టి వరి నాటు పెట్టి ఎరువులు చల్లి పంటలు సాగు చేస్తే పొట్టకు వచ్చే దశలో నీరు అందక పంటలు కళ్ళముందే ఎండిపోతుంటే రైతన్నల గుండెలు తరుక్కుపోతున్నాయి. ఎల్లారెడ్డి మండలంలోని ప్రధాన జీవనధారాలు ఉన్న పలుచెరులకు ఆశపడి వరి పంటలు సాగు చేస్తే బోర్లకు నీళ్లు అందకపోవడంతో పంట చేతికి వచ్చే క్రమంలో పంటలకు నీరు అందక భూగర్భ జలాలు అడుగంటడంతో పంటలు ఎండిపోయి దీనికి చేసేది ఏమీ లేక రైతులు తమ పంట పొలాలను పశువులకు మేతగా అందిస్తున్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం!

– పన్నులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించండి!

(ప్రజా జ్యోతి) బాన్సువాడ, ఆర్ సి మార్చి 16. ఈ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఇంటి పన్ను, వృత్తి, వ్యాపార లైసెన్స్ లు, నల్లా బిల్లులు వెంటనే చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు ఒక ప్రకటనలో కోరారు. మున్సిపల్ చట్టం 2019 ప్రకారం పన్నులు చెల్లించని వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వారికి 25 శాతం సబ్సిడీ ఉన్నందున ఈనెల 31లోగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జిపి కార్యదర్శి ఫోర్జరీ కేసులో నలుగురు రిమాండ్

– ఎస్సై స్రవంతి

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి(దోమకొండ) మార్చి 16. దోమకొండ గ్రామపంచాయతీ కార్యదర్శి యొక్క సంతకాలను ఫోర్జరీ చేసిన కేసు విషయంలో తేదీ 15. 03 2025 నాడు దోమకొండ ఎస్సై స్రవంతి కేసు దర్యాప్తులో భాగంగా దోమకొండకు చెందిన చింతల రవీందర్ ని మొదటి నేరస్తుడిగా గుర్తించి అతను గ్రామపంచాయతీ యొక్క నకిలీ రసీదు బుక్కులను కలిగి ఉన్నందున వాటిని సీజ్ చేశారు అనంతరం రెండవ నేరస్తుడిగా దోమకొండకు చెందిన మన్నే శ్యామ్ రెడ్డిని పట్టుకొని అతని నుండి దోమకొండ గ్రామపంచాయతీ కార్యదర్శి యొక్క నకిలీ స్టాంపు మరియు రౌండ్ సిలు లను స్వాధీనం చేసుకొని అనంతరం మంగళపల్లి శ్రావణ్ ని మూడవ నేరస్తుడిగా గుర్తించి అతను తన పెద్దమ్మ మంగళపల్లి రాజమణి యొక్క బంగారాన్ని పంచాయతీ కార్యదర్శి యొక్క నకిలీ స్టాంపులను ఉపయోగించి పంచాయతీ కార్యదర్శి యొక్క సంతకాన్ని ఫోర్జరీ చేసి ఆమెకు తెలియకుండా మణపురం గోల్డ్ కామారెడ్డి నుంచి విడిపించుకున్నందున అతని ని మూడో నెరస్తుడిగా గుర్తించినారు. అనంతరం కామారెడ్డికి చెందిన దొంతుల కృష్ణ అనే వ్యక్తి నడిపే శ్రీ కృష్ణ రబ్బర్ స్టాంప్ షాప్ నందు వీరు నకిలీ స్టాంపులను తయారు తయారు చేసి ఇచ్చినందున అతన్ని కూడా నాలుగో నేరస్తుడిగా గుర్తించడం జరిగింది పై అందరూ దోమకొండ గ్రామపంచాయతీ యొక్క నకిలీ రసీదు బుక్కులను మరియు పంచాయతీ కార్యదర్శి యొక్క సంతకాలను ఫోర్జరీ చేసి ఎవరైతే కోర్టు కేసులలో మరియు పోలీస్ కేసులలో జామిని పత్రాల కోసం షూరిటీస్ కోసం తిరుగుతున్నారో వారిని గుర్తించి అదునుగా భావించి వారికి షూరిటీలు తయారు చేసి ఇస్తామని చెప్పి వారి నుంచి అధిక డబ్బులు వసూలు చేసి ఈ నకిలీ రసీదు బుక్కులను నకిలీ స్టాంపులను ఉపయోగించి మరియు పంచాయతీ కార్యదర్శి యొక్క సంతకాలను ఫోర్జరీ చేసి వారికి నకిలీ షూరిటీలను తయారు చేసి మోసం చేస్తూ పట్టుబడడంతో పై నలుగురిని తేదీ 15 3 2025 నాడు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

బడ్జెట్లో బీడీ కార్మికులకు 4016, రూల జీవన భృతి క్తె తగిన బడ్జెట్ కేటాయించాలి

– తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్టీయూ, రాష్ట్ర అధ్యక్షులు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 16. ఈ నెల. 19,న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో బీడీ కార్మికులకు 4016,రూ,ల జీవన భృతి క్తె తగిన బడ్జెట్ కేటాయించాలనీ తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ కార్మికులకు,ప్యాకర్లకు,బట్టి చటన్, తదితరులకు గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఈ నేల 19,న జరిగే అసెంబ్లీ సమావేశంలో తగినంత బడ్జెట్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. గత బిఆర్ యస్ ప్రభుత్వం బీడీ కార్మికులకు విధించిన 2014, సం, కటాఫ్ తేదీని తొలగించి,ఎలాంటి షరతులు లేకుండా 4016,రూ,ల జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రములోని బీడీ కార్మికుల ఓట్లు తో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచిన బీడీ కార్మికులకు ఇచ్చిన హామీ నేటికి అమలు చేయలేదనీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని గత అనేక నేలలనుండి, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కు స్థనిక ఎయం ఎల్ ఎ, మొద్దు నిద్ర లో ఉన్నారన్నారు, బీడీ కార్మికులు ఓట్లు తో అధికారి కణంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభ్ుత్వం, బిజెపి యం,ఎల్ ఎ, అసెంబ్లీ లో బీడీ కార్మికుల జీవన భృతి విషయంలో మాట్లాడ కా పోవడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికీ కైన ప్రభుత్వం మొద్దు నిద్ర విడనాడి, బీడీ పరిశ్రమ లో పని చేయు కార్మికులందరికి,ఎలాంటి షరతులు లేకుండా 4016,రూ, ల జీవన భృతి ఇవ్వాలని,2014,సంవత్సరం కటాఫ్ తేదీని తొలగించి, పరిశ్రమ లో పనిచేయు అందరికీ జీవన భృతి ఇవ్వాలని లేనిచో రానున్న స్థనిక ఎన్నికలలో వీరికి తగిన బుద్ధి చెప్పాలని కార్మికుల కు పిలుపు నిచ్చారు. బీడీ కార్మికులకు నేలకు 26,రోజు లు పని ల చేతి నిండా పని లేదు, నేలలో 10,రోజులు కూడా పని ఉండడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమ పై లేనిపోని ఆంక్షలు విధించిందనీ, దిని పలింతగా బీడీ కార్మికులకు ఉన్న ఉపాది లేక వారి కుటుంబాలు అర్థ అకాలీ తో జీవిస్తున్నారన్నారు. అందుకని బీడీ కార్మికుల పోరాటం తీవ్రం కాకముందే అందరికీ 4016,రూ,జీవన భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. మార్చు 19, న జరిగే బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలలో బీడీ కార్మికులకు ఎలాంటి షరతు లేకుండా 4016,రూ,ల జీవన భృతి క్తె తగిన బడ్జెట్ కెటాంచాలి,బీడీ కార్మికులకు 2014,పిబ్రవరి కటాఫ్ తేదీని తొలగించి, ఎలాంటి షరతులు లేకుండా ప్రతి ఒక్కరికీ 4016,రూ,ల,జీవన భృతి ఇవ్వాలని, లేనిచో గ్రామంలో మండలం లో యం,ఎల్,ఎ,ను అధికార పార్టీ నాయకులను తిరుగానివ్వం అని,యం ఎల్,ఎ,ల ఇంటి ని ముఖ్య మంత్రి ప్రగతి భవనం ముట్టడి చేయడానికి క్తె బీడీ కార్మికులు సిద్దంగా ఉండాలన్నారు.

మాజీ తాజా మున్సిపల్ చైర్పర్సన్‌ను సన్మానించిన రాజీవ్ నగర్ డబుల్ బెడ్ రూమ్ కమిటీ మెంబర్స్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 16. కామారెడ్డి పట్టణంలోని రాజీవ్ నగర్ డబుల్ బెడ్ రూమ్ పట్టాలు ఇచ్చేందుకు కృషి చేసిన మాజీ తాజా మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ ను అభినందించారు. కొన్నేళ్లుగా డబుల్ బెడ్రూంలో ఉంటున్న లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేయగా ఆ విషయాన్ని గడ్డం ఇందుప్రియ దృష్టికి రాగానే ఆ విషయాన్ని జిల్లా కలెక్టర్, ఇంచార్జ్ మంత్రివర్యులు, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ సహకారంతో, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు పట్టాలు ఇప్పించేందుకు, కృషి చేశారు, అధికారులతో చర్చలు జరిపి. 300 మంది లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వడంతో డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు మాజీ తాజా చైర్ పర్సన్ ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి. ని అభినందించి సన్మానం చేశారు, అలాగే రాజీవ్ నగర్ కాలనీ లో స్పెషల్ డ్రైవ్ నీటి సమస్య. డ్రైనేజ్ సమస్య. విద్యుత్ సమస్య. తీర్చడం పట్ల కాలనీవాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో. డబుల్ బెడ్ రూమ్ అధ్యక్షులు. డి. రాజు ఉపాధ్యక్షులు. శానవాస్ ఖన్. మహిళ కమిటీ మెంబర్స్. పాల్గొన్నారు.

వెల్లుట్లపేట గ్రామంలో సీసీరోడ్డు పనులు ప్రారంభం

ఎల్లారెడ్డి మార్చి 17 (ప్రజా జ్యోతి) జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన ఐదు లక్షల సీసీ రోడ్డు పనులను ఆదివారం ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్లపేట గ్రామంలో గ్రామస్తులు కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సిసి రోడ్డు మంజూరు చేసిందని తెలిపారు. పనులు సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని వారు కాంట్రాక్టులకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో, గణపతి, సాయిలు , రాజా గౌడ్ , అంజయ్య, రాజు, మల్లేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దత్తగిరి వేదాలకు నిలయం

– ప్రభుత్వ సలహాదారు కేశవరావు – భక్తిశ్రద్ధలతో లక్ష జప యజ్ఞం
– వైభవంగా ఆది దంపతుల కళ్యాణం – వేదమంత్రాలతో ప్రతిధ్వనించిన ఆశ్రమం

జహీరాబాద్, మార్చ్ 16(ప్రజా జ్యోతి న్యూస్) ఝరాసంగం జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా బర్దిపూర్ దత్తగిరి క్షేత్రం ప్రకృతికి, వేదాలకు నిలయమని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్

బాసిల్లుతున్న ఝరాసంగం మండలంలోని కే. కేశవరావు అన్నారు. దత్తగిరి మహా రాజ్ 46వ వార్షిక అమర తిథి వేడుకలకు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు (పబ్లిక్ అఫైర్స్) డాక్టర్, కే. కేశవరావు

ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారికి ఆశ్రమ రాజగోపురం వద్ద వేద పాఠశాల విద్యార్థులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పీఠాధి పతులు 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహరాజ్, మహా మండలేశ్వర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మహా మృత్యుంజయ లక్ష జప యజ్ఞంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు వైదిక మంత్రాలతో శాస్త్రోక్తంగా హోమాన్ని అర్చకులు ఉ దయం 9:45 నిం,లకు యజ్ఞ వాటికలో వేదోక్తంగా క్రతువును ప్రారంభించారు. మహాయాగం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. గురుపూజతో ప్రారంభమై గణపతి పూజ, గోపూజ పుణ్యాహవచనం, రుత్విక్ వరణం, మంటపారాధన, ఆవాహిత దేవపూజ, యంత్రపూజ, అనంతరం మధ్యాహ్నం 1:22 నిమిషాలకు వేద మంత్రాలతో పూర్ణాహుతి నిర్వహించారు. వేడుకలను తిలకించేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. సాయంత్రం శివపార్వతుల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం గుప్తా, విశ్వమానవ ధర్మ ప్రచార సంఘం నాయకులు, శేరి నర్సింగరావు, రాజు పాటిల్, జిల్లా శివశక్తి అధ్యక్షుడు శ్యామ్ రావు పాటిల్, గ్రామస్తుల పూర్తిస్థాయి ఏర్పాటు చేశారు.

భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

చిన్నకోడూర్ ,మార్చి 16(ప్రజా జ్యోతి): భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని .భవన నిర్మాణ కార్మిక సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోతరాజు రమేష్ అన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యారేజ్ , డెలివరీ, ఇల్లు లేని నిరుపేద కార్మికులకు డబుల్ బెడ్ రూమ్, పెన్షన్ , ప్రమాద బీమా పది లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని .కార్మిక పక్షాన డిమాండ్ చేస్తున్న మన్నారు.

వధూవరులను ఆశీర్వాదించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

తొగుట మార్చ్ 16 (ప్రజా జ్యోతి): మండలంలోని వెంకట్రావుపేట కు చెందిన ఈదుగాళ్ల లక్ష్మి శంకర్ ల కుమారుడు శివకుమార్ మనీష ల పెళ్లి కొండపాక లో జరిగింది ఈ వివాహానికి దుబ్బాక ఎమ్మెల్యే

కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వాదించారు. ఆశీర్వాదించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు ఈదుగాళ్ల పర్శరాములు, పులిగారి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

స్నేహితుల దాత్రృత్వం

- మిత్రురాలి కుటుంబానికి 25వేల ఆర్థిక సహాయం అందజేత

కొండపాక ప్రజాజ్యోతి: మిత్రత్వం కేవలం మాటల్లోనే కాదు, కార్యాచరణలోనూ ఉండాలని చాటిచెప్పిన సంఘటన ఇది. ఐదేళ్ల క్రితం భర్తను కోల్పోయిన ఓ మిత్రురాలి కుటుంబానికి ఆమె స్నేహితులు 25 వేల రూపాయల ఆర్థిక సహాయం, క్వింటాల్ బియ్యం అందజేశారు. వివరాల్లోకి వెళితే.. కొండపాక మండలంలోని సిరిసినగండ్ల గ్రామానికి చెందిన మిట్టపల్లి లలిత భర్త ఐదేళ్ల క్రితం గుండెపోటుతో మరణించారు. లలిత తన కొడుకుతో కలిసి అద్దె ఇంట్లో ఉంటూ

కూలీ పనులు చేస్తోంది. తనకు నా అనేవాళ్ళు ఎవరూ లేరు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యమూ బాగుండడం లేదు. విషయం తెలుసుకున్న ఆమె స్నేహితులు లలితకు ఆర్థిక సాయం చేయాలని అనుకున్నారు. అనుకున్నదే తడవుగా లలిత కుటుంబ పరిస్థితిని వారి 2008–09 పదో తరగతి వాట్సాప్ గ్రూప్ లో పోస్టు చేశారు. మిత్రులందరు కలిసి జమ చేసిన రూ.25 వేలు, క్వింటాల్ బియ్యాన్ని ఆదివారం లలితకు అందించారు. ప్రభుత్వం లలిత కుటుంబాన్ని ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లలిత స్నేహితులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన కుటుంబ పరిస్థితి బాగాలేదని, ప్రభుత్వం స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, కుటుంబ పోషణకు ఉపాధి చూపాలని కోరారు. స్నేహితుల మధ్య నిస్వార్థంగా కలిగే ప్రేమ, మానవీయత సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని స్థానికులు ప్రశంసిస్తున్నారు.

హనుమాన్ మందిర్ అధ్యక్షునిగా ఎన్నికైన వెంకట్ సాగర్

జహీరాబాద్, మార్చ్ 16(ప్రజా జ్యోతి న్యూస్) పట్టణం శాంతినగర్ హనుమాన్ మందిరం నూతన ఆలయ కమిటీ ఆదివారం నాడు ఎన్నుకోవడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. అధ్యక్షులుగా వెంకట

సాగర్, ఉపాధ్యక్షులుగా కృష్ణమాచారి, గొల్ల నాగన్న, సెక్రెటరీగా ధన్నారం మాణిక్యం, కోశాధికారిగా గాజుల మోహన్, న్యాయ సలహాదారులుగా, మఠం విశ్వనాథం, అడ్వకేట్ జగదీష్ ఎన్నుకోవడం జరిగింది. హనుమాన్ మందిర్ కమిటీ సభ్యులు తెలియజేశారు. నూతన కార్యవర్గంలో ఉన్న సభ్యులు అందరు తమవంతు సహకారాన్ని అందించి ఆలయ అభివృద్ధికి పాటుపడాలని విజ్ఞప్తి చేశారు.

అల్మాయిపేటలో రూ.20 లక్షలతో సిసి రోడ్డు పనులు

అందోలు, మార్చ్16 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని అల్మాయిపేట గ్రామంలో రూ.20 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభించినట్లు గ్రామ మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం గ్రామంలోని బీసీ, ఎస్సీ కాలనీలలో సిసి రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నిధులు మంజూరు చేయడంతో గ్రామంలో పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు దుర్గాప్రసాద్, నర్సింలు, యేసయ్య, రాజారావు, శ్రీను, రాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసన..

జగదీష్ రెడ్డి కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం
కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు

కౌడిపల్లి ప్రజా జ్యోతి మర్చి 16 మండల కేంద్రంలోని ఆదివారం కాంగ్రెస్ పార్టీ టిపీసీసీ పిలుపుమేరకు మండల కేంద్రలల్లో శాసనసభ స్పీకర్ గడ్డం

ప్రసాద్ కుమార్ పై శాసనసభలో అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కేటీఆర్ %ఉ% జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళిత నాయకుల పట్ల మొన్న అసెంబ్లీలో స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏకవచంతో మాట్లాడిన సభ మర్యాదను మంటగలిపారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ సయ్యద్ పాషా మండల ఉపాధ్యక్షులు రఘు పటేల్ ప్రధాన

కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఎస్టీ సెల్ అధ్యక్షులు పుల్ సింగ్ వివిధ గ్రామాల అధ్యక్షులు నర్సింలు సత్యనారాయణ బాలా గౌడ్ గోవిందుపల్లి రాజు వెంకటేష్ గౌడ్ సందీప్ రెడ్డి సంజీవ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తునికి నల్ల పోచమ్మ ఆలయం వద్ద భక్తుల రద్దీ

కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 16 మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల

పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, రాజేష్ శర్మ లు అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు శ్రీ నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈ ఓ రంగా రావు ఏర్పాట్లు కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సిర్గాపూర్ అంబేద్కర్ చౌరస్థలో కెటిఆర్ డిస్టిబొమ్మ దహనం

ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ పిలుపు మేరకు సిర్గాపూర్ మండలంలో ర్యాలీ

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మనీష్ పాటిల్ ఆధ్వర్యంలో కెటిఆర్, జగదీశ్వర్ రెడ్డి డిస్టిబొమ్మకు నిప్పు పెట్టి దహనం

సిర్గాపూర్ మార్చి 16(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గపూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ ఆదేశానుసారం శాసన సభలో గౌరవ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ గారి పట్ల ఏక వచనంతో దుషించిన జగదీష్ రెడ్డి, కేటీఆర్ ను వెంటనే శాసన సభ సభ్యత్వాలను వెంటనే రద్దు చేయాలని వారి యొక్క డిస్టి బొమ్మలను అంబేద్కర్ చోవ్రస్తా నుండి శివాజీ చోవ్రస్తా వరకు రాస్తారోకో, ర్యాలీ నిర్వహించి దిష్టి బొమ్మను దహనం చేశారు. కేటీఆర్, జగదీష్ రెడ్డి లను వీరికి వత్తాసు పలికిన తెరాస నాయకులందరిని ఈ శాసన సభ సమావేశాల నుండి సస్పెండ్ చేయ్యలని సిర్గాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మనీష్ పాటిల్, కడ్పల్ యాదవరెడ్డి మండి పడ్డారు. ఈ ర్యాలీ కార్యక్రమలో శ్రీనివాసరావు పాటిల్, జమీల్, రవి పాటిల్, ప్రతాప్ రెడ్డి కడ్పల్ సొసైటీ ఛైర్మెన్, ఉప్పరి విఠల్, నరేందర్, మధు, పీరప్ప, యూత్ అధ్యక్షుడు నగేష్, సంతోష్, పండరి, భూమ్ గొండ, నారాయణ, మల్లయ్య, రాములు, క్రిష్ణ, ఎస్సీ సెల్ వీరన్న, రామారావు, రమేష్, రాజప్ప, తుకారాం, పరశురామ్, రాజు నాయక్,

గోపాల్, తుకారాం, సుభాష్ పాటిల్, నరసింహారెడ్డి, హుస్సేని, అజీమ్, జమేల్ అన్ని గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

శివ్వంపేట మండల కేంద్రంలో కేటీఆర్,మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి,దిష్టి బొమ్మలు దగ్ధం

శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్16: శివ్వంపేట మండల కేంద్రంలోని నర్సాపూర్–తూప్రాన్ ప్రధాన రహదారి పైన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ

మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలను టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,పులిమామిడి నవీన్ గుప్త ఆధ్వర్యంలో దగ్ధం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ శాసనసభ సభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను దళితుడని ఓరవలేక ఏకవచనంతో మాట్లాడి సభ మర్యాదలను తుంగలో తొక్కినందుకు నిరసనగా కేటీఆర్,జగదీశ్ రెడ్డి ల దిష్టిబొమ్మలను దగ్ధం చేశామని అన్నారు, ఈ కార్యక్రమంలో శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి ఏ సి ఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, శివ్వంపేట మండలం సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచిశ్రీనివాస్ గౌడ్,వారాల గణేష్,దొంతిశ్రీనివాస్, శివ్వంపేట మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమంలో పాల్గొన్నారు.

అసెంబ్లీ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలకు నిరసన..

–జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం.
–బిర్ఎస్ పార్టీ బహిరంగ క్షమాపణ చెప్పాలి.

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చ్ 16

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద జగదీశ్వర్ రెడ్డి ఫ్లెక్సీలను దగ్ధం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రసాద్ కుమార్ కీ బిఆర్ఎస్ నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, రాష్ట్ర ఫిషర్మన్ కార్యదర్శి తలారి మల్లేష్, సొసైటీ ప్రెసిడెంట్ కృష్ణ గౌడ్, హౌస్ల మల్లేష్, అంజా గౌడ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 16 చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొత్తచెరువు తాండ గ్రామపంచాయతీలో ఆదివారం రోజున చోటుచేసుకుంది వివరాల్లోకెళితే ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కొత్తచెరువు తండా

గ్రామపంచాయతీలోని గుగ్లోత్ తండాకు చెందిన లక్ష్మణ్ 32 రోజు మాదిరిగా ఆదివారం రోజున ఉదయం 10 గంటల ప్రాంతంలో ఇంటి నుండి బయలుదేరాడు అనంతరం మహమ్మద్ నగర్ చెరువులో ఈత కోసం వెళ్లి ఊపిరాడక చెరువులో గల్లంతయ్యాడు విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు గజ ఈతగాల్ల సహాయంతో చెరువులో గాలింపు జరపగా లక్ష్మణ్ శవం దొరికింది మృతుడు లక్ష్మణ్ భార్య గూగులోత్ సరిత మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన సురేందర్ రెడ్డి పై అనుమానం వ్యక్తం చేశారు మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు.

బెట్టింగ్లు ఆడి ప్రాణాల మీదకు తెచ్చుకోకండి: ఎస్సై వెంకట్ రెడ్డి

సిర్గాపూర్ మార్చి 16(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డి ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో

మాట్లాడుతూ...తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించ వచ్చనే భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్లకు, గేమింగ్ యాప్లకు బానిసలుగా మరి అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారన్నారు. బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. ఆన్లైన్ గేములకు మాటున ప్రమాదకర మాల్ వేర్ ఉందని, ఫెక్ లింకులతో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉందన్నారు. గేమింగ్ యాప్ల పట్ల యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకట్ రెడ్డి హెచ్చరించారు.

అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చేయూత

- నందిగామ మండలం అయ్యప్ప దేవాలయం ముఖద్వారం నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్సీ
- సన్మానం చేసిన దేవాలయ కమిటీ సభ్యులు

నందిగామ, మార్చ్ 14(ప్రజాజ్యోతి) : నందిగామ మండల కేంద్రంలో అయ్యప్ప దేవాలయం పునర్నిర్మాణంలో భాగంగా దేవాలయాన్ని దేవాలయ కమిటీ సభ్యులు దాతల సహకారంతో అన్ని హంగులతో వైభవంగా నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగా దేవాలయ ముఖద్వారం (కమాన్) నిర్మాణానికి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి శ్రీకారం చుట్టాడు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం దేవాలయ నిర్మాణాన్ని పరిశీలించి దేవాలయ కమిటీ సభ్యులతో సమావేశం అయ్యారు. నవీన్ రెడ్డి సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ దేవాలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ కార్యనిర్వహక అధ్యక్షుడు జిల్లెల్ల బాల్ రెడ్డి, కమిటీ సభ్యులు జిల్లెల్ల వెంకట్ రెడ్డి చెక్కల ఎల్లయ్య, బంటారం సుదర్శన్ గౌడ్, దేపల్లి కుమార్ గౌడ్, ఎదిర శ్రీకాంత్ గౌడ్, తుమ్మల నరసింహులు, బంట్రపు జంగయ్య గౌడ్, మెక్కొండ కుమార్ గౌడ్, లింగం, యాదగిరి, నరసింహులు, సాయి, నాగరాజు, మోగిలిగిద్ద శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

రవీందర్ యాదవ్‌కు ఎమ్మెల్సీ కవిత అభినందనలు

- అనుచరులతో కలిసి ఎమ్మెల్సీ కవితను కలిసిన రవీందర్ యాదవ్
- కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం ఉధృతం చేస్తాం రవీందర్ యాదవ్

శేరిలింగంపల్లి, మార్చ్ 16 (ప్రజాజ్యోతి): భారాస ఎమ్మెల్సీ కవితను సీనియర్ నేత రవీందర్ యాదవ్ తన అనుచరులతో కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ ను ఎమ్మెల్సీ కవిత అభినందించారు. కవిత జన్మదినం సందర్భంగా ఒడిశా రాష్ట్రం పూరీ తీరాన సైకత శిల్పాన్ని ఏర్పాటు చేయించిన రవీందర్ యాదవ్. కళాకారులతో కలిసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కళాకారులకు, సైకత శిల్పం రూపుదిద్దిన వారికి నూతన వస్త్రాలను అందించారు. ఎమ్మెల్సీ కవిత జన్మదినంను స్వయంగా రవీందర్ యాదవ్ పూరీ తీరాన ఘనంగా నిర్వహించారు. వేడుకలకు సంబంధించి ఎమ్మెల్సీ కవిత అడిగి తెలుసుకున్నారు. పూరీ జగన్నాథ్ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ప్రసాదాన్ని కవితకు రవీందర్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. శేరిలింగంపల్లిలో పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తుండటంపై ప్రశంసలు కురిపించారు. ప్రజా సేవలో ముందుంటున్నారని రవీందర్ యాదవ్ ను కొనియాడారు. శేరిలింగంపల్లిలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని సూచించారు. కేసీఆర్ నాయకత్వంలో రానున్న ఎన్నికల్లో భారాస అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో తెలంగాణలో అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు. కాంగ్రెస్ తెలంగాణను నాశనం చేస్తుందని మండిపడ్డారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి, కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తామని రవీందర్ యాదవ్ వెల్లడించారు.

రాష్ట్ర శాసనసభ స్పీకర్‌పై అనుచిత వాక్యాలను ఖండిస్తూ కాంగ్రెస్ శ్రేణుల నిరసన ..

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బూరుగుల పోచయ్య ఆధ్వర్యంలో ఆందోళన
- టిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

కలర్ 16 మార్చి ప్రజాజ్యోతి : బీ.ఆర్.ఎస్. నేత అనుచిత వ్యాఖ్యలు చేశారని కలేర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేశారు. తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల అనుచితంగా ప్రవర్తించారని బీ.ఆర్.ఎస్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ వీధుల గుండా తింపుతో దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూరుగుల పోచయ్య మాట్లాడుతూ అత్యున్నత పదవులు అధిరోహించిన మాజీ మంత్రివర్యులు బేషరతుగా క్షమాపణ చెప్పాలని. ఉన్నత స్థానంలో పదవులను అనుభవించిన వ్యక్తి గా అనుభవం ఉన్న మాజీ మంత్రివర్యులు నీచమైన పదములు వాడడం మంచిది కాదని చెప్పారు. మాజీ ఎం.పీ.పీ.అంతన్న గారి మల్లేశం, యువజన నాయకుడు మల్లాడ్డి తుకారాం. ఎర్ర రవి. మ్యాస శ్రీనివాస్ గౌడ్.ఎన్ నర్సింహారెడ్డి.గోపాల్. మండలానికి చెందిన సీనియర్ నాయకులు అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాకారుడు పోగొట్టుకున్న బ్యాగును మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు అందజేత

శేరిలింగంపల్లి, మార్చ్ 16 (ప్రజాజ్యోతి): ఆదివారం 16.03.2025న సుమారు 13:20 గంటలకు, ఆల్విన్ జంక్షన్, రాజేష్ వద్ద, ఏఆర్ పిఎస్ 8749 వద్ద ?500 నోట్ల మూడు కట్టలు ఉన్న ఒక బ్యాగ్ కనిపించింది. తర్వాత, జి. మధుసూదన్ రావు స/ఓ హనుమంతు రావు మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి, పోయిన బ్యాగ్ గురించి ఆరా తీశారు. అతను వృత్తిరీత్యా స్వర్ణకారుడిని అని,ఒక కస్టమర్ నుండి ముందస్తు చెల్లింపు తీసుకున్నానని చెప్పాడు. తిరిగి వెళ్ళేటప్పుడు, కస్టమర్ ఇంట్లో తన ఫోన్ మర్చిపోయాడని అతను గ్రహించాడు. ఫోన్ తీసుకోవడానికి తిరిగి వస్తుండగా, అతను బ్యాగ్ పోగొట్టుకున్నాడు. తన ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న తర్వాత, అతను ఆల్విన్ జంక్షన్‌లో పోయిన బ్యాగ్ గురించి ఆరా తీశాడు మరియు తరువాత మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించాడు. తన నేపథ్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత, ఎస్ఐపి, కె. నవీన్ కుమార్ 1830 గంటలకు రాజేష్ ఏ ఆర్ పి సి 8749 సమక్షంలో దొరికిన బ్యాగ్‌ను నిజమైన యజమానికి అప్పగించాడు.

జనంలోకీ అటవీ జంతువులు

- పులి పిల్లల ప్రత్యక్షం - వీధి కుక్కపై దాడి ఘటన ..! - వరుస సంఘనలతో భయం గుప్పెట్లో ప్రజలు
- తాండూరులో అడవి జంతువుల హల్చల్ - అంతరించిపోతున్న అడవులు
- జంతువులకు నీటి సౌకర్యం కల్పించడంలో అధికారుల వైఫల్యం ..!

తాండూరు మార్చి 16 ప్రజా జ్యోతి : తాండూరు చుట్టుపక్కల గ్రామాల సమీపంలో దట్టమైన అడవులు ఉన్నప్పటికీ వాటి విస్తీర్ణం రోజు రోజుకి తగ్గిపోతుండడంతో వన్యప్రాణులకు (జంతువులకు) ఆహారం దొరక్క పోవడంతో జనావాసాల్లోకి వస్తున్నాయి. ఈనెలలో రెండు ప్రాంతాల్లో చిరుత పులి పిల్లలు దర్శనమిచ్చాయి. ఒకటి ప్రాణాపాయ స్థితిలో ఉండగా మరొకటి దారి తప్పి తిరిగి అడవిలోకి వెళ్లినట్లు గుర్తించారు. మరోటి తాండూర్ మండలం బెల్కటూర్ గ్రామ సమీపంలో ఓ వీధి కుక్క అరుపులు చేయడంతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన వెలుగు చూసింది. ఆహారం కోసం పెంపుడు జంతువులే లక్ష్యంగా దాడులు చేస్తున్నాయి. అటవీ జంతువులు జనవాసాల్లోకి ప్రవేశించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు .తాండూరు మండలంలో వరుసగా అడవి జంతువులు ఘటనలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఇక కంటికి కనిపించకుండా తిరుగుతూ స్థానికులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి అడవి మృగాలు. తాండూరు మండలంలోనే అడవి జంతువులు సంచరించడంతో జనం భయంతో వణికిపోతున్నారు. ప్రజలకు సూచనలు చేస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవలసిన ఫారెస్ట్ అధికారులు ముందస్తు చర్యలు ఎందుకు చేపట్టడం లేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

చిరుత పులి పిల్లలు ప్రత్యక్షం.. కుక్కపై దాడిచేసిన ఘటన ..! : ఈనెల 1న తాండూరు మండలం కోటబాష్పల్లి గ్రామ సమీపంలో తీవ్ర గాయాలపాలై ఉన్న చిరుతపులి పిల్లను స్థానిక యువకులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అదేవిదంగా శనివారం రోజు మల్కాపూర్ గ్రామ సమీపంలోని ఐసిఎల్ సిమెంట్ కర్మాగారం వద్ద మరో పులి పిల్ల కనిపించింది. దీంతో అటవీ శాఖ అధికారుల బృందం అక్కడ పర్యటించి తీసుకోవలసిన చర్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు స్థానికులు వివరించారు.

ఎండల తీవ్రతకు తలదాచుకునే మార్గం లేక..: అడవి ప్రాంతాలు అధికంగా ఉన్న జిన్గుర్తి, తట్టేపల్లి, అడికిచర్ల,అంతారం ప్రాంతాల్లో అడవులు రోజు రోజుకు అంతరించిపోతున్నాయి.. నీడనిచ్చే చిన్నచిన్న పొదలన్ని కూడ నేలకొరిగాయి.. కర్ణాటక రాష్ట్రంలో మరి దారుణంగా మారాయి. దీంతో ఎలుగుబంటి, హైనా అడవిపందులు తలదాచుకునేందుకు మార్గాలు లేక పోవడం మూలంగా నీటి జాడలు ఉన్న ప్రాంతాలకు వస్తున్న వన్యప్రాణులు. ఇలాంటి దానిపై ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాల్సిన అటవీ శాఖ అధికారులు పట్టించుకోవడం కూడ ఒక కారణంగా చెప్పవచ్చు. చిరుత పులి పిల్లలు, ఎలుగు బంట్లు, హైనా, జింకలు, ఇతర జంతువుల సంరక్షణకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇలా చేయాలి. సాధారణంగా నీళ్లు ఉన్న ప్రాంతాల్లోనే వన్యప్రాణుల సంచారం అధికంగా ఉంటుంది. ప్రస్తుత వేసవిలో అడవి, కొండ ప్రాంతాల్లో నీళ్లు లభించక పోవడంతో వన్యప్రాణులు జనారణ్యంలోకి వచ్చేస్తున్నాయి. అందుకే అడవులు, కొండ ప్రాంతాల్లో నీటి జలాలు ఉన్న ప్రాంతంలో చెలమలు, ఫైర్‌లైన్స్, సాసర్ పీట్లను ఏర్పాటు చేయాల్సి ఉంది . అలాగే నిఘా వలయాలు కూడ ఏర్పాటు చేస్తే వన్యప్రాణుల కదలికలనుఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. వేటగాళ్లను నియంత్రించవచ్చు. ప్రతి ఏటా వేసవి కాలానికి ముందే ట్యాంకర్లతో సాసర్లను నింపితే వన్యప్రాణుల దాహార్తిని తీర్చవచ్చు. సోలారు పంపుసెట్లు ఏర్పాటు చేస్తే దీనికి శాశ్వత పరిష్కారం చూపినట్టవుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

మహిళ మెగా జాబ్ మేళాకు మంచి స్పందన

- 200 మందికి ఉద్యోగ అవకాశాలు
- మరింత మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ మార్చి 16 ప్రజా జ్యోతి : తాండూరు నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ మహిళలకు వివిధ ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాలు కల్పించేందుకు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక కార్యచరణ రూపొందించారు. దీంతో ఆదివారం రోజు తాండూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రముఖ కంపెనీలైన యంఎన్ సి ఫాక్స్ కాన్ వారి సౌజన్యంతో తాండూరు ఎమ్మెల్యే బీఎంఆర్ ఆధ్వర్యంలో జరిగిన మహిళ మెగా జాబ్ మేళాలో 200 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఆదివారం జరిగిన ఉద్యోగాల ఇంటర్వ్యూ కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇట్టి మేఘ జాబ్ మేళా కు సుమారు 400 మంది వరకు మహిళలు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో నియోజకవర్గం నుండి 400 మంది మహిళలు రావడం సంతోషక రమన్నారు. ఉద్యోగ ఇంటర్వ్యూకు హాజరైన వారిలో సగం మందికి అంటే 50 శాతం 200 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం సంతోషకరమన్నారు. రోజుకు 8గంటల పాటు పని వేళలు ఉంటాయన్నారు. ఎంపికైన మహిళలు ఇష్టంతో ఉద్యోగం చేయాలని సూచించారు. అదే ఉత్సాహంతో మహిళలు ముందుకెళితే వారి ఇళ్లు బాగుపడుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తుందన్నారు. ఉద్యోగ అవకాశం కల్పించిన ఫాక్స్ కాన్ కంపెనీ పై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు .ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి తాండూరు నియోజకవర్గానికి విచ్చేసిన కంపెనీ ప్రతినిధులకు ప్రత్యేకధన్యవాదాలుతెలియజేశారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని మహిళాలకు ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించి, జాబ్ మేళాకు తీసుకువచ్చిన ప్రతిఒక్కరికీ నా హృదయ పూర్వక ధన్యవాదాలు అని ప్రకటించారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు నిరుద్యోగ మహిళలు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రానికి దళిత ముఖ్యమంత్రిని చేస్తానని మోసం చేసిన పార్టీ బిఆర్ఎస్ - వి.జగదీశ్వర్ గౌడ్

- రాజ్యంగా బద్ధమైన పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారు

శేరిలింగంపల్లి, మార్చ్ 16 (ప్రజాజ్యోతి): చందనగర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేటీఆర్,జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేసి, నిరసన తెలిపిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ దళం. అసెంబ్లీలో స్పీకర్ గారి పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి గారిపై సస్పెండ్ చేయడం సరైన నిర్ణయం అని,దళిత ప్రజా ప్రతినిధుల పట్ల చులకన భావంతో మాట్లాడిన జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలను సమర్పిస్తున్న కేటిఆర్,హరీష్ రావు ఆంతర్యంలో దళితల పట్ల చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డ శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్. ఆదివారం రోజున టిపీసీసీ పిలుపు మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్య రాజన్ నేతృత్వంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినంతరం చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఓబీసీ దేవేలెప్మెంట్ చైర్మన్.జేరిపేటి జైపాల్,శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి శాసనసభ సభ్యత్వం రద్దు చేయాలని, బిఆర్ఎస్ పార్టీ దళిత స్పీకర్‌ను ఓర్వలేక పోతోందని, కేసీఆర్ నిరంకుశత్వానికి ఇది నిదర్శనమని,తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పిన తగిన బుద్ధి రాలేదని, ఇలాంటివి మళ్లీ జరిగితే ఊరుకోమని హెచ్చరించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ గారిని అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేసిన విషయాన్ని ఎవరు మర్చిపోలేదని,లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ తెలంగాణకు వచ్చి కేసీఆర్ అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదని,నెరేళ్లకు వెళితే అరెస్ట్ చేశారని గుర్తుచేశారు. బిఆర్ఎస్ పార్టీ కనీస ప్రతిపక్ష పాత్ర పోషించడం కూడా రావడం లేదన్నారు,ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన బీసీ కులగణన సర్వేలో కేసీఆర్,కేటిఆర్,హరీష్ రావు పాల్గొనలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వ పాలనకు సలహాలు ఇవ్వాల్సింది పోయి సోషల్ మీడియా వేధికగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి కుటుంబాన్ని సైతం తమ రాజకీయ లబ్ధి కోసం సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. మీడియా ముసుగులో డబ్బులకు అమ్ముడు పోయి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. దొంగ యూట్యూబ్ ఛానల్ ల ద్వారా అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యాకారులుగా చెప్పుకుని శవాల మీద పేలాల రాజకీయం చేస్తున్నారని అన్నారు. మీ పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని విస్మరించారు, ఉద్యమకారులను, అభివృద్ధిని విస్మరించిన మీరు అధికారం పోగానే లొక్యం కోల్పోయి మాట్లాడుతున్నారని, మీ ఊకదంపుడు ఉపన్యాసాలకు ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అసెంబ్లీలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఏకవచన సంబోధన మీరు సమర్థిస్తారా అని ప్రశ్నించారు. కెసిఆర్,కేటిఆర్ కి మొదటి నుంచి బడుగు బలహీన వర్గాల పట్ల,బడుగు బలహీన ప్రజా ప్రతినిధుల పట్ల చిన్న చూపే ఉందని అన్నారు. జగదీశ్ రెడ్డి సస్పెండ్ చేస్తే కేటిఆర్,హరీష్ రావులు ధర్నా దిగడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అనేక రకాలుగా దళితులను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీకి మొన్నటి ఎన్నికల్లో ప్రజలు ఓడించిన తగిన బుద్ధి రాలేదని అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్దినెటర్ రఘునందన్ రెడ్డి,మిరియాల ప్రీతం,కటికె రాజు,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సౌందర్య రాజన్,డిసిసి నాయకులు విజయభాస్కర్ రెడ్డి,సురేష్ గౌడ్,మన్నెపల్లి సాంబశివరావు, డివిజన్ అధ్యక్షులు బాష్పక యాదగిరి, జహంగీర్, సుధాకర్, సంగారెడ్డి, కృష్ణ యాదవ్, ప్రేమ, ఓబీసీ నాయకులు కిషన్, జవీద్, భరత్,దుర్గేష్, సోషల్ మీడియా కన్వీనర్లు శ్రీహరి గౌడ్, కవిరాజ్, చందనగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు, నర్సింగ్ రావు,సాయి కిషోర్,మైనారిటీ నాయకులు ఆయాజ్ ఖాన్, జవీద్, దస్తగిరి, ఇంతియాజ్, వెంకట్ నారాయణ, హనీఫ్, మౌలానా, సదీక్, కృష్ణ, మహిళలు, తన్వీర్, ప్రియదర్శిని, పర్వీన్, జయ, దుర్గ, శాంత,అజ్మిత తదితరులు పాల్గొన్నారు..

గ్రామ పెద్దల సహకారంతో అభివృద్ధి పనులకు శ్రీకారం

తాండూర్ మార్చి 16 ప్రజా జ్యోతి : తాండూర్ మండలం చిట్టిఘనాపూర్ గ్రామంలో ఆదివారం రోజు కాంగ్రెస్ నాయకుడు పటేల్ విజయ్ కుమార్, ప్రభాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామ పెద్దల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డిల సహకారంతో గ్రామంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించామని చెప్పారు. కుర్వ మహేష్ ఇంటి నుంచి చెరువు కట్ట రోడ్డు వరకు సిసి రోడ్డు పనిని ప్రారంభించామని చెప్పారు. ఎన్నో ఏండ్లుగా చేయలేని పనులు కూడ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టడంతో గ్రామ పెద్దలు యువకులు హర్షం వ్యక్తం చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సహకారం తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పటేల్ విజయ్ కుమార్, పటేల్ బస్సి రెడ్డి, జగ్గు పటేల్, ఎం బస్సి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జి.శేఖర్, కే.మహేష్, పట్లోళ్ల బస్సప్ప తదితరులు ఉన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపడం అరికట్టాలి

: సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు

శేరిలింగంపల్లి, మార్చ్ 16 (ప్రజాజ్యోతి): ఈ వారాంతంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడపడాన్ని అరికట్టడానికి విస్తృత ప్రచారం నిర్వహించారు, దీని ఫలితంగా 315 మంది నేరస్థులు పట్టుబడ్డారు. మొత్తం 233 ద్విచక్ర వాహనాలు, 5 త్రిచక్ర వాహనాలు, 71 నాలుగు చక్రాల వాహనాలు, 6-హెవీ వాహనాలు. 200 ఎం జి/100 ఎం ఎల్, 500 మధ్య రక్తంలో ఆల్కహాల్ సాంద్రతలు (ఏ బి సి) కలిగి ఉన్న 31 మంది నేరస్థులు పట్టుబడ్డారు, 500/100 ఎం ఎల్ కంటే ఎక్కువ రక్తంలో ఆల్కహాల్ సాంద్రతలు (ఏబిసి) కలిగి ఉన్న 2 మంది నేరస్థులు పట్టుబడ్డారు. పట్టుబడిన వారందరినీ హోంశాఖ కోర్టు ముందు హాజరుపరుస్తారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రజలను చంపే ప్రమాదాలకు కారణమైతే, అటువంటి వ్యక్తులను అరెస్టు చేసి భారతీయ న్యాయ సంహిత2023 (హత్యకు సమానం కాని నేరపూరిత నరహత్య) సెక్షన్ 105 కింద జైలుకు పంపుతారు, దీనికి గరిష్ట శిక్ష 10 సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా విధించబడుతుంది.

పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడిగా గుండు లక్ష్మణ్ ఎన్నిక

కలర్ 16 మార్చ్ ప్రజాజ్యోతి : సంగారెడ్డి జిల్లాలో పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడిగా కలేర్ మండలం బీబీపేట్ గ్రామానికి గుండు లక్ష్మణ్ నియమితులయ్యారు. ఆదివారం రోజు సంగారెడ్డి రాష్ట్ర కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. గతంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవలందించి తోటి ఉపాధ్యాయుల తోడు నీడై అందరి మన్నలు పొందిన వ్యక్తిగా మంచి పేరు సంపాదించారు గుండు లక్ష్మణ్ నియామకం పట్ల స్థానిక ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. గుండు లక్ష్మణ్ ప్రస్తుతం మండలంలోని మార్డి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్నారు. స్థానికులు తోటి సహచరులు అభిమానులు అంచలంచలుగా ఎదిగిన గుండు లక్ష్మణ్ గారికి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

మాదిగలకు అన్యాయం జరిగితే ఊరుకోం....

- ఏడవ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్షలు..
- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ



మార్చి 16, ఫరూక్నగర్ ప్రజా జ్యోతి (ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండకుండా ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేయడం దారుణమని, మాదిగలకు అన్యాయం జరుగుతే ఊరుకోం అని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంట నోళ్ళ నరసింహ మాదిగ అన్నారు. షాద్ నగర్ ఎంపీడీవో కార్యాలయం ముందు నాగభూషణం మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నిర్వహించడం7వ రోజు రిలే నిరా హార దీక్షలు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెంట నోళ్ళ నరసింహ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మీద సుప్రీంకోర్టు ఆగస్టు 1 న ఇచ్చిన తీర్పును స్వాగతించిన ముఖ్యమంత్రి ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణను వర్తింప చేస్తామని అసెంబ్లీలో హామీ ఇవ్వడం జరిగింది. ఆ హామీని అమల్లోకి తీసుకురాకుండా టీచర్ ఉద్యోగాలను భర్తీ చేసి మాదిగలకు అన్యాయం చేయడం జరిగింది. ఇప్పుడు ఒకవైపు 18వ తేదీన అసెంబ్లీలో చట్టం చేస్తామని చెబుతూనే మరోవైపు వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగ పరీక్షల ఫలితాలు విడుదల చేస్తూ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నాడని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలకు చేతులకు పొంతన ఉండడం లేదని అన్నారు. ఎస్సీ రిజర్వుడు ఉద్యోగాలన్నీ మాల సామాజిక వర్గానికి దోచిపెట్టడానికే రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నాడని అన్నారు. ఇప్పటికే ఉద్యోగాల్లో తీవ్రంగా నష్టపోయిన మాదిగలకు మరొకసారి గ్రూప్ -1 గ్రూప్ -2 గ్రూప్ - 3 ఉద్యోగాల్లో అన్యాయం చేయాలని చూడడం అనేది దుర్మార్గమైన చర్య అని అన్నారు. వెంటనే రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట కట్టుబడి అసెంబ్లీలో ఎస్సీ వర్

పార్టీలకు అతీతంగా ప్రజావాణి కి తరలిరండి

- రైతులు ఐక్య పోరాటాలకు సిద్ధంకండి
- గొప్పలు చెప్పే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెపుదాం
- మాజీ సర్పంచ్ నాగరాజు

మల్లాపూర్ మార్చ్ 16,ప్రజాజ్యోతి:
రుణమాఫీ కాని రైతులందరూ రాజకీయ పార్టీలకతీతంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని మొగిలిపేట మాజీ సర్పంచ్ వనతడుపుల నాగరాజు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో రుణమాఫీ కానీ రైతులతో మొగిలిపేట

మాజీ సర్పంచ్ వనతడుపుల నాగరాజు ఆధ్వర్యంలో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ.. అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటుందే తప్ప ఇప్పటివరకు 50 శాతం రైతులకు రుణమాఫీ పూర్తి కాలేదని అన్నారు.రుణమాఫీ కానీ రైతుల నుండి వివరాలు సేకరించారు.సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో రుణమాఫీ కానీ రైతులందరూ కలిసి కలెక్టర్ కు దరఖాస్తు చేసుకుని ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని అన్నారు.రుణమాఫీ కానీ రైతులు ఎక్కడికక్కడ కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ దూలూరు సుధాకర్ రెడ్డి, నాయకులు దండవేని వెంకటరెడ్డి, రైతులు కొమిరి బాజాయ్య, సామ శ్రీనివాస్ రెడ్డి, ఎర్రంశెట్టి గంగారెడ్డి, మద్దేల శ్రీనివాస్, రెండ్ల సాయన్న, గాండ్ల బక్కన్న తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

జగిత్యాల టౌన్, మార్చి16, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టర్

కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత తో కలిసి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మహిళా సోదరీమణులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలనీ, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళా సోదరీమణులకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణంను కల్పించడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందంటే అది కేవలం సోనియా గాంధీ వల్లనే అనిఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంఘాలకు రుణాలను ఇచ్చి బస్సులను కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలసిన అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇమ్మడి శ్రీనివాస్

ధర్మపురి రూరల్ (మార్చ్16) ప్రజా జ్యోతి:
ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ కి ఇటీవల అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లిడర్ గా

నియామకం అయినా ఇమ్మడి శ్రీనివాస్ ఏ జి పి గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను వారి క్యాంప్ కార్యాలయంలో సహచర న్యాయవాదులు, మిత్రులు,శ్రేయోభిలాషులతో కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలయజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ నూతన ఏ జి పి ని అభినందించారు.

ఆటో ప్రమాద బాధితులను పరామర్శించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, మార్చి 16, (ప్రజాజ్యోతి)
సుల్తానాబాద్ నుంచి పెద్దపల్లివైపు విద్యార్థులతో వెళుతున్న ఆటో రోడ్డుపై నిలిపి ఉన్న ఓ లారీని ఢీకొన్న సంఘటనలో సుల్తానాబాద్ అల్ఫోర్స్ విద్యాసంస్థలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు స్వల్పంగా గాయపడగా ఆదివారం కరీంనగర్ పట్టణంలోని అపోలో ఆస్పత్రి మరియు ఆదిత్య హాస్పిటల్లో చికిత్స పొందుతున్నా కిషోర్, ఆదిత్య లను.. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వి నరేందర్ రెడ్డి పరామర్శించారు.ఆస్పత్రి యాజమాన్యంతో మాట్లాడి వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.

ధర్మపురిలో నారసింహుని దక్షిణ దిగ్యాత్ర

పోలీస్ స్టేషన్ లో నరసింహునికి పూజలు

ధర్మపురి (మార్చి 16)ప్రజా జ్యోతి :
జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యక్షేత్రం లో స్వామి వారి

బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి దక్షిణ దిగ్యాత్రను ఆదివారం సాయంత్రం పోలీస్ లు, ఆలయ కమిటీ చేర్మెన్, సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా దక్షిణము దిక్కు స్వామి విహారయాత్రకు బయలు దేరాగా ధర్మపురిలో నృసింహుని దక్షిణ దిగ్యాత్ర ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా దక్షిణంవైపు స్వామివారు విహారయాత్రకు బయలుదేరే కార్యక్రమాన్ని దక్షిణ దిగ్యాత్రగా ఉత్సవమూర్తులను సేవలపై ఉంచి డీ జె సౌండ్ లతో మంగళ వాయిద్యాలతో దక్షిణ దిశలో గల పోలీస్టేషన్ కు తీసుకు వచ్చి పోలీసు అధికారులు వారి కుటుంబ సభ్యులు,పట్టణ మహిళలతో కలిసి మంగళ హారతులతో స్వాగతం పలికినారు. డీస్పీ రవిచందర్, ధర్మపురి సీఐ రాం నర్సింహా రెడ్డి,సర్కిల్ యస్ ఐ లు ఉదయ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, ఉమా సాగర్, సతీష్ కుమార్,పోలీస్ సిబ్బంది స్వామి వారల సేవలను తమ బుజాలపై ఎత్తికొని ఆలయం నుండి పుర విధుల గుండా పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి ప్రత్యేకంగా వేదిక ను ఏర్పాటు చేసి వేదిక ఆసిన్నులు గవించినారు.అనంతరం పోలీస్ స్టేషన్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆలయ చేర్మెన్ జక్కు రవీందర్, కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు, వారి కుటుంబ సభ్యులు, పట్టణ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

ఆనందోత్సావాల నడుమ జగిత్యాల గీత విద్యాలయం 2005-2006 ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సంబరాలలో పూర్వ విద్యార్థులు

చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చెసుకుంటు ఆనందంలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు

జగిత్యాల టౌన్, మార్చి16, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం లోని గీత విద్యాలయం లో పదవ తరగతి వరకు ఒకే చోట విద్యనభ్యసించిన వారంతా దాదాపు 19 ఏళ్ల అనంతరం ఒకే చోట కలిసి ఒకరి యోగక్షేమాలు ఒకరు అడిగి తెలుసుకున్నారు.
19 సంవస్త్రాల తరువాత కలిసిన సందర్భంలో పూర్వ విద్యార్థులు ఆనందంలో మునిగిపోయారు తరువాత ఒకరి కి ఒకరి యోగ క్షేమలు తెలుసుకొని సంబరాలు చేసుకున్నారు ఈ సమ్మేళనంలో రాని విద్యార్థులతో వీడియో కాల్స్ లలో మాట్లాడుతూ సంతోష పడ్డారు జగిత్యాల గీతా విద్యాలయం ఉన్నత పాఠశాల లో 2005 - 2006 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం స్కూల్ లో నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆద్యంతం అలరించింది. టీచర్లను విద్యార్థులు సంప్రదాయబద్ధంగా మేళా తాళాల, వాయిద్యాల తో డప్పుల చప్పుళ్లతో పుష్పగుచ్చాల ద్వారా సమ్మేళన వేదిక పైకి గౌరవంగా ఆహ్వానించారు. తరువాత వారి యొక్క వివరాలను తెలుపుకుంటు కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నారు విద్యార్థులంతా నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆనంద పరవశంతో గడిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ జ్ఞాపకాలు ఎప్పుడూ మధురస్మృతులే అన్నారు. నాడు మాకు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో నేడు వివిధ రంగాలలో స్థిరపడ్డామని అన్నారు.మాకు విద్య బుద్ధులు నేర్పిన గురువులు ఆ కాలంలో మాకు బెత్తం తో బుద్ధులు నేర్పరని ఆ రోజుల్లో ఆ చదువే బాగుండేది అని గుర్తు చేసుకున్నారు నేడు బెత్తాన్ని పక్కకు పెట్టి బట్టి పట్టి చదువుతున్నారు అని ఈ సందర్భంగా అన్నారు నాటి చదువులే

బాగున్నాయి గురువు మరియు బెత్తమే మమ్ములను ఈ రోజు ఉన్నత స్థానంలో నిలిపాయి అని విద్యార్థులు అన్నారు అనంతరం విద్యా నేర్పిన గురువుల్ని శాలువలతో ,మేమెంటో లతో ఘనంగా సన్మానించారు. ఆచార్యులు మాట్లాడుతూ నాడు మా దగ్గర విద్యనభ్యసించి వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడడం గర్వంగా భావిస్తున్నామని టీచర్లు అన్నారు. కార్యక్రమంలో టీచర్లు వెంకన్న, సుదర్శన్, అశోక్ రావు, సత్యం, శ్రీనివాస్ పూర్వ విద్యార్థులు దినాకర్ శ్రావణ్ జీవన్, నవీన్ నాగరాజు,ఉషారాణి సారిక పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లాలో కొన్ని వేల బోనాలతో పెద్దాపూర్ మల్లన్న స్వామి బోనాల జాతర...

భక్తులు కోరిన కోరికలు తీర్చే పెద్దాపూర్ మల్లన్న స్వామి జాతర.. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

జగిత్యాల బ్యూరో, మార్చి16, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లాలోని మెటుపల్లి మం. పెద్దాపూర్ గ్రామంలో సుమారు 1971 సంవత్సరంలో కొలువైన మల్లన్న స్వామి జాతర

ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతరగా భక్తులు అభివర్ణించారు., భక్తుల కోరిన కోరికలు తీర్చి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న మల్లన్న స్వామి జాతరకు సుమారు రెండు నుండి మూడు లక్షల వరకు భక్తులు వివిధ రాష్ట్రాల నుండే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు భారీగా రానున్న నేపథ్యంలో గట్టి ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు ప్రతిసారి ఇలాగే గ్రామ మల్లన్న స్వామికి ప్రీతి పాత్రమైన బోనంను సమర్పించుకుంటారని భక్తులన్నారు., పోలీసు శాఖ,రెవెన్యూ శాఖ, మున్సిపల్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తో పరిశుభ్రత,మంచినీరు,కరెంటుభక్తులు బోనం సమర్పించుకునేందుకు వంటశాలలు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. 80 వేల నుండి సుమారు లక్ష వరకు మాతలు బోనాలను భక్తులు స్వామివార్లకు సమర్పించుకోనున్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక శ్రద్ధ చూపించాము అని అధికారులు తెలిపారు.

జగదీశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేయాలి

కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల

గోదావరిఖని , మార్చి 16 (ప్రజా జ్యోతి)
అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను అవమానపరిచేలా వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్,పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఆదివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఏనాడు దళితులను గౌరవించలేదని,అధికారం కోల్పోయిన తర్వాత కూడా అదే వైఖరి కొనసాగించడం బాధాకరమని విచారం వ్యక్తం

చేశారు.దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి స్పీకర్ గా ఉండడం ఆ పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు.గతంలో బిఆర్ఎస్ పార్టీ దళితులను వివిధ సందర్భాలలో అగౌరపరిచిందని గుర్తు చేశారు.ఇప్పటికైనా గులాబీ నాయకులు తమ వైఖరి మార్చుకోవాలని,జగదీశ్వర్ రెడ్డి దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని,లేని పక్షంలో నియోజకవర్గాలలో తిరగనీయబోమని హెచ్చరించారు.రాష్ట్రానికి నిధులు ఇవ్వడం లో కేంద్రం చిన్నచూపు చూస్తుందని, ఈ విషయంలో అన్ని పార్టీల నాయకులు కలిసి రావాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేస్తే బిజెపి గానీ టిఆర్ఎస్ నాయకులు గాని ఒక్కరు కూడా ముందుకు రాకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రానికి తీసుకొచ్చిన నిధుల విషయం పై శ్వేత పత్రం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులు కాల్వ లింగస్వామి,పెద్దల్లి ప్రకాష్,కొలిపాక సుజాత,ముస్తఫా,మాలెం మధు,సతీష్ పాల్గొన్నారు.

చొప్పదండి సొసైటీ జనరిక్ మందులను వాడండి, 75శాతం ఖర్చు ఆదా చేసుకోండి

బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి, మార్చి 16(ప్రజా జ్యోతి): చొప్పదండి బీట్ రోడ్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాణ్యమైన చవక ధరల జనరిక్ మందుల షాపులో ప్రజలు తమకు అవసరమైన అన్ని రకాల

మందులను 75 శాతం తక్కువ ధరకు కొని లబ్ధి పొందాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.
జనరిక్ మందులకు ప్రాచుర్యం కల్పించే ప్రచార ఉద్యమంలో భాగంగా చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, తాజా మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో జనరిక్ మందుల గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తక్కువ ధరకు మందులు అందించడానికి ప్రారంభించిన పీఎం జనరిక్ ఔషధ యోజన కార్యక్రమాన్ని చొప్పదండి సొసైటీ అందిపుచ్చుకోవడం హర్షణీయం అని అన్నారు. మండలంలోని పెద్దలు ప్రజలకు విస్తృతంగా తెలియ చేసి ప్రజలకు లబ్ధి చేకూర్చాలని ఆయన కోరారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవాభావం తో ప్రజలకు మేలు చేకూర్చడానికి గ్రామీణ ప్రాంతంలో మందుల షాపు ఏర్పాటు చేయించిన సొసైటీ ఛైర్మెన్, పాలక వర్గ సభ్యులకు ముఖ్య కార్యనిర్వణాధికారి తిరుపతి రెడ్డి చేస్తున్న ప్రయత్నాలను సంఘ సభ్యులైన రైతులు ప్రజలకు తెలియ పర్చి వారికి చవకగా ఔషధాలు అందేలా చూడాలని సింగిరెడ్డి కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ విలాసాగరం అంజయ్య, బద్దెనపల్లి రాజేందర్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్లు వెల్మ బాపురెడ్డి, ఒంటెల గంగారెడ్డి, రైతులు మండల సాగర్, సామల శ్రీనివాస్, అప్పిడి రాజిరెడ్డి, కాశవేని మల్లేశం, అమనగంటి శంకరయ్య , తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

చొప్పదండి ,మార్చి 16 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామానికీ చెందిన గోగులకొండ రాఘవాచారి(54) అప్పుల బాధతో,కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగలేక జీవితం పై విరక్తి పుట్టి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు. ఈనెల 5న పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చెయ్యగా కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తరువాత మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ హాస్పిటల్, హైదరాబాదు కి తిసుకెళ్ళారు. ఆరోగ్యం మెరుగుపడగా డిశ్చార్జ్ అయితే ఇంటికి తీసుకువచ్చారు.రెండు రోజులు బాగానే ఉన్నాడని,మళ్లి ఆరోగ్యం క్షీణించగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరిలించగా ఆదివారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతం లో రాఘవాచారి చికిత్స పొందుతూ మరణించినాడని తెలిపారు. ఇల్లు నిర్మాణం కోసం 20 లక్షల రూపాయలు అప్పు తెచ్చాడని, తనకున్న వెల్డింగ్ షాప్ కూడా సక్రమంగా నడవకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు, మనస్థాపం తో ఆత్మహత్యకు పాల్పడ్డట్లు పేర్కొన్నారు.డెడ్‌బాడీ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ లో భద్రపరిచారని, మృతుని భార్య గోగులకొండ తార ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్,జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మ దహనం

చొప్పదండి, మార్చి 16 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కల్వకుంట్ల తారక రామారావు, జగదీశ్ రెడ్డి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల ప్రవర్తించిన తీరును నిరసిస్తూ పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ పిలుపుతో చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మల దహనం చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకుడు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రవర్తించిన తీరు, వారు మాట్లాడిన

మాటలు వారి అహంకారనికి నిదర్శనమన్నారు. దళితుడు స్పీకర్ స్థానంలో కూర్చోవడాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోవడం లేదని ఇప్పటికైన వారి ప్రవర్తన మార్చుకోవాలని లేకుంటే ప్రజాక్షేత్రంలో వారికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.
కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పురం రాజేశం, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, నాయకులు ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, మునిగాల సుధాకర్ గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మావురపు రాములు, గుర్రం రాజేందర్ రెడ్డి, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, చిలుముల స్వప్న, గర్నకుర్తి సునీత, గోస్కుల కొమురెల్లి, వెల్మ కృష్ణారెడ్డి, నల్లాల అఖిల్, గడమల్ల గంగారాం, మారం శ్రీనివాస్ యాదవ్, కట్టెకోల లక్ష్మణ్, చాంద్ పాషా, కొట్టె చందు, రవీందర్ రెడ్డి, రజాక్, జహంగీర్, పాలూరి ప్రసాద్, లింగంపల్లి మల్లయ్య, బత్తిని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్సు కేటాయించాలని మంత్రికి వినతి

ఇల్లందు, మార్చి 16, ప్రజాజ్యోతి:
దశాబ్దాల చరిత్ర కలిగిన ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు అంబులెన్స్ ను కేటాయించాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి

ఆదివారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గత కొన్ని ఏళ్ల నుంచి ప్రభుత్వ వైద్యశాలకు అంబులెన్స్ లేక రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా మెరుగైన వైద్యం కోసం రోగులను ఖమ్మం, కొత్తగూడెం పంపించే క్రమంలో అంబులెన్స్ లేక కాలయాపన జరిగి కొంతమంది ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లారని గుర్తు చేశారు. త్వరలోనే ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు శ్రీదేవి తెలిపారు.

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

ఇల్లందు, మార్చి 16, ప్రజాజ్యోతి:
పట్టణంలోని గాంధీ చౌక్ లో గల హిందూ వర్తక గ్రంథాలయానికి యంగ్ ఇండియా

యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సిలివేరి ఉమా శంకర్ ఆదివారం రూ. 5 వేల పుస్తకాలు, ప్యాడ్స్, మిర్రర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధ్యక్షులు మురళి బుతాడా, సెక్రటరీ జుగల్ కిషోర్ ఖండేల్వాల్, పాఠకులు వింజల్, సాయి, సురేష్, దాసు తదితరులు పాల్గొన్నారు.

నోటిఫికేషన్ లను రద్దు చేయాలి

ఇల్లందు, మార్చి 16, ప్రజాజ్యోతి:
ఔట్ సోర్సింగ్ లో నియమించే అధికారుల భర్తీ నోటిఫికేషన్ లను రద్దు చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్ డిమాండ్ చేశారు.

ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కంపెనీలో పని చేసే అనుభవం ఉన్న అధికారులకు సిఎంఓ, సిఎస్ఓ లుగా ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. సింగరేణిలో కాంట్రాక్టు పద్ధతిలో ముఖ్యమైన అధికారుల పోస్టులను భర్తీ చేయుటకు యాజమాన్యం జారీ చేసిన నోటిఫికేషన్ లను అధికారులు, కార్మికులు, యూనియన్ లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని, ఇట్టి విషయంలో గుర్తింపు సంఘం ఏఐటియుసి కూడా వ్యతిరేకిస్తుందని తెలిపారు. సింగరేణిలో కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు వైద్య సౌకర్యం కల్పించడం కోసం ఏఐటియుసి పోరాడిందన్నారు. సింగరేణి వ్యాప్తంగా రీజియన్ లలో ఏరియా హాస్పిటల్ లను ఏర్పాటు చేయించడం జరిగిందని, వీటన్నింటికి కార్పొరేట్ లెవెల్ లో ఒక చీఫ్ మెడికల్ ఆఫీసర్ ను ఏర్పాటు చేసి అజమాయిషీ చేయడం కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న విషయమని తెలిపారు. సింగరేణిలో ఎన్నో ఏండ్లుగా అమలవుతున్న పాత విధానాన్ని ఏక పక్షంగా రద్దు చేసి, వైద్య విభాగం ప్రైవేట్ వాళ్లకి ఇవ్వడం వల్ల సంస్థకు, కార్మికులకు తీవ్ర అన్యాయం చేసినట్టు అవుతుందన్నారు. సింగరేణిలో ఇప్పటికే సెక్యూరిటీ సిబ్బంది అనేక చోట్ల అవుట్సోర్సింగ్ లో తీసుకొచ్చారని, ఇప్పుడు సెక్యూరిటీ ఆఫీసర్ నియామకాన్ని కూడా కాంట్రాక్టు పద్ధతిలో తీసుకోవడం వల్ల, సంస్థకు నష్టాలు కలిగించే విదంగా యాజమాన్యం వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాజమాన్యం ఇట్టి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు 124 జయంతి

ఇల్లెందు, మార్చి 16, ప్రజాజ్యోతి:
ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక 18వ వార్డులో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో అమరజీవి పొట్టి శ్రీరాములు

124వ జయంతి వేడుకలను మహాసభ పట్టణ, మండల అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణ త్యాగం చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములను అని అన్నారు. భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధారణకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు అను, గందే సురేష్, సైఫా రాజశేఖర్, పుల్లూరు సతీష్, రామిడి శంకర్, నాగరాజు, సత్యేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐను సన్మానించిన ఎమ్మెల్యే

ఇల్లందు, మార్చి 16, ప్రజాజ్యోతి:
ఇటీవల వెలువడిన గ్రూప్ 1 లో ర్యాంకు సాధించిన ఇల్లందు ఎస్ఐ సందీప్ కుమార్ ను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ సూర్య, కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, చిల్లా శ్రీనివాస్, ఉల్లింగ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐసిసి కో-ఆర్డినేటర్ గా ఖాజా గౌస్

ఇల్లందు, మార్చి 16, ప్రజాజ్యోతి:
ఏఐసిసి అనుబంధ కిసాన్ ఖేత్ విభాగానికి నేషనల్ కో-ఆర్డినేటర్ గా ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, అల్ ఇండియా అసంఘటిత

కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ ను ఆ విభాగ జాతీయ చైర్మన్ సుపాల్ సింగ్ ఖైరా నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఇల్లందుకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఖాజా గౌస్ మోహినుద్దీన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏఐసిసి అనుబంధ కిసాన్ ఖేత్ విభాగానికి నేషనల్ కో-ఆర్డినేటర్ గా నియమించడం సంతోషకరమన్నారు. తనకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన ఏఐసీసీ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసిసి నాయకుడు కొప్పుల రాజు, టిపిసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,

రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసి అధ్యక్షుడు పోదెం వీరయ్య లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ, రానున్న రోజుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. అదేవిధంగా పూర్తిగా గిరిజన ప్రాంతమైన ఇల్లందుకు ఏఐసిసి స్థాయిలో బాధ్యతలు రావడం తనకు సంతోషంగా ఉందన్నారు.

ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత ప్రయత్నం విరమించుకోవాలి

ఇల్లందు, మార్చి 16, ప్రజాజ్యోతి:
రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను చట్టబద్ధత చేయాలనే ప్రయత్నం మానుకోవాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో జాతీయ మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయడం అశాస్త్రీయమని, దీనిపై పాలకులు, పార్టీలు రాజకీయం చేయడం మానుకోవాలని హితవు పలికారు. వర్గీకరణ వల్ల షెడ్యూల్ కులాల మనగడకే ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణను చట్టబద్ధత చేయాలనే పాలకుల ప్రయత్నం ఉపసంహరించుకొని, ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్ పెంచేలా ప్రయత్నాలు ప్రారంభించాలని ప్రభుత్వానికి సూచించారు. రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్రలో భాగంగానే వర్గీకరణ మార్గం సులువు కానున్నదన్నారు. వర్గీకరణపై అసెంబ్లీలో చట్టబద్ధత చేయాలని ప్రయత్నిస్తే ప్రజా కోర్టులో ఓటుతో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. పాలకులు అత్యుత్సాహంతో ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీలో చట్టం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా మాలమహానాడు కార్యకర్తలు ప్రత్యక్ష పోరాటాలు, న్యాయ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇల్లందు మండల కేంద్రానికి చెందిన మాల మహానాడు నాయకుడు బేతమల్ల రవితేజ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో అతని దశదినకర్మలకు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించచి, వితరణగా 50 కేజీల బియ్యం, కిరాణా సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల

సుందర్ రావు, జిల్లా అధ్యక్షుడు తోటమల్ల రమణ మూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, జిల్లా మహిళా కార్యదర్శి మద్దెటి జయ, పాల్వంచ పట్టణ అధ్యక్షులు ధారా చిరంజీవి, ఇల్లందు నియోజకవర్గ సీనియర్ నాయకులు కాలే పుల్లయ్య, జ్ఞాన సుందరం, వేమూరి సాల్మన్ రాజు, సందా ప్రవీణ్ కుమార్, గుర్రం బిక్షపతి, చెలిమెల బాబురావు, మలిపెద్ది కమలాకర్, చెన్నుమల్ల రామకృష్ణ, జిల్లా నాయకులు శనగ ప్రభాకర్, జీవి రత్నం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ @ అభివృద్ధి

-ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలు
-నియోజకవర్గానికి 3500 ఇండ్లు
-విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
-అసత్య ఆరోపణలు మానుకోవాలి
-ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:
-మంత్రి పొంగులేటి

ఇల్లందు, మార్చి 16, ప్రజాజ్యోతి:
కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధికి కేరాఫ్ అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

స్పష్టం చేశారు. ఆదివారం ఇల్లందు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ముఖ్యంగా ప్రజాసంక్షేమమే ప్రభుత్వ చేయమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బీఆర్ఎస్ ఆరోపణలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో హామీల పేరుతో ప్రజలను మోసం చేశారే తప్ప ఏ ఒక్క అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల దరిచేరలేదని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో పడవేసిన ఘనత ఒక్క బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వ అప్పుల వల్ల తమ ప్రభుత్వం అనేక ఇబ్బందులు పడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ప్రాజెక్టుల పేరుతో రూ. లక్షల కోట్ల ప్రజాధనాన్ని గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని విమర్శించారు. పేదలలో బహు పేద వాళ్లకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేకున్నా కానీ రాబోయే కాలంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టి తీరుతామన్నారు. పేదవాడికి అండగా ఉండేలా ఈ ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల స్థాపనకు 58 నియోజకవర్గాలలో రూ. 11,600 కోట్లు మంజూరు చేసినట్టు పేర్కొన్నారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడి కష్టాలను విస్మరించిందని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇల్లందు మండలంలోని పూబెల్లి గ్రామంలో మంజూరైన 83 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించి భూమి పూజ నిర్వహించామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మొదట విడతగా 58 నియోజకవర్గాలకు ఇందిరమ్మ ఇండ్లను అందించడం జరుగుతుందని, దాంట్లో భాగంగా ఇల్లందు నియోజకవర్గ పూబెల్లి గ్రామం నందు శంకుస్థాపన చేసి సుమారు 83 ఇళ్లను పైలెట్ ప్రాజెక్టుకింద అందించడం సంతోషకరమన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు పెట్టిన వెనకడుగు వేయకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకుని రాబోయే కాలంలో 20 లక్షల ఇందిరమ్మ ఇల్లులు కట్టే విధంగా చిత్తశుద్ధితో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అదేవిదంగా సుమారుగా రూ. 37.52 కోట్లతో నిర్మించనున్న వంద పడకల ప్రభుత్వ వైద్యశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం

జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు పేదవాడి కష్టాలను విస్మరించాయని, ఈ ఇందిరమ్మ ప్రభుత్వంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పన, గిరిజన, బిసి, రైతుల అభివృద్ధి, పేదవాడికి చేసే సహాయంలో వెనకడుగు వేయకుండా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రం చేయని విధంగా ప్రతి నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మించనున్నట్లు తెలిపారు. మండలంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి బోయి తండా వరకు రూ. 1.50 కోట్లు, రొంపేడు చెక్ పోస్ట్ నుండి మిట్టపల్లి వరకు రూ. 3 కోట్లు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి మామిడి గుండాల వరకు రూ. 4.46 కోట్లతో బీటు రోడ్లు, ప్రత్యేక మరమత్తు పనులను శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డిసిహెచ్ఎస్ డా. రవిబాబు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, కొత్తగూడెం ఆర్డీఓ మధు, ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను, వైద్యులు డా. హర్షవర్ధన్, డా. రాం నివాస్, డా. బన్సీ, డా. కనకరాజు, ఇల్లందు, టేకులపల్లి సీఐలు బత్తుల సత్యనారాయణ, తాటిపాముల సురేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, దొడ్డ డానియల్, పులి సైదులు, చిల్లా శ్రీనివాస్, గోచికోండ సత్యనారాయణ, గోచికొండ శ్రీదేవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రిలియంట్ లో జరిగిన టాలెంట్ టెస్ట్ కి అనూహ్య స్పందన

బూర్గంపహాడ్ మార్చి 16 (ప్రజా జ్యోతి):
బూర్గంపాడు మండలం పరిధిలోని సారపాక లో గల బ్రిలియంట్ హై స్కూల్ నందు ఆదివారం నిర్వహించిన మండల స్థాయి జనరల్ నాలెడ్జ్ టాలెంట్ టెస్ట్ కు అనూహ్య స్పందన లభించింది.కాగా మండలంలోని వివిధ పాఠశాలల నుండి 3వ తరగతి నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా బ్రిలియంట్ స్కూలు %డ%కాలేజ్ చైర్మన్ డాక్టర్.బిఎన్ఆర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వారిలో ఉన్న ప్రతిభను వెలికితీసి వారిని ప్రోత్సహించేందుకు ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహించామన్నారు.

జరగబోయే పోటీ పరీక్షలు విద్యార్థులకు మాథ్స్,సైన్స్ సబ్జెక్టులో ప్రతిభ కనబరిచేలా ఈ పరీక్ష ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే విద్యార్థులు క్రమశిక్షణ తో చదువుకొని ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని తమ పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన కోరారు. ఈ టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను బ్రిలియంట్ స్కూల్ డే రోజున ప్రముఖుల చేతుల మీదుగా ప్రధానం చేయబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం, వైరా నియోజకవర్గాల్లో శనివారం రాత్రి పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మంలోని శ్రీలక్ష్మీ గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు జొన్నలగడ్డ రవి కుమార్తె వివాహానికి హాజరయ్యారు. నూతన వధూవరులను

ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా చౌడవు వెంకటేశ్వర్లు కల్యాణ మండపం, ఎస్ ఆర్ గార్డెన్స్ లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం వైరా పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి స్థానికంగా జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బొర్రా రాజశేఖర్, బానోత్ విజయబాయి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ వద్దిరాజు ప్రముఖ హీరో సుమన్, బీఆర్ఎస్ నాయకులు లింగాల,కూరాకుల, తోట లతో కలిసి నూతన వధూవరులకు ఆశీస్సులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రముఖ సినీ హీరో సుమన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల కమల్ రాజ్,కూరాకుల నాగభూషణం, తోట వీరభద్రం లతో కలిసి నూతన వధూవరులు దివ్య-వంశీకృష్ణ చైతన్యలను ఆశీర్వదించారు.జల్లెల శ్రీనివాసరావు-నిర్మల కూతురు దివ్య పెళ్లి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్ మండలం సాయినగర్ కాలనీ వాస్తవ్యులు నిమ్మల కాశీనాథ్ యాదవ్-సునంద రాణిల ఏకైక కుమారుడు వంశీకృష్ణ చైతన్యతో ఖమ్మంలో ఆదివారం ఉదయం ఘనంగా జరిగింది.కిన్నెరసాని థియేటర్ ఎదురుగా కిరాణం,జాగిరి మర్చంట్ ఏసీ ఫంక్షన్ హాలులో జరిగిన ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర హీరో సుమన్, బీఆర్ఎస్ నాయకులు లింగాల కమల్ రాజ్,నాగభూషణం, తోట వీరభద్రం తదితర ప్రముఖులతో కలిసి హాజరై పుష్పగుచ్ఛమిచ్చి అక్షింతలు వేసి ఆశీస్సులు అందజేశారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మల దగ్ధం

సత్తుపల్లి మార్చి16 ప్రజా జ్యోతి:
సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్,జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలను పట్టణంలోని రింగ్ సెంటర్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత స్పీకర్, దళితులు మరియు బీసీలను చిన్న

చూపులు చూడటం,వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బిఆర్ఎస్ పార్టీకి అలవాటైన పనేనని,తెలంగాణ వస్తే దళితులను ముఖ్యమంత్రి చేస్తాను అన్న కెసిఆర్ మాట తప్పడని,అదే అలవాటు ఈ నాయకులు కూడా అలవర్చుకున్నారని ఎద్దేవా చేశారు.దళితులు బీసీలపై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేటీఆర్ డౌన్ డౌన్ అంటూ పట్టణంలోని నినాదాలు చేసి వారి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పార్టీ సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మట్టా చెన్నారావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,గాదె చెన్నారావు,కమల్ పాషా, ఎన్ ఎస్ యు ఐ నాయకులు సందీప్ గౌడ్, రఫీ,మానుకోట ప్రసాద్, కొప్పుల నరేందర్ రెడ్డి, యూనిస్,ఆంగోతు రామారావు,గండ్ర విజయసారధి రెడ్డి,సూర్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోదావరిఖని నుంచి ఎర్రబెల్లి వరకు మహా పాదయాత్ర నేడు

బిఆర్ఎస్ నాయకులు రవీందర్

గోదావరిఖని , మార్చి 16 (ప్రజా జ్యోతి)

గోదావరిఖని నుంచి ఎర్రబెల్లి వరకు మహా పాదయాత్ర చేపట్టినట్లు టిఆర్ఎస్ నాయకులు బొడ్డు రవీందర్ తెలిపారు.ఆదివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు.ఎండిపోతున్న గోదావరిని కాపాడుకోవాలని ఉద్దేశంతో ఈ పాదయాత్ర చేపట్టినట్లు చెప్పారు.బి ఆర్ ఎస్ హయాంలో నిండు కుండలా ఉన్న గోదావరి నది పాలకుల నిర్లక్ష్యం వల్ల ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.గోదావరి పరిరక్షణతో పాటు గోదావరి గోసను బయట ప్రపంచానికి

తెలుపాలనే ఉద్దేశంతో ఈ పాదయాత్ర చేపట్టామన్నారు.సోమవారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభం అవుతుందని,తెలంగాణ తల్లివిగ్రహానికి పూలమాలవేసి అనంతరం ప్రధాన చౌరస్తాలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పిస్తామని తర్వాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి గోదావరి నది నుంచి యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే,పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్,పార్టీ నాయకులు కౌశిక హరి తో పాటు పార్టీ ఇతర నాయకులు హాజరవుతారని చెప్పారు.ఆరు రోజుల పాటు కొనసాగనున్న ఈ యాత్రను అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులు వచ్చే వేణు,నూతి తిరుపతి,మెతుకు దేవరాజు,దాసరి బాలరాజు,మేడి సదానందం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఖని లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

గోదావరిఖని , మార్చి 16 (ప్రజా జ్యోతి)

బిఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి.నిరసనగా

ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో పార్టీ నాయకులు కార్యకర్తలు జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు కాల్వ లింగస్వామి,కొలిపాక సుజాత,తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ దళిత బిడ్డ స్పీకర్ గా ఉండటం జీర్ణించుకోలేక పోతున్నారని,దళిత,బడుగు బలహీన వర్గాల హక్కులను కాపాడటం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని చెప్పారు.ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనిపక్షం లో శాసనసభ సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముస్తఫా,పెద్దెల్లి ప్రకాష్,కొప్పుల శంకర్,గట్ల రమేష్,ధూళికట్ట సతీష్,ఆడేపు రవి,నజీముద్దీన్,గుండేటిశంకర్,నజీమ్,గుంపుల తిరుపతి,మాలెం మధు,సాంబమూర్తి,దొంత శ్రీను,కొమ్ము వేణు,పంజా శ్రీనివాస్,గడ్డం శ్రీనివాస్,దొంతల కిరణ్,చొప్పరి శ్రీనివాస్,అల్లి శంకర్,గుమ్మడి రవి,ఇంద్ల ఓదెలు,కనుకుంట్ల అశోక్,మీసాల సతీష్,తోట లక్ష్మణ్ ,నారాయణ గౌడ్,నంది వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల పరీక్ష

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రఘునాథపాలెం: రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆరవ తరగతి సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష ఆదివారం ఉదయం 10.30 గంటల నుండి 12.30 గంటల వరకు ప్రశాంతంగా జరిగింది. కేసీఆర్ కాలనీకి

ఎదురుగా ఉన్న గాయత్రీ బిల్డింగ్ లో ఉన్న గిరిజన ప్రతిభా పాఠశాలలో కేటాయించిన కేంద్రంలో ఉదయం తొమ్మిది గంటల నుండి తల్లిదండ్రులు తమ పిల్లలతో చేరుకున్నారు. తల్లిదండ్రులకు, తగిన ఏర్పాట్లు చేసి విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షకు అనుమతించారు. 505 మంది విద్యార్థులను కేటాయించగా 472 మంది హాజరు అయ్యారని మొత్తం 93% హాజరు శాతం నమోదయ్యిందని కళాశాల ప్రిన్సిపాల్ మల్లెల బాలస్వామి తెలిపారు. పరీక్షకు పరిశీలకుడుగా వీర్యా నాయక్ హాజరయ్యారు.

పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్.కిరణ్ కుమార్ ను పరామర్శించిన భూక్యా.సురేష్ నాయక్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:

ఖమ్మం రూరల్ మండలం,తీర్థాల గ్రామానికి చెందిన పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్.కిరణ్ కుమార్ పై మొన్న రాత్రి బి ఆర్ ఎస్ గుండాలు వెనక నుండి చేసిన రాళ్ళ దాడిలో తీవ్రంగా గాయపడిన కిరణ్ ను పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఇలాంటి సంఘటన పిరికి పందల చర్యగా భావిస్తున్నామన్నారు. తక్షణమే దాడి చేసిన బి ఆర్ ఎస్ గుండాలను అరెస్ట్ చేసి చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని ఖమ్మం రూరల్ పోలీస్ వారిని కోరతామని సురేష్ నాయక్ తెలిపారు.కిరణ్ ను మరియు వారి కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.వారితో పాటు ఖమ్మం జిల్లా నాయకులు మద్ది.వీరా రెడ్డి,శేష్ రెడ్డి,నవీన్ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నైతికతలేని జర్నలిజం విశ్వసనీయత కోల్పోతుంది

-మహిళలు మానసిక స్థైర్యంతో ముందుకెళ్లాలి
-నాయకత్వ స్థానాల్లోకి మహిళా పాత్రికేయులు రావాలి
-టీడబ్ల్యూజేఎఫ్, హెచ్‌యుజే సెమినార్‌లో వక్తలు

హైదరాబాద్,మార్చి 16:

నైతికతలే జర్నలిజం విశ్వసనీయత కోల్పోతుందని ఎన్‌డీటీవీ తెలుగు రాష్ట్రాల ఇన్‌చార్జి, ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ ఉమా సుధీర్ అన్నారు. గృహిణిగా ఇంటి పనులు చేస్తూనే బాధ్యతాయుతమైన జర్నలిస్టుగా

మహిళలు రాణించాలని సూచించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్), హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యూజే) సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని చిక్కడపల్లిలో గల త్యాగరాయ గానసభలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'జర్నలిజం- మహిళలు- సవాళ్ళు' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి. రాధిక అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉమా సుధీర్ మాట్లాడుతూ.. మహిళా జర్నలిస్టులు ఎందరో కథలను చెప్పడమో, రాయడమో చేస్తూ ఉంటారని తెలిపారు. కథ అంటే వాస్తవానికి దగ్గరగా చెప్పటమని అన్నారు. మహిళా జర్నలిస్టుల

స్వానుభవాలను చెబితే జర్నలిజంలోకి కొత్తగా వచ్చే వారికి ఎంతో స్ఫూర్తిగా ఉంటుందన్నారు. జర్నలిజం సులువు కాదనీ, మహిళలకు మరింత కష్టమన్నారు. పురుషాధిక్యత రంగంలో నాయకత్వ స్థాయికి ఎదగడం అంత సులువు కాదని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యాలను ఆమె ప్రస్తావిస్తూ.. జర్నలిస్టులకు ప్రత్యేక హక్కులంటూ ఏవీ లేవని చెప్పారు. హద్దు మీరిన వ్యాఖ్యానాలు సామాజిక మాధ్యమాల్లో వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది జర్నలిజాన్ని,జర్నలిజం విలవలను దిగజారుస్తుందన్నారు. సీనియర్ జర్నలిస్టు స్వేచ్ఛ మాట్లాడుతూ, జర్నలిజం రంగం ఎంచుకొనే మహిళలు మానసిక స్థైర్యంతో ఉండాలని సూచించారు. ఇతర ఉద్యోగాల మాదిరిగా జర్నలిజం కాదని, పలు మీడియా సంస్థల్లో కనీస సౌకర్యాలు కూడా ఉండవని తెలిపారు. అందువల్ల మహిళలు జర్నలిజంలోకి ఎక్కువగా రావటం లేదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి వ్యక్తికీ భావస్వేచ్ఛ ఉందనీ, అందు వల్లనే సామాజిక మాధ్యమాల్లో ఎవరి ఆలోచనలను వారు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. సామాజిక సభ్యత, విలువలు కచ్చితంగా పాటించాలని స్పష్టంచేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో నిజం చెప్పినా నమ్మే పరిస్థితులు జర్నలిజానికి వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్ర జర్నలిస్టు తులసీచందు మాట్లాడుతూ, సోషల్ మీడియాలో మహిళలపై వస్తున్న ట్రోలింగ్స్‌ను ఎదుర్కోవటం మహిళా జర్నలిస్టులకు ఎంతో కష్టంగా మారిందని చెప్పారు. ప్రజా సమస్యలపై నిత్యం అధ్యయనం చేయాల్సిన అవసరముందన్నారు. జర్నలిజంలో అన్ని విభాగాల్లో ప్రావీణ్యత సాధించాలని మహిళా జర్నలిస్టులకు ఆమె పిలుపునిచ్చారు.

టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌కే. సలీమా మాట్లాడుతూ, మహిళా జర్నలిస్టులపై పనిఒత్తిడి పెరుగుతోందన్నారు. జర్నలిజంలో వస్తున్న మార్పులకనుగుణంగా జర్నలిస్టులు అప్‌డేట్ కావాలని సూచించారు. రాధిక మాట్లాడుతూ, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో మహిళలు లీడర్లుగా ఎదగడం చాలా అరుదు అన్నారు. ఎన్నో సవాళ్ళను ఇంటా, బయటా ఎదుర్కొవడంతో మహిళా జర్నలిస్టులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని వివరించారు. సీనియర్ జర్నలిస్టులు సురేఖ (ఇండియన్ టీవీ), కే.లలిత (నవతెలంగాణ), వాణిపుష్ప (వార్త), దివ్య (ఆంధ్ర జ్యోతి), నవీన (10టీవీ), భువన (ఎన్‌టీవీ)లకు శాలువా కప్పి సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తలుగా పి.నాగవాణి, మణిమాల, విజయ, రోజారాణి వ్యవహరించారు. ఈ కార్యక్రంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు బండి విజయ్‌కుమార్, ఎల్గొయి ప్రభాకర్, గుడిగ రఘు, బి. రాజశేఖర్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, హెచ్‌యూజే కార్యదర్శి బి.జగదీష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నాయకులు మధుశ్రీ, సునీతతో పాటు పెద్ద ఎత్తున మహిళా జర్నలిస్టులు హాజరయ్యారు.

నిరుపేదలకు ఉచిత కార్పొరేట్ వైద్య సేవలు

క్యాంపు ల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయం
ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన
పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్, మార్చి 16 (ప్రజా జ్యోతి)

నిరుపేదలకు ఉచిత కార్పొరేట్ వైద్య సేవలను అందించి పేద ప్రజల క్షేమాన్ని కోరడం అభినందనీయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జె

ఎస్ ఆర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో సుమన్ గ్యాస్ట్రో లివర్ అండ్ కిడ్నీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కరీంనగర్ వైద్య బృందం డాక్టర్ లు రాజేందర్ రెడ్డి నరెడ్ల దివ్య రెడ్డి బద్దం, ల సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన పెద్దపల్లి ఎమ్మెల్యే శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజల తో పాటు పట్టణంలో నివసించే వారికి వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో ఉన్న ప్రజల వివిధ రకాల వ్యాధులను గుర్తించి ఉచితంగా చికిత్సలు నిర్వహించడంతో పాటు మందులు అందించడం గొప్ప సంకల్పం అన్నారు.గ్రామాలలో నివసించే వారు తమ శరీరంలో ఉన్న రుగ్మతలను గుర్తుపట్టారని తీరా సమయానికి ఆస్పత్రిలోకి వెళితే లక్షలలో ఫీజులు చెల్లించాల్సి వస్తుందని ముందుగానే ఇలాంటి శిబిరాల ద్వారా తమ రుగ్మతలను తెలుసుకొని జాగ్రత్తలు పడడం మంచి పరిణామం అన్నారు. వివిధ సందర్భాలలో ప్రజలకు వచ్చే వ్యాధులను గుర్తించకుండా కార్పొరేట్ వైద్యశాలలకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని ముందుగానే ఇలాంటి క్యాంపుల ద్వారా తమ రుగ్మతలను తెలుసుకొని చికిత్సలు పొందాలని సూచించారు. రానున్న

రోజుల్లో మరిన్ని సేవలను ప్రజలకు అందించే విధంగా అన్ని రకాల వైద్యులను తీసుకొని వచ్చి త్వరలోనే సుల్తానాబాద్ లో ఐల రమేష్ ఆధ్వర్యంలో మెగా క్యాంపు నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆస్పత్రి వర్గాలు ఘనంగా సన్మానించారు. దాదాపు శిభిరంలో 500 మందికి, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రేవంత్, షుగర్, బీపీ, పరీక్షలు చేపట్టి రోగ నిర్ధారణ చేసి రిపోర్టును అందించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, జెఎస్ఆర్ ఆస్పత్రి వర్గాలు మహేందర్ రెడ్డి, రమణారెడ్డి, కుమార్, వేని శెట్టి రాము, రమాకాంత్, మేరీ, స్వప్న, మానస, లతోపాటు పెద్ద సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి మంచి బాటను విశ్రాంత ఉద్యోగులు చూపాలి

కోదాడ విశ్రాంత ఉద్యోగుల క్రీడా సాంస్కృతిక పోటీలు ఆదర్శనీయం
కుటుంబ సభ్యుల ఎడబాటుకు విశ్రాంత ఉద్యోగుల కార్యక్రమాలు ఆటవిడుపు
విద్యా ,వైద్యం, మౌలిక సదుపాయాలు సమాజానికి ఎంతో అవసరం
అర్హులకే ఉచిత పథకాలు అందించాలనేదే నా అభిప్రాయం
విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేస్తా.
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కోదాడ టౌన్ ,మార్చి 16 (ప్రజా జ్యోతి):

కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్రస్థాయిలో క్రీడా సాహిత్య సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం ప్రశంసనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు ఆదివారం కోదాడ పట్టణంలో పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ సీతారామయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడా సాహిత్య సంస్కృతిక ఉత్సవాల ప్రారంభ సభ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ప్రస్తుత పరిస్థితుల్లో యువత కానీ పెద్దవాళ్లు కానీ క్రీడలకు సమయం కేటాయించే పరిస్థితుల్లో లేరన్నారు. గతం లో ఎమ్మెల్యేలకు కూడా క్రీడా పోటీలు ఉండేవని ప్రస్తుతం సమయం లేక క్రీడలు ఆడ లేకపోతున్నామని చెప్పారు.ఇటువంటి పరిస్థితుల్లో కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్రస్థాయిలో క్రీడా సాహిత్య సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం ఆదర్శనీయమన్నారు. ఉద్యోగులుగా సమాజానికి మూడు నాలుగు దశాబ్దాలు సేవలందించి ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యుల ఎడబాటు నుండి ఉపశమనం పొందేందుకు ఈ ఉత్సవాలు ఎంతో దోహద పడతాయన్నారు. ఆప్యాయత ప్రేమాభిమానాలు ఉన్న ఉద్యోగ చదువుల రీత్యా పిల్లలు తమతో ఉండే పరిస్థితి లేదన్నారు. గతంలో నీటిపారుదల శాఖ మంత్రిగా రోడ్డు రవాణా శాఖ మంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశానన్నారు.కోదాడ జడ్చర్ల, కోదాడ, ఖమ్మం,కొరివి రహదారుల ఏర్పాటుకు కృషి చేశానన్నారు.సమాజానికి విద్య

వైద్యం తో పాటు, మౌళిక సదుపాయాలు ఎంతో ఆవశ్యకం అన్నారు. ఉచిత పథకాలు అర్హులకే ఇవ్వలనేది తన అభి ప్రాయం అన్నారు. బడ్జెట్ సమావేశాల అనంతరం విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర నాయకులతో సమావేశం ఏర్పరిచి అవసరమైతే ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యలన్నిటినీ పరిష్కరిస్తానన్నారు. సమాజం లో విశ్రాంత ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకం అన్నారు. విశ్రాంత ఉద్యుగుల పై అభిమానం తో ఎన్ని పనులు ఉన్న వదులుకొని సమావేశానికి వచ్చానన్నారు.ఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల శక్తి ని తక్కువ అంచనా వేస్తే ఎక్కడ ఉంటారో తెలుస నీ విశ్రాంత ఉద్యోగుల సలహాలు సూచ తప్పకుండా పరిగణ లోకి తీసుకుంటామన్నారు. కాగ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ఆల్ ఇండియా పెన్షర్స్ సమాఖ్య జనరల్ సెక్రటరీ డాక్టర్ సుధాకర్ విశ్రాంత ఉద్యోగుల హెల్త్ కార్డులు, పీఆర్సీ, డీఏ లు , ఇతర సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెనేపల్లి చందర్ రావు, డీసీసీ బి మాజీ చైర్మెన్ ముత్తారపు పాండురంగారావు, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చంద్ర శేఖర్ ,జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎర్నేని రామారావు, వేనే పల్లి శ్రీని వాస్, క్లబ్ అధ్యక్షుడు పట్టాభి రెడ్డి అన్ని జిల్లా ల అధ్య క్ష కార్య ధర్శులు, మండల బాధ్యులు ఉన్నారు.

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి: ఏ ఐ టి యు సి

ఖమ్మం జిల్లా బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ

సత్తుపల్లి మార్చి16 ప్రజా జ్యోతి.

మండలం పరిధిలోని గంగారం తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నిమ్మటూరు

రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ,భారత దేశంలో నిర్మాణరంగం చాలా కీలకమైందని,ఈ రంగంలో దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా కార్మికులు పనిచేస్తున్నారని,నిర్మాణ రంగంలో పనిచేయు కార్మికులకు సమగ్రమైన సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని ఏఐటియుసి నాయకత్వం నిర్వహించిన పోరాటాల ఫలితంగా 1996లో ఆనాటి యుడిఎఫ్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సత్యాన్ని తీసుకొచ్చింది అని అన్నారు. ఈ చట్టానికి అనుకూలంగా నిర్మాణ కార్మికులు సంక్షేమం కొరకు బోర్డులు ఏర్పాటు చేయటం, నిర్మాణ పనుల నుండి ఒక్క శాతం సెస్సు వసూలు చేసి కార్మిక సంక్షేమానికి ఉపయోగించాలని, సెస్సుచట్టం నిర్దేశించబడినది 1996 చట్టము వచ్చినప్పటికీ ఉమ్మడి రాష్ట్రంలో 2009 సంక్షేమ బోర్డు అమలలో కి వచ్చింది అని,తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో 2015లో ప్రత్యేక బోర్డు ఏర్పాటు జరిగిందిని,ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సెస్సుడబ్బులు తెలంగాణకు నేటికీ బదిలాయించబడలేదని, ప్రస్తుతం బోర్డులో 18 లక్షల మంది నమాజ్ ఉన్నారని అదేవిధంగా సెస్సుద్వారా 2500 కోట్లు కు పైగా సమకూర్చబడినవి అని అన్నారు. ప్రస్తుతం ఉన్న సంక్షేమ చట్టంలో నిబంధనలు ఆయా రాష్ట్రాలకు అనుకూలంగా మార్పులు చేసుకునే విధానాలను ఉన్నవి.కాబట్టి దేశవ్యాప్తంగా ఒకే పద్ధతిలో ఉండాలని సభ్యుల నమోదు సభ్యులకు గుర్తింపు కార్డులు సభ్యత్వ రెన్యువల్ చేసి,ప్రమాద నష్ట పరిహారం తో పాటు 60 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్,వలస కార్మికులకు ఒక రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాల్లో పని చేయు వారికి దేశంలో ఎక్కడైనా వర్తించే విధంగా గుర్తింపు కార్డులు ఉండాలని సంక్షేమ బోర్డును రద్దు చేసే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని, ఆలిండియా కాన్ ఫెడరేషన్ ఆఫ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఎ ఐ సి బి సి డబ్ల్యు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,ఈనెల 28న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున తరలిరావాలని రామకృష్ణ కోరారు.ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కంచి శ్రీనివాసరావు,భవాని వెంకట్రావు,నాగేశ్వరావు, మాల్యాద్రి,పుల్లయ్య,ప్రసాద్, సత్యం,తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ ను తరలించాలి

చిట్యాల మార్చి 16(ప్రజా జ్యోతి)

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఒకటవ వార్డు శివనేనిగూడెం చిట్యాల మధ్యన డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడంతో శివనేనిగూడెం ప్రజలు తీవ్ర ఇబ్బంది గురికావడం జరుగుతుంది.గత మూడు రోజులుగా డంపింగ్ యార్డ్ లోని చెత్త తగలబడి పెద్ద ఎత్తున మంటలు రావడంతో శివనేనిగూడెం గ్రామ ప్రజలు అక్కడికి వెళ్లి చూడగా దుర్వాసనతో పొగలు మొత్తం కమేసాయి డంపింగ్ యార్డ్ ను వెంటనే ఇక్కడి నుంచి తరలించాలని గ్రామ ప్రజలు డంపింగ్ యార్డ్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ నుంచి వచ్చే దుర్వాసన వల్ల చిన్నపిల్లలు పెద్ద వయసు వాళ్ళు జీవరాసులు అస్వస్థకు గురై ఆసుపత్రిలో చేరడం జరిగింది దుర్వాసనతో కూడిన పోగలు రావడంతో తీవ్ర ఇబ్బంది గురికావలసి వస్తుంది గ్రామ ప్రజలు ఇది ఇలానే కొనసాగితే గ్రామంలో చాలామంది ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు చిట్యాల పట్టణంలోని రకరకాల వ్యర్థాలను ట్రాక్టర్ తో తీసుకొచ్చి డంపింగ్ యార్డ్ లో పోయడంతో అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన చలనం లేకుండా పోయింది చెత్త మొత్తం గుట్టలు గుట్టలుగా పేరుకుపోవడంతో ఊరికి పెను ప్రమాదంగా మారిందని దీనిపైన ప్రజలు పార్టీలకతీతంగా కలిసి డంపింగ్ యార్డ్ తొలగించేంతవరకు పోరాటం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రుద్రవరం లింగస్వామి,గుండాల నరేష్,దామరోజు నాగరాజు, కన్నబోయిన మురళి,కాంగ్రెస్ నాయకులు నూతి సైదులు, రుద్రవరం సహదేవులు,సిపిఎం నాయకులు పలమాకుల అర్జున్, టిఆర్ఎస్ నాయకులు రుద్రవరం వంశీ,కృష్ణవేణి డైరెక్టర్ కన్నెబోయిన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967